

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ సంపుటి : 16 సంచిక : 260 ఎడిటర్ : బి. వెంకటేశం ఆదివారం, డిసెంబర్, 22 , 2024 పేజీలు : 12 వెల : రూ. 5 /-




## కువైట్‌కు ప్రధాని మోదీ

**43 ఏళ్ల తర్వాత తొలిసారి కువైట్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని**

**1981లో కువైట్ లో పర్యటించిన ఇందిరాగాంధీ**

**కువైట్ రాజుతో పలు అంశాలపై చర్చలు జరపనున్న మోదీ**

**న్యూఢిల్లీ, డిసెంబర్, 21 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ కు బయల్దేరారు. కువైట్‌లో ఆయన రెండు రోజుల పాటు పర్య టించనున్నారు. భారత ప్రధాని కువైట్ లో పర్యటించనుండటం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో, మోదీ పర్యటనకు ప్రాధా న్యత నెలకొంది. 1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ లో పర్యటించారు. 2009లో నాటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఆ దేశంలో పర్యటించారు. కువైట్ పర్యటనలో ఆ దేశ రాజు అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబ్బర్ అల్ సభాతో మోదీ సమావేశమవుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యే దిశగా ఇరువురు చర్చలు జరపనున్నారు.

వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, సంస్కృతి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.

కువైట్ లో నివసిస్తున్న భారతీయులతో కూడా మోదీ సమావేశం కానున్నారు. వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్

- నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు
- నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు కూడా రైతుబంధు ఇచ్చారని రేవంత్ మండిపాటు
- అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శ
- ఆర్థిక ఉగ్రవాదులను వదిలేద్దామా? అని ప్రశ్న



**హైదరాబాద్, డిసెంబర్,21**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తండ్రి పేరు చెప్పుకుని తాను ఈ స్థాయికి రాలేదని చెప్పారు. ఒక్కొక్కడిని తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతుబంధు అమలులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. శాసనసభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు, సాగులో లేని భూమి రైతులకు కూడా రైతుబంధు ఇచ్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల్లో పోయిన భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని దుయ్యబట్టారు. రాళ్లకు, రప్పలకు కూడా రైతుబంధు ఇద్దామా? అని ప్రశ్నించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని రేవంత్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారని... మళ్లీ రాళ్లకు, రప్పలకు రైతుబంధు ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను ఆదర్శంగా తీసుకుని ఉంటే తాము కూడా ప్రతిపక్షంలో ఉండేవాళ్లమని చెప్పారు. 2024లోడిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదని అన్నారు.

శాసనసభలో బీఆర్ఎస్ నేతలు చిల్లరగా వ్యవహరించినా తాము ఓపికగా ఉన్నామని రేవంత్‌చెప్పారు. అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్‌సభకు రావడం లేదని, ఉపాధ్యక్షుడు కేటీ ఆర్ వస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి ఓఆర్ఆర్ ను అమ్మి రెండో విడత రుణమాఫీ నిధులిచ్చారని విమర్శించారు. స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయికి బీఆర్ఎస్ చేరుకుందని.. ఆ పార్టీ తలుచుకుం టే రూ. 7 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు కూడా తీర్చేస్తుందని రేవంత్‌అన్నారు.రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ నేతల వద్దే ఉందని చెప్పారు. 16 మంది సీఎంలుచేసిన అప్పు రూ. 72వేల కోట్లు అయితే ఒక్క కేసీఆర్ మాత్రమే రూ. 6 లక్షల కోట్లకు పైగాఅప్పులు చేశారని విమర్శించా రు. రాష్ట్రాన్ని దోచుకున్న ఆర్థిక ఉగ్రవాదులను వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు.

## విజన్ లేదు, విజ్ డమ్ లేదు..

- ఈ సుద్దపూస ఒలింపిక్స్ నిర్వహిస్తాడట
- రేవంత్ పై హరీశ్ రావు ఫైర్
- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారన్న హరీశ్ రావు
- రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకు దిక్కులేకుండా పోయిందన్న హరీశ్ రావు



**హైదరాబాద్,డిసెంబర్,21, తెలంగాణ పత్రిక :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే కేటీఆర్‌పై కేసు పెట్టారని అన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికిఅటు విజన్ లేదు..ఇటు విజ్‌డమ్ లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ప్రతిష్ఠ దిగజారే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడ ఇంటర్నేషనల్ రేస్ మూడేండ్లు జరగాల్సి ఉంటే, దాన్ని మధ్యంతరంగా రద్దు చేశాడన్నారు.

ఈ పాటిదానికి, ఈ సుద్దపూస 2036లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహిస్తాడంట అంటూ ఎద్దేవా చేశారు. 'కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీశాడన్నట్లు' సామెతను గుర్తు చేస్తూ..ఒప్పందం అయి మూడేళ్ల రేసు నిర్వహించే అవకాశం ఉన్నా ఇంటర్నేషనల్ ఈవెంట్‌ను రద్దు చేసి ఒలింపిక్స్ నిర్వహిస్తానని డబ్బా కొడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్ధాంతరంగా రద్దు చేయడం వల్ల నష్టం జరిగిందని లండన్‌లో ప్రభుత్వం మీద కేసు వేసిందని,ఆ కేసు గెలిస్తే రాష్ట్ర ప్రతిష్ఠ మరింత దిగజారుతుందన్నారు.

ఇది కేవలం కేటీఆర్‌కు సంబంధించిన అంశం కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించినది అని అన్నారు.

కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఇప్పుడు ఏదో శోధించినట్లు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా నేడు రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు రాకుండా పోయాయని, ఉద్యోగ కల్పనకు దిక్కు లేకుండా పోయిం దని హరీశ్ రావు విమర్శించారు.

### ఇదేనా రేవంత్..

## నువ్వు తీసుకొచ్చిన మార్పు?

- సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ఆటోడ్రైవర్లకు ఇస్తానన్న రూ.12వేల సాయం ఏమైందంటూ కేటీఆర్ నిలదీత
- అన్ని వర్గాలను మోసగించారంటూ కేటీఆర్ ఆగ్రహం
- సిద్దిపేటలో అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న వార్తను షేర్ చేసిన కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్, 21, తెలంగాణ పత్రిక :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆటోడ్రైవర్లకు ఇస్తానన్న రూ. 12వేల సాయం ఏమైందని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. ఆటో డ్రైవర్లతో పాటు అన్ని వర్గాలను మోసగించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో అప్పుల బాధతో ఓఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన వార్తను'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా'ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పు?' అంటూ కేటీఆర్ షేర్ చేశారు. "ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పు? పైసలతో ధగధగ మెరిసిన చేతుల్లోకి పురుగు మందు డబ్బాలు రావడమే మార్పా? ఆదాయంతో నిండిన ఆనందమయ జీవితాల్లోకి ఆత్మహత్య ఆలోచన చొరబడటమే మార్పా? రేవంత్.. ఆటోడ్రైవర్లకు నువ్వు ఇస్తానన్న రూ. 12వేల సాయమేది? రాహుల్ గాంధీ.. ఆటో వాలాలకు నీ ఆపన్నహస్తమేది? ఆటో డ్రైవర్లనే కాదు.. అన్ని వర్గాలను మోసగించారు. తెలంగాణను తడిగుడ్డతో గొంతుకోస్తున్నారు. ఇదేఏడాదికాలంగా తెలంగాణచూస్తున్న మార్పు!" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.





### మాదాపూర్‌లో

## భారీ అగ్నిప్రమాదం

**ఇనార్బిట్‌మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగా చెలరేగిన మంటలు**

**సత్వ ఎలిక్వీర్ భవనంలోని ఐదో అంతస్తులో ఘటన**

**మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది**

**హైదరాబాద్,డిసెంబర్, 21, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ మాదాపూర్ లోని ఓబార్ అండ్ రెస్టారెంట్‌లో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇనార్బిట్‌మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. సత్వఎలిక్వీర్ భవనం లోనిఐదో అంతస్తులో ఈఘటన చోటు చేసుకుంది. ఇక అగ్ని ప్రమాదానికిసిలిండర్లు పేలడంతో భవనం పాక్షికంగా దెబ్బతింది. ఈ అగ్ని ప్రమదంతో సమీపంలో ఉన్న సాఫ్ట్ కంపెనీల ఉద్యోగులను అధికారులు అక్కడినుంచి పంపించివేశారు.కాగా,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హత్య కేసు నిందితుడికి మరణ శిక్ష

**- నాంపల్లి కోర్టు సంచలన తీర్పు..**

- భార్య, అతని స్నేహితుడిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన భర్త
- మంటల్లో కాలి చిన్నారి సహా ముగ్గురు మృతి
- ముద్దాయికి సహకరించిన స్నేహితుడికి యావజ్జీవ శిక్ష




**హైదరాబాద్,డిసెంబర్, 21, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్‌లోని నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ముగ్గురు మృతికి కారణమైన ముద్దాయికి కోర్టు మరణశిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే.. నారాయణగూడలో నాగులు సాయిలు, ఆర్తి అనే దంపతులు పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో భర్తకు దూరంగా ఉండాలని ఆర్తి నిర్ణయించుకుని వెళ్లిపోయింది.

ఆతర్వాత నాగరాజు అనే యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నదన్న అనుమానంతో ఆర్తిని పలు మార్లు సాయిలు హెచ్చరించాడు. అయినా ఆమె వినకుండా నాగరాజుతో కలిసి ఉండటాన్ని గమనించి ఇద్దరిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు.

ఈ ఘటనలో పది నెలల చిన్నారి సైతం తీవ్రంగా గాయపడింది. చికిత్స పొందుతూ ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన 2022 లో జరిగింది.

ఆర్తి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాయిలు, అతనికి సహకరించిన స్నేహితుడు రాహుల్‌ను అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టులో సుదీర్ఘ వాదనల అనంతరం శుక్రవారం న్యాయమూర్తి సంచలన తీర్పు వెలువరించారు. చిన్నారితో సహా ముగ్గురి మృతికి కారణమైన సాయిలుకి మరణశిక్ష విధిస్తూ, అతనికి సహకరించిన స్నేహితుడు రాహుల్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు.



### మెరుగుపడ్డ చిన్నారి

## శ్రీతేజ ఆరోగ్యం

- సంధ్య థియేటర్ తొక్కిసలాట..
- తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుడు
- శ్రీతేజ కళ్లు తెరుస్తున్నాడని తెలిపిన వైద్యులు

**హైదరాబాద్,డిసెంబర్,21,తెలంగాణ పత్రిక :**

'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కొంత మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. చికిత్సకు స్పందిస్తున్న శ్రీతేజ కళ్లు తెరుస్తున్నాడట. చికిత్సకు స్పందిస్తున్నాడట. ట్యూబ్ ద్వారా చిన్నారికి ఆహారం అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. కోలుకోవడానికి ఇంకొంత సమయం పడుతుందని చెప్పారు.

# వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు వెళ్లాలి

### అన్నపురెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు విద్యార్థులతో కలిసి భోజనం సేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను,కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతోసమావేశమయ్యారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని సూచించారు. మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు. అనంతరం వంటశాలను స్టోర్ రూమ్, డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

# చలో హైదరాబాద్ బయలుదేరిన మున్సిపల్ వర్కర్

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో చలో హైదరాబాద్ బయలుదేరిన మున్సిపల్ వర్కర్ సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఏదైతే సిఐటియు చలో హైదరాబాద్ పిలిపించిందో దాంట్లో భాగంగా ఈరోజు బాన్సువాడ నుండి మున్సిపల్ వర్కర్లు హైదరాబాద్కు బయలుదేరడం జరిగింది గతంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు చిన్నచూపు చూసి వాళ్ళ పొట్టలు కొట్టిందని ఆవేదం వ్యక్తం చేశారు కనీస వేతనాలు ఇవ్వకుండా ఈఎస్ఐ పిఎఫ్ కల్పించకుండా కాలం గడిపారు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మేము గెలిస్తే స్వచ్ఛ కార్మికులకు అందరికీ మా కన్న బిడ్డల కన్నా ఎక్కువగా చూసుకుంటామని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేస్తామని ప్రతి కార్మికునికి నెలకు 26 వేల రూపాయలు ఇస్తామని ఈఎస్ఐ పీఎఫ్ హెల్త్ కార్డులు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో బహిరంగ సభలలో హామీలు ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ స్వచ్ఛ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు



కార్మికుల సమస్యలు తెలుసుకొని వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతి మళ్లీ మిమ్మల్ని కూడా పట్టేటట్టు చేసుకోవద్దని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ అధ్యక్షుడు బుజ్జిగారి సాయిలు కార్యదర్శి ఒంటరి రాజు శివ రాజులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ బీరప్ప గడ్డలో జీవీపీ పాయింట్ వద్ద నూతన కెమెరాను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల డిప్యూటీ కమిషనర్ కమిషనర్ ఆంజనేయులు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ వారి కాంట్రిబ్యూషన్ తో జివిపి పాయింట్ వద్ద నూతన కెమెరాను ఏర్పాటు చేయడం వాటిని శనివారం డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీల్లో వెల్ఫేర్ అసోసియేషన్ పాత్ర అభినందనీయమని బస్తీ వాసులకి చెత్త సేకరణ పై అవగాహన కల్పిస్తూ కాంట్రిబ్యూషన్ ద్వారా కెమెరాను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటివరకు కాలనీలోనే కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరి ఎన్నడూ ఎక్కడా లేనివిధంగా బస్తీల్లో కూడా బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో బస్తీల్లో కెమెరాను ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా అభినందనీయం అని తెలుపుతూ ప్రజలకు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా వెల్ఫేర్ అసోసియేషన్ వాళు అవగాహన కల్పిస్తూ మరి దీనిలో ముఖ్యంగా కార్పొరేటర్ ప్రోత్సాహం ఎంతో ఉందని కార్పొరేటర్ కి కూడా అభినందనలు తెలిపారు.



అనంతరం కార్పొరేటర్ గారితో డిప్యూటీ కమిషనర్ ఈ ఎంహెచ్ఓ మైత్రి బీరప్ప గడ్డలోని పలు చెత్త డంపింగ్ అయ్యే ప్రాంతాలను సందర్శించి , అటువంటి స్థలాలను రెగ్యులర్గా మానిటర్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోకొండ జగన్ ప్రధాన కార్యదర్శి పిట్టల రామచందర్, అసోసియేషన్ సభ్యులు, శానిటేషన్ సూపర్వైజర్ జగన్ మరియు వారి సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు

# కీర్తి సుధాకర్ గురు స్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్

**కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక)**శ్రీ ధర్మశాస్త్ర



దేవాలయ గురుస్వాముల ఆధ్వర్యంలో కీర్తి సుధాకర్ గురుస్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం శుక్రవారం ఆలయ ప్రధాన తంత్రి కల్లూరి మఠం విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను కేసముద్రం విలేజ్ లో గ్రామ అయ్యప్ప భక్త బాంధవుల సమక్షంలో స్థానిక ఆంజ నేయస్వామి దేవాలయంలో కొబ్బరి చెట్టు నాటడం జరిగినది. అనంతరం పడిపూజ మహోత్సవం ప్రారంభమై 11 గంటల 15 నిమిషాలవరకు అంగరంగ వైభవంగా నిర్వహించడంజరిగింది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ స్వామికి,విష్ణు నారాయణ పొట్టి స్వాములకు శాలువాలతో సత్కరించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గురు స్వాములు మార్కెట్



డైరెక్టర్ మర్రి రంగారావు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఆలయ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి,నాగేశ్వర చారి,ధర్మకర్తలు చింత నాగేశ్వరరావు,సామ సుధాకర్,తంగళ్ళపల్లి భాస్కర్, అన్నదాన ప్రసాద వితరణ మండలి కూరెళ్ళి సతీష్, పెరుమాండ్ల ఎల్ల గౌడ్, సోల్జర్ మిత్రులు కేసముద్రం విలేజ్ మట్టి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ గురు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:**గణిత శాస్త్ర రంగంలో తనకంటూ విశిష్టమైన స్థానాన్ని సాధించుకున్న మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లాలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి శ్రీనివాస్ తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గణిత ప్రాజెక్టులతో ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గౌతమ్ మోడల్ స్కూల్ డిన్ నరసింహారాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వర్మ,ఇంచార్జిలు లక్ష్మీదేవి, సంతోష్,రేష్మ, ఝాన్సీ, మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి...

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:** 21 నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించమని ఇటీవల అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు మాట్లాడిన విషయం తెలిసిందే,నియోజకవర్గ అభివృద్ధికి రావలిసిన పెండింగ్ నిధులు టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్ 60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ 5 కోట్లు,స్పెషల్ ఫండ్ వంద కోట్లు వెంటనే విడుదల చేయాలని అలాగే నియోజకవర్గనికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరుకై ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డి కి సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రభుత్వ బడులల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమత్తులు, కొత్త రేషన్ కార్డ్స్ తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నిజామాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నానని, వివక్ష చూపకుండా అర్బన్ నియోజకవర్గనికి నిధులు వెంటనే



విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి విన్నవించుకున్నట్లు తెలిపారుముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావలిసిన నిధులు త్వరలో మంజూరు చేస్తాం అని సుదర్శన్ రెడ్డి సమక్షంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు.

# హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:** కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి అతిథి గృహం లో మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు బి ఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం పత్రిక సమావేశం ఆర్ భాగయ్య నేత్రుత్వంలో నిర్వహించారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను సమావేశం నిర్వహించి, ఉద్దేశించి మాట్లాడారు. యావత్తు భారతదేశం ఓ ఇవాళ తలదించుకోవాల్సిన విషయం అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల ఉద్యమాన్ని ఉద్రిక్తత్వం చేస్తామని హెచ్చరించారు. పార్లమెంటులో అంబేద్కర్ గురించి మాట్లాడడం కాదు. ఇదే కాకుండా దళితులను కూడా ఇది అవమానపరిచినట్లన్నారు. హెూమ్ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కామారెడ్డి జిల్లా మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఆర్ భాగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, అంబేద్కర్ సంఘ సభ్యులు పి శివరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు గంగాధర్, అంజయ్య, రవి, కే అశోక్, రాములు, ఎంఆర్పీఎస్ కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి

### విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమంలో దుష్యంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 21** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసమై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి అన్నారు. శనివారం నవాబుపేట మండలంలోని పలు గ్రామాలలో పాఠశాలలకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి బూట్లతోపాటు వచ్చే సంవత్సరం నుండి స్కూల్ బ్యాగుతోపాటు వాటర్ బాటిల్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. మొదటగా రుక్కంపల్లి నుండి తూక్యతాండ, లోకి రేవు లింగంపల్లి రేకుల చౌడపూర్ కాకరజాల రంగంపల్లి చౌదూరు ముగిసిన అనంతరం దేపల్లిలో బోట్ల పంపిణీ కార్యక్రమం అనంతరం, దేపల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విశ్వనాథ్ గౌడ్ దేపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు. భోజనానంతరం జంగమయ్యపల్లి అమ్మాపూర్ గురుకుంట ధర్పల్లి పల్లె గడ్డతో బూట్ల కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. నవాబుపేట మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి విద్యార్థికి బూట్ల అందినట్లు కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసు, మండల అధ్యక్షులు రామచంద్రయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హరి లింగం తులసి రామ్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ నీలకంఠం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరు కాజా రాజశేఖర్ హమీద్ మహేక్ మరియు చౌదూరు నాయకులు గ్రామ అధ్యక్షులు వేణుగోపాల్, అమ్రేష్ సత్యం కొత్త గొల్ల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ లోకిరేవు నరేష్,బంక వెంకటయ్య బంక అంజని యాదవ్ సత్యం నర్సింలు కాకర్జాల సంతోష్ శీను, అంబదాస్ కూచూరు, సురేష్, నేతికోపుల ఆశన్నపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వై ఆర్ డి కె లింక్ వర్కర్ ఆధ్వర్యంలో హెచ్ఐవి వైద్య పరీక్షలు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 21**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వై ఆర్ జి కె లింక్ వర్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ఐవి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటూ వ్యాధి కాదని ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదని ఒకరి రక్తం మరొకరికి ఎక్కిస్తే మాత్రమే వ్యాపిస్తుందని హెచ్ఐవి ఉన్న వ్యక్తి సిరంజి వేరే ఒకరికి వాడితే ఆ వ్యాధి వ్యాపిస్తున్నదని అంతేకాకుండా వారితో భోజనం చేసిన కలసి తిరిగిన వ్యాధి వ్యాపించదని దాని గురించి భయాన్ని వీడి ధైర్యంగా జీవించాలని వారిని చిన్న చూపుతో చూడవద్దని వారికి ధైర్యం చెప్పాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సైదమ్మ ఆశ వర్కర్లు మాధవి రజిని




కోటేశ్వరి వై ఆర్ జి కె సూపర్వైజర్ సుజాత లింకు వర్కర్లు రమాదేవి, శైలజ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు...

### - జమ్మికుంట మైనారిటీ బాలికల పాఠశాల





**హుజురాబాద్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**ఆదివారం రోజున శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన రోజును పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్. 1) విద్యార్థులు తేదీ 21 -12 శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు..

# గ్రామ వాసి అంత్యక్రియలకు కాకర్జాల నాయకుల సహాయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 21** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకరజాల గ్రామంలో గుర్రంపల్లి జంగిల్ అమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ధ్యావని శ్రీనివాసులు మరియు నాయకుల సమక్షంలో దుష్యంత్ రెడ్డి అనుమతితో మృతురాలి కుటుంబానికి 5000 ల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ అధ్యక్షులు దేవాని శ్రీనివాసులు గుర్రంపల్లి జంగయ్య కావలి చెన్నయ్య గోవు సత్యం యాదయ్య ఎల్లయ్య తదితరులు ఉన్నారు



# సంపాదకీయం

## మరిన్ని అయోధ్యలు!

వారణాసి, మథుర వివాదాలకు ఒక వైపు ఆజ్యం పోస్తున్న బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు, కొత్తగా ఉత్తరప్రదేశ్‌లో సంభాల్, రాజస్థాన్‌లో అజ్మీర్‌లకు తమ విచ్ఛిన్నకర చర్యలను విస్తరించాయి. సంభాల్‌లో 16వ శతాబ్దం మొఘలుల కాలం నాటి షాహీ జామా మసీదులో సర్వేను ముందుకు తెచ్చాయి. అయోధ్య మాదిరిగానే ఇక్కడ కూడా హిందువుల దేవాలయాన్ని కూల్చేసి మసీదు నిర్మించారని నానా యాగీకి దిగాయి. సర్వేపై స్థానిక జిల్లా కోర్టులో పిటిషన్ వేసి తక్షణ ఆదేశాలు తెచ్చారు. కోర్టు ఉత్తర్వులే తడవు యుపి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు నవంబర్ 19న తొలి విడత మసీదులో సర్వేకు ఉపక్రమించినప్పుడే స్థానికుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. రెండవ తడవ సర్వేకి 24 ఆదివారం భారీ ప్రభుత్వ, పోలీస్ పటాలాలతో చెప్పాపెట్టకుండా విరుచుకుపటంతో స్థానికుల్లో ఆందోళన అధికమై ప్రతిఘటనకు దిగగా నిర్దాక్షిణంగా తుపా కులకు పనిచెప్పి ఐదుగురిని పొట్టనబెట్టుకున్నారు. భాష్పవా యువు, లాఠీఛార్జీలు, బాధితులపైనే తప్పుడు కేసులు, మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష ఎంపి, ఎంఎల్‌ఎల నిర్బంధాలు ఇంటర్నెట్ బంద్, పౌరుల కదలికలపై నిషేధాజ్ఞలతో యోగి సర్కారు అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది. మసీదు నిర్వాహకులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా జనవరి 6 వరకు ఎలాంటి సర్వేలు చేపట్టవద్దని ఆదేశించింది. అంతేకాదు, యోగి ప్రభుత్వం, పోలీసులు, అధికారులు తటస్థంగా వ్యవహరించాలని గడ్డి పెట్టింది. దేశంలో కొద్దిపాటి లోకజ్ఞానం కలిగిన ప్రతి ఒక్కరికీ రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా ఎరుకే. దర్గా ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. జనులందరూ గౌరవిస్తారు. సూఫీల క్షేత్రాల్లో ప్రాశస్త్యమైనది. సదరు దర్గా 12వ మతగురువు ఖాజామొయినుద్దీన్ చిస్తీ వార్షిక ఉరుసు ఉత్సవానికి చాదర్‌ను పంపినట్లు ప్రధాని మోడీ ఇటీవల ప్రముఖంగా ప్రకటించుకున్నారు. ఆ దర్గాను హిందువుల దేవాలయాన్ని పడేసి కట్టారంటూ సర్వే కోసం కోర్టు నుంచి ఆర్డర్ సంపాదించాయి పరివార్ శక్తులు. దీనిపై మోడీ జోక్యం చేసుకొని సర్వేని ఆపించాలని డజను మంది మాజీ అధికారులు, దౌత్యవేత్తలు లేఖ రాసి రోజులు గడుస్తున్నా ప్రధాని నుంచి ఎలాంటి స్పందన లేదు. భక్తి ఉద్యమం, కరుణ, సామరస్యం లక్ష్యంగా పని చేసిన 12వ శతాబ్దం మతగురువు గుడి కూలగొట్టి దర్గా నిర్మించారనే హిందుత్వ శక్తుల వాదన పనిగట్టుకొని విద్వేషాలు రెచ్చగొట్టే పన్నాగమని మతాలకతీతంగా ప్రజలు సులభంగానే అర్థం చేసుకోగలరు. అయోధ్య వివాదంపై సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చిన సందర్భంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పందిస్తూ అయోధ్య వంటివి దేశంలో ఇంకా చాలా ఉన్నాయని ప్రకటించారు. వారణాసిలో జ్ఞానవాపి, మథురలో షాహీ ఈద్గా, ప్రస్తుత సంభాల్, అజ్మీర్ ఆ కోవలోకే వస్తాయి. పురాతన మసీదుల్లో హిందు దేవాలయాల ఉనికిని కనుగొనేపనిలో సంఘ్ పరివారం పడింది. కింది స్థాయి కోర్టుల్లో పిటిషన్లు వేసి సర్వేలకు అనుమతులు తీసుకొని మత విద్వేష మంటలను ఎగదోస్తోంది. 1991లో తెచ్చిన ప్రార్థనా స్థలాల చట్టం, స్వాతంత్యం నుంచి అన్ని మత ప్రార్ధనా స్థలాలపై యథాతథ స్థితి కొనసాగిస్తుంది. ఆ చట్టానికి విరుద్ధంగా కింది కోర్టులు సర్వేలని, మరొకటని ఇష్టానుసారం ఉత్తర్వులిస్తున్నాయి. ఇటువంటి ఉత్తర్వులు రాకుండా సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి ఉంది. కాగా 2022లో జ్ఞానవాపి కేసు విచారణ సందర్భంగా అప్పటి సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ 'మత పరమైన స్వభావాన్ని నిర్ధారించడం నిషేధించబడదు' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కందిరీగల తుట్టెను కదిపారు. ఈ వ్యాఖ్యలు మత ఉద్రిక్తతలు రగిల్చే ఎజెండాతో పని చేస్తున్న హిందుత్వ శక్తులకు ఉత్ప్రేరకంగా మారడం ఆందోళనకరం. పదేళ్ల మోడీ జమానాలో మన లౌకిక వారసత్వం, నాగరికతపై దాడి తీవ్రమైంది. చివరికి రాజ్యాంగానికే హాని తలపెట్టాయి. కేంద్రంలో మోడీ సర్కారు, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు అటువంటి విచ్ఛిన్నకర దాడులకు అండదండలందించడం అత్యంత ప్రమాదకరం. ప్రజల మధ్య శాంతి సామరస్యం నెలకొనాలంటే, మైనార్టీలకు రక్షణ, భరోసా దక్కాలంటే విద్రోహ శక్తులను ఒంటరిపాటు చేయాలి. ప్రజల ఐక్యతతోనే సాధ్యం.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని బాలాజీ విద్యాసంస్థలో భాగమైన అక్షరా ద ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ నందు ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నేషనల్ మాథమాట్టిక్స్ డే ను ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమనికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి, బాలాజీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ రామ్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి మాథ్స్ ప్రాజెక్ట్ గ్యాలరీని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సివి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కారించారు. తదుపరి కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావులలో ఒకరిగా గుర్తింపు పొందిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలు గుర్తింపు పొంది భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా డిసెంబర్ 22న ప్రకటించిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు గణిత శాస్త్ర పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 100 పై గా గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారని..వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు, పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం సంతోషకరమన్నారు.రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను మరోసారి వివరించి, గణిత శాస్త్రం చాల సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి గుర్తింపు పొందారని . పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ భవాని,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఈనెల 23న జీవన భృతి కోసం చలో కలెక్టరేట్




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా బీడీ కార్మికులకు 4వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని ఈనెల 23న చలో కలెక్ట్ కార్యక్రమాన్ని ప్రతి బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారన్నారు. ఇందులో కామారెడ్డి జిల్లాలో సుమారు 60 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారని, బీడీ కార్మికులకుకొన్ని బీడీ ఫ్యాక్టరీలు నాలుగు రోజుల నుండి పది రోజుల లోపు గానే పని దినాలు ఇస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో బీడీలు చుట్టే కార్మికులు బీడీ ఫ్యాక్టరీల నెలసరి జీతాల కార్మికుల కుటుంబాల జీవనంగడవడం తలకి మించిన భారమైందన్నారు, బీడీఉత్పత్తి పెంచాలని,పని దినాలు పెంచాలని అనేకసార్లు ఆందోళన చేసి బీడీ యాజమాన్యాలతో పోరాడి గొడవ పడినా పరిష్కారం కాలేదన్నారు. ఈ పరిస్థితులలో 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయూత పథకం ద్వారా 4000 రూపాయలకు పెంచి ఇస్తామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా జీవన భృతి పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం, బీడీ కార్మికులను నిరాశపరిచిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పథకం ద్వారా జీవన మృతి పెన్షన్ ప్రతి ఒక్కరికి ప్రతినెల 4 వేల రూపాయలు చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉదయం11గంటలకు కొత్త బస్టాండ్ నుండి ఊరేగింపుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా చేసి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతిపత్ర ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఊరేగింపులో పెద్ద ఎత్తున బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని బీడీ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల వీడియో వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం వెంకట్, జిల్లా అధ్యక్షులు డి రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారారు మా సమస్యను పరిష్కరిస్తారా ?

**- సమగ్ర శిక్ష ఉద్యోగులు**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:** పాలకులు మారారు మా సమస్యను పరిష్కరించండని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 12వ రోజు కు చేరుకుంది. ఈ నిరవధిక సమ్మె నిరసన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం వందరోజుల గ్యారెంటీ ఏమైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని భరోసా కల్పించారు. ప్రజా పాలనలో ఆడపడుచులు రోడ్లమీద ఎక్కి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న న్యాయం జరిగేది ఎప్పుడు అని, ఇది నా ప్రజాపాలనని అని డిమాండ్ చేశారు. లక్షల మంది విద్యా భోజనం దూరవ్వై, విద్యా వ్యవస్థ ఆగిపోయిన ప్రభుత్వం పట్టించకపోవడం పోషణీయమన్నారు, ఇప్పటికే బోధన, బోధ నేతరా పనులు ఆగిపోయినయని, ఎంఈఓ కార్యాలయాలకు తాళాలు పడ్డాయని, భవిత సెంటర్లు బంద్ అయ్యాయని అయనా ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్ వాళ్లను సమ్మె దీక్షలో జరగబోయే పరిణామానికి ప్రభుత్వం నిదే బాధ్యతని గుర్తు చేశారు. టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కుశల్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం, సమగ్ర శిక్ష జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు రాములు, సంతోష్ రెడ్డి,శైలజ, దామోదర్, వీణ,సాయిలు లావణ్య, శ్రీను, మాధవి, గంగ ప్రసాద్, బన్సీలాల్, దినేష్, రాజు, రాధికా,లింగం, కృష్ణ, సంధ్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ వేడుకలో పాల్గొన్న

**ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు**





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్ లో క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు,బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి క్రిస్టియన్ సోదర,సోదరీమణులు క్రీస్తు ప్రభువును ప్రార్థిస్తూ సిఎస్ఐ చర్చ్ నుండి మీనా గార్డెన్ వరకు ర్యాలి నిర్వహించారు.మీనా గార్డెన్ లో జరిగిన క్రిస్మస్ సంబరాలలో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సంబరాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,నియోజకవర్గ పాస్టర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు,క్రిస్టియన్ సోదర సోదరీమణులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ చదివిన నిరుద్యోగులకు ఈనెల 23న
# పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**- కళాశాల చెర్మెన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:**ఈనెల 23 సోమవారం కామారెడ్డి పట్టణం లోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల చైర్మన్ కేసురెడ్డి గురువేందర్ రెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ స్కిల్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో హెచ్ ఇ టి ఆర్ డి డ్రగ్స్ ఫార్మా కంపెనీ వారు సుమారు 300 ఉద్యోగుల కొరకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగ మేళకు హాజరగు అభ్యర్థులు డిగ్రి అర్హత కలిగి ఉండాలని, డిగ్రి స్థాయిలో ఏ గ్రూపులో అయిన విద్యను అభ్యసించి డిగ్రీ పాస్ అయి ఉండాలన్నారు. సోమవారం రోజు కళశాలలో జరిగె ఈ మేగ రిక్రూట్మెంట్ డ్రైవ్ను కమారెడ్డి పట్టణ ప్రాంత విద్యార్థులు అందురు వినియెగించుకోవలని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమలలో కళశాల ప్రిన్సిపాల్ కె. విజయకుమార్, డైరెక్టర్ గోపాల్రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాకజ్జాల చౌడూరు నాయకులు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 21** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని విద్యార్థులకు చదును దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం నాటికి బూట్లతోపాటు ప్రతి విద్యార్థికి స్కూల్ బ్యాగ్ వాటర్ బాటిల్ ను సొంత ఖర్చులతో అందజేస్తాడని జనంపల్లి దుష్యంత్ రెడ్డి తెలియజేశారు.

కాకరజాలలో మాజీ డిసిసి అధికార ప్రతినిధికి ఘన స్వాగతం పలికారు.నాయకులు శాలువా పూలమాలలతో మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాకరజాల తాండ ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు సంతోష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ మంగ్య నాయక్, రాగ్య నాయక్ కాకరజాల అధ్యక్షులు శ్రీనివాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమర్, గోవు యాదవ్ లు మరియు కాంగ్రెస్ మండల జిల్లా నాయకులతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రంగంపల్లి విద్యార్థులకు బూట్ల పంపిణీ కార్యక్రమంలో చౌదూరు నాయకులు గ్రామ అధ్యక్షులు వేణుగోపాల్ సత్యం జహంగీర్ కొత్తగూళ్ల శ్రీనివాసులు స్వాగతం పలికి బూట్ల పంపిణీ కార్యక్రమానికి జనంపల్లి దుష్యంతి రెడ్డికి స్వాగతం పలికారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



**తెలంగాణ పత్రిక వలిగొండ డిసెంబరు 21.**డా" బి ఆర్. అంబేద్కర్ గారిపైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అనుచిత వాక్యాలను నిరసిస్తు %చీూఖ×% భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు బోల్లెపల్లి వినయ్ గారి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ లోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.బోల్లెపల్లి వినయ్ మాట్లాడుతూ అమిత్ షా వెంటనే బేషరతుగా హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని అన్నారు..లేనియెడల దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బిజెపి ఆఫీసులను కేంద్ర మంత్రుల ఇళ్లను ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టానికి %చీూఖ×% సిద్ధంగా ఉందని హెచ్చరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కకంకల కిష్టయ్య కాసుల వెంకన్న గౌడ్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బుగ్గ ఉదయ్, బత్తిని నాగేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ల ప్రవీణ్, %చీూఖ×% మండల అధ్యక్షుడు శమల సాయి , సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేశాల భరత్, బాలనర్సిమ్మా ,శ్రీకాంత్, రవి, దశరథ ,చేగూరి బాలకృష్ణ చేగూరి బన్నీ తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి అందజేశారు



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని మిస్రిగల్లి,టీచర్స్ కాలనీ,బీడీ వర్కర్స్ కాలనీ,మదీనా కాలనీ,ఇస్లాంపుర, బండగల్లి ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు.ఈ మేరకు శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలు లేక గర్భిణులు,బాలింతలు చిన్నపిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని.. అంగన్ వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ షేక్ అక్బర్,లాయక్, రహీం,అబ్దుల్ ఖాదర్,అంబర్ సింగ్, ఇర్ఫాన్ ఖురేషి,అక్రమ్ పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ ప్రత్రిక-డిసెంబర్ 21:-** విద్యాశాఖలో ఏళ్లుగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూడాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ని నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం ఉద్యోగులు కలుసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తుందని ,వెంటనే ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసేలా చూడాలని విన్నవించారు. స్పందించిన శ్రీహరిరావు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# సామాన్యుడు కాట కుమారస్వామికి లేక

## -భారత ప్రభుత్వం నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సుప్రీం కోర్ట్

**నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సుప్రీంకోర్టుకు ఉచిత న్యాయం కోసం దరఖాస్తు



గత 30 రోజుల క్రితం దరఖాస్తును పోస్టు ద్వారా పంపి నా స్వీకరించి కేసు నెంబర్ 12/08429/2024 అప్లోడ్ చేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాల నుండి రావికుంట చెరువు శిఖం భూమి కోసం ప్రభుత్వ అధికారులపై చెన్నారావుపేట ఎమ్మార్వో కి అనేక వినతి పత్రాలు ఇచ్చిన అన్యాక్రాంతం అక్రమ పట్టాలు చేసిన అధికారులను ఎలాంటి చర్యలు తీసుకోకుండా పబ్లిక్ అథారిటీ పబ్లిక్ సర్వెంట్ అయినా అధికారులు ప్రభుత్వానికి శికం భూమిని అక్రమ పట్టాలు చేసిన గతంలో హైకోర్టులో లోకాయుక్తలో కేసులు వేసినప్పటికీ చెన్నారావుపేట ఎమ్మార్వో శిఖం భూమిని ఇలాంటి పట్టాలు చేయలేదు ఇలాంటి పాసుబుక్కులు ఇవ్వడం లేదు అని ఆర్టిఐ ద్వారా విషయాన్నీ తెలపడం జరిగింది ఇరిగేషన్ అధికారులు పోలీసు అధికారులతో మత్తడి ధ్వంసం చేసి హైకోర్టు నుంచి నివేదిక ఇచ్చే క్రమంలో నీటి ఎద్దడి చాలా తీవ్రతంగా ఉంది సిమ్ములు పనిచేయడం లేదు అని అని తప్పుడు సమాచారం ఇస్తూ ఉన్న విషయాన్ని ఒక ఎకరానికి రెండు సర్వే నెంబర్లు పూర్తి ఆధారాలతో 54 పేజీలతో నేషనల్ లీగల్ సర్వీస్కు సాక్షాదారులతో పంపడం జరిగింది ప్రభుత్వ అధికారులు ఎన్ని కంప్లీట్ చేసిన ప్రభుత్వ భూములు రక్షించే అధికారులు ప్రభుత్వం వైపు లేరు అని ఆ విషయాన్ని సమర్పించుకుంటూ వరంగల్ కలెక్టర్ గారిపై నర్సంపేట ఆర్డిఓ వారిపై ఎమ్మార్వో పై ఇరిగేషన్ అధికారులపై రిజిస్ట్రేషన్ అధికారులపై ఫిర్యాదు చేయడం జరిగింది అట్టి ఫిర్యాదు సానుకూలంగా తెలంగాణ స్టేట్ లీగల్ అథారిటీ ఫార్వర్డ్ చేసి



GOVERNMENT OF INDIA
भारत सरकार
DEPARTMENT OF JUSTICE, MINISTRY OF LAW & JUSTICE
न्याय विभाग, विधि एवं न्याय मंत्रालय
NATIONAL LEGAL SERVICES AUTHORITY
राष्ट्रीय विधिक सेवा प्राधिकरण
B-BLOCK, GROUND FLOOR, ADDITIONAL BUILDING COMPLEX, SUPREME COURT OF INDIA, NEW DELHI - 110001
COMMUNICATION ADDRESS- JAISALMER HOUSE, 26, MAN SINGH ROAD, NEW DELHI-110011

Diary No.1922/NALSA/LA-2024/ 2349
Dated: 10th December, 2024

(BY SPEED POST)

To
The Member Secretary,
Telangana State Legal Services Authority,
2nd floor, Nyaya Seva Sadan,
City Civil Court compound, Purani Haveli,
Hyderabad, Pin Code- 500-002, Telangana.

Subject: Forwarding of representation for the legal services- reg.

Respected Sir/Madam,

This Authority is in receipt of the representation/application dated 21.10.2024 received from Sh. Kata Kumaraswamy, R/o Telangana and forwarding the same to take appropriate action as per Legal Services Authorities Act, 1987.

The said representation is being uploaded on the online Portal of NALSA (Legal Services Management System) vide D.No. 12/08429/2024 and has been forwarded to Telangana State Legal Services Authority through online portal as well.

In view of the same, your goodself is requested to apprise the action taken report, to the applicant under intimation to this Authority, with translation copy of the representation within 07 working days of the receipt of this letter.

Yours faithfully,
(Shreya Arora Mehta)
Officer on Special Duty

Copy for information to the applicant:
Sh. Kata Kumaraswamy,
Village Jhalli, Chennaraopet,
District Warangal, Telangana- 506122
Mob. No. 9491998176
Regarding D.No. 12/08429/2024

You may track your application by URL given below. You are also requested to contact the addressee above for further reference in respect of your representation.
(https://nalsa.gov.in/lsams/nologin/applicationTrackingForm.action)

(Shreya AroraMehta)
Officer on Special Duty

హైకోర్టులో మరో7 రోజుల్లో పూర్తి నివేదిక ఇస్తామని లేక ధార తెలపడం జరిగింది, ఈ సందర్భంగా ఒక సామాన్యుడికి ఉచిత న్యాయం పొందాలంటే రాజ్యాంగంలో లిఖించబడిన సెక్షన్లు ఆధారంగా ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కుగా చట్టాలపై అవగాహనగా ప్రభుత్వ అధికారులు అయినా సామాన్యుడు అయినా చట్టం దృష్టిలో అందరూ సమానులే అని రాజ్యాంగంలో లిఖించి ఉంది నేషనల్ లీగల్ సర్వీస్ గురించి నాకు సహకరించిన ముదిరాజ్ న్యాయవాదులకు మరియు సమాచార పరిరక్షణ కమిటీ ప్రజాప్రతినిధులకు జల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల్లో అవేర్నెస్ పెంచడం కోసం ఎప్పుడు ముందుండే సమాచార పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి తెలిపినారు.

# యువత చెడు వ్యసనాల బారిన పడవద్దు

## -ఎస్సై పి బాబు

## - రెసిడెన్షియల్ పాఠశాలలో డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 21**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్సై పి బాబు మండల కేంద్రంలోనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సై పి బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ వారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ ఓటిపి ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ నరసింహారావు, మహమ్మద్ కళాబృందం సిబ్బంది గోపయ్య, గురులింగం,చారి, నాగార్జున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ కలిగి ఉండాలి

## పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం క్రిస్టమస్ పండుగను ను పురస్కరించుకొని ప్రజా భవన్ లో శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న పాస్టర్ల కు దుస్తులు పంపిణి చేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు. దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఆ క్రీస్తు దీవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు.






ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కార్యదర్శి ఎం.పి. ఆనంద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.వి. రాజు, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, నాయకులు హన్మకొండ కాలబ్, బిషప్ లు డాక్టర్ జోహన్ మార్కండయ్య, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాగ్, డాక్టర్ కొర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని

## -నిర్మల్ డీసీసీ కి వినతి పత్రం అందజేత

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్-21:-** కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి శనివారం జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 29 నిర్వహించే ఫిమేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోటీ పరీక్షను రద్దు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ఎలాంటి చర్చలు జరపకుండానే పరీక్షలు నిర్వహిస్తుందని ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని విన్నవించారు. స్పందించిన శ్రీహరిరావు రెండవ ఏఎన్ఎంల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.



# ఘనంగా గణిత శాస్త్ర వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్..





**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక)**శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లో గల గౌతమ్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ ఉత్సవం లో భాగంగా గణిత శాస్త్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు గణిత శాస్త్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి,జగదీశ్వర్ గౌడ్,కి గౌతమ్ మోడల్ స్కూల్ బీహెచ్ఈఎల్ బ్రాంచ్ సిబ్బంది తోపాటు భరద్వాజ్, డీన్ మరియు పద్మలత, అకడమిక్ హెడ్, బి,జలజ, ప్రిన్సిపాల్, సురస్మిత వైస్ ప్రిన్సిపాల్,కలిసి వారికి పూలగుచ్చం అందజేసి ఘనంగా ఆహ్వానించారు అనంతరం వి,జగదీశ్వర్ గౌడ్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుపాఠశాల విద్యార్థులు గణిత శాస్త్రంలోని కొన్ని అంశాలను వి,జగదీశ్వర్ గౌడ్,కి వారి ప్రతిభను కనబరిచేలా గణిత శాస్త్రాన్ని వివరించారు, మరి కొంతమంది విద్యార్థులు గణిత శాస్త్రంలోని కోణాలను వారి ప్రతిభతో కృత్రిమంగా తయారు చేసి వాటిని ప్రదర్శనకు ఉంచి ఏ కోణాలను ఎలా పలకాలి ఎలా గుర్తించాలి అని వివరించాన విద్యార్థులు, వి, జగదీశ్వర్ గౌడ్, మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూగణిత శాస్త్రం అనేది ఎంతో గొప్పదని దాన్ని ఇంత చిన్న వయసులో అధ్యయనం చేసి ఇతరులకు అర్థమయ్యే విధంగా వివరించడం గొప్ప విషయం,విద్యార్థులలో ఇంత ప్రతిభాకు కారణమైన ఉపాధ్యాయులను గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించరు, ఇలా ఎంతోమంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమానికి వి,జగదీశ్వర్ గౌడ్, తోపాటు రఘునందన్ రెడ్డి, ఉరిటీ వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ 110 డివిజన్ ప్రెసిడెంట్, ఉప్పుటూరి మధు కుమార్, శేరిలింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం, సాయి నితిన్ గౌడ్, ఎన్ వేణు గోపాల్ గౌడ్, ఎన్.రామ్ గోపాల్ గౌడ్, మూర్తి, తిలక్, ప్రభాకర్ రెడ్డి, అంతి రెడ్డి, రాజన్, శేఖర్రెడ్డి, శివరాత్రి యాదయ్య, సంపంగి కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ లీడర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్-21:-** శనివారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె రెవెన్యూ, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా మంజూరు చేసి ఆ నిర్మాణాలకు అవసరమగు ఇసుకకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసిల్దార్ లు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కళాశాల విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జడ్జి సాయి శివ, పూజిత.






**కోటగిరి (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 21.**కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై న్యాయ పరమైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు సందర్భంగా జడ్జిలు సాయి శివ పూజిత మాట్లాడుతూ... సమాజంలో జరగబోయే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలోని జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయరాదని పేర్కొన్నారు. చరవాణి వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ ల ద్వారా జరుగుతున్న మోసాలను గ్రహించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాట్సాప్ ల ద్వారా అసభ్యకరంగా సందేశాలను పంపించరాదన్నారు. ఆన్లైన్ గేమ్లకు మోసపోయి యువత ప్రాణహాని చేసుకోవద్దన్నారు . జూనియర్ సీనియర్ విద్యార్థులు కళాశాలలో కలిసిమెలిసి ఉంటూ చదుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కైసర్ పాష బోధన్ సిఐ వెంకటనారాయణ ఎస్సై సందీప్ కళాశాల అధ్యాపకులు దత్తాత్రి ప్రమోద్ పోలీసుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి... కార్పొరేషన్ చైర్మన్





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ పై కేంద్ర మంత్రి పదవిలో ఉన్న అమీత్ షా దళిత వర్గాల మనోభావాలను దెబ్బతీసినందుకు కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించడమే కాకుండా బిజెపి పార్టీ నుండి ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్,మున్సిపల్ ఛైర్మెన్ జంగం గంగాధర్,ఎజాస్,అలీమొద్దీన్ బాబా,షాహబ్,శ్రవణ్,అజీమ్,రాజు తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలి

## -కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్-21:-** శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత పథకం-2024, కింద జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యాచరణ పై వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక పద్ధతుల ద్వారా సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వరి, జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యముల విస్తీర్ణం పెంచాలని, అలాగే అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను కార్యాచరణ అమలుకు కోటి రూపాయల నివేదిక ఆమోదించడం జరిగిందన్నారు. కృత్రిమ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు, వాటి ద్వారా పండిన పంటలు అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ఇప్పటికే ప్రజలంతా సేంద్రీయ ఉత్పత్తుల వైపు మల్లుతున్నారని తెలిపారు. సహజ సిద్ధ ఎరువులతో పండించిన పంటలకు విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. రైతులందరికీ సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యంపై అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వేప నూనెను పంటల ఎరువుగా విరివిగా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ ను అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్క్ ఫైడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం..

### - అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..



**(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 21 :** అమిత్ షా అనుచిత వాక్యల దృష్ట్యా..మండల కేంద్రం ఇనుగుర్తి లోని భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. 'షా'తీరును నిరసిస్తూ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, దార్ల రామమూర్తి, మామిడి శోభన్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్, గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న((టీచర్)మలిశెట్టి రవి,తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ లో ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు...





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:21 స్థానిక మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల యందు 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం సపోజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి పాల్గొని సపోస్ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు విశిష్ట అతిథిగా వచ్చిన రెవరెండ్ జార్జ్ ప్రెస్ బీటర్ సీఎస్ఐ చర్చ్ నిజామాబాద్ మాట్లాడుతూ సర్వ మతాలు సమానమే అన్ని అన్నిమతాల వారు దివ్యాంగుల అయి ఉన్నప్పటికీ ఏసుక్రీస్తు జననం ప్రజల కోసం ఆయన చేసిన త్యాగం గురించి దివ్యాంగులు నాటికలను ప్రదర్శించడం అభినందనియమని అన్నారు. దివ్యాంగత అనేది పూర్వ జన్మలో చేసుకున్న పాపము శాపం కాదని అది ఆరోగ్యపరమైన సమస్య మాత్రమేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఆటపాటలలో నాటకాలలో సొసైటీ విద్యార్థులను తీర్చి దిద్దడం పట్ల కార్యదర్శి సిద్దయ్య ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే స్నేహ సొసైటీ విద్యార్థులు పేరుగాంచారని పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం చేస్తున్నారని ఇది ఆనందదాయకమని అన్నారు. తార వెలిసింది అనే నృత్యం, నా యేసు రాజు అనే పాట ఏసు జననం పై కావాలి తనను ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు విద్యార్థుల నృత్యాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు మరియు సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి నాన్సీ మంజుల అనసూయ టీచర్లు ఈరోజు జరిగిన నాటక నృత్యానికి దర్శకత్వం వహించి దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వాక్యాలను వెనక్కి తెలుసుకోవాలి: ఐఎఫ్టియు డిమాండ్..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్:21 నిజామాబాద్ నగరంలోని ద్వారక నగర్ నగర లోని ఐ ఎఫ్ టి యు కమిటీ ఆఫీసులో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నగర కార్యదర్శి ఎం. శివకుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్:బి ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమీత్ షా చేసిన వాక్యాలను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ,ఐఎఫ్టియు లు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం దళితుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప మేధావి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్:బి.ఆర్ అంబేద్కర్ అని, అలాంటి గొప్ప వ్యక్తి పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇలాంటి వాక్యాలు చేయటం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర నాయకులు రాజు,మోహన్, ప్రసాద్,ఇర్ఫాన్,సురేష్, ప్రశాంత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

## మంత్రి పదవిని వెంటనే తొలగించాలి

## మండల అధ్యక్షుడు రాహుల్ సోన్ కాంబ్లే

**పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పై పార్లమెంటు సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యలను ఖండిస్తూ పోతంగల్ మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ సమీపంలో ధర్నా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ ...కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ కు అవమానించేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయన వెంటనే దళిత సంఘాల నాయకులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్నారు. లేనియెడల రాస్తారోకాలు ధర్నాలు జిల్లాల వారీగా



డివిజన్ల వారిగా విధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు రాహుల్ సోన్ కాంబ్లే ప్రధాన కార్యదర్శి వీరేశం ఉపాధ్యక్షులు విద్యాసాగర్ అంబేద్కర్ సంఘ గ్రామ అధ్యక్షులు సుభాష్ గంగాధర్ ఆయకామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా బిపిఎల్ కేబుల్ తవ్వకాలు. ధ్వంసం చేస్తున్న మిషన్ భగీరథ పైపులు. అండర్ డ్రైనేజీ మోరీలు

**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:21( తెలంగాణ దినపత్రిక )** మండల



కేంద్రమైన హత్నూర. ఐటిఐ. దౌల్తాబాద్. కొన్యాల. గ్రామాలలో రహదారి పక్కనే బిపిఎల్ సమస్త కాంట్రాక్టర్ ఫైబర్ కేబుల్ తవ్వకాలను ఇష్టానుసారంగా తవ్వి వదిలేసారు. సుమారు 15 రోజులు గడిచిన పూడ్చడం మాత్రం మర్చిపోయి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. అటుగా వెళ్లే వాహనదారులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. హత్నూర గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు అండర్ డ్రైనేజీ మోరీలు సైతం ధ్వంసం చేస్తూ బిపిఎల్ కేబుల్ కాంట్రాక్టర్ నానా రకాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచుగా ప్రమాదాలు జరిగే చోటనే తవ్వకాలు జరిపి ఇష్టానుసారంగా వదిలేస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేబుల్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హత్నూర గ్రామంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కోరారు.



# శ్రీరామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

## రేపు.కొండగట్టుకు చేరుకొని ఉన్నాయి

**కొడిమ్యాల డిసెంబర్ 21. తెలంగాణ పత్రిక.** కొడిమ్యాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల భక్తులకు ప్రజలకు తెలియజేయునది ఏమనగా కొండగట్టు గిరి ప్రదక్షిణ ప్రారంభం చేసిన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ చిలుకూరు బాలాజీ శివాలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో భాగ్యనగరం నుండి అయోధ్యకు తీసుకు వెళ్లేటువంటి రాముని స్వర్ణ పాదుకలు పల్లకి రేపు అనగా 22-12-2024 ఆదివారం రోజున వేములవాడ నుండి కొడిమ్యాల ఎక్స్ రోడ్ మీదుగా మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టుకు చేరుకొని మరియు సాయంత్రం 4-00. గం.కీ జగిత్యాల క్యాంపు లోని కోదండ రామాలయం వద్దకు వస్తున్నాయి. వాటిని కొడిమ్యాల మండల కేంద్రంలోని హిందూ బంధువులు అందరూ కూడా పల్లకిలో స్వర్ణ పాదుకలు మోస్తూ శ్రీరామ దీక్ష పరులకు భక్తుల వారికి స్వాగతం పలికి వారిని జగిత్యాల వీధుల గుండా పాత బస్టాండ్ వరకు వారికి వీడ్కోలు చెప్పడం జరుగుతుంది కాబట్టి హిందూ బంధువులు అందరూ ఈ సేవలో పాల్గొనాలని కోరుచున్నాము. ఈ పల్లకి సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాము.



# 12వ రోజు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన ధర్నా

## శ్రమ దోపిడికి,గురఅవుతున్నాం

## జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి.** విద్యాభివృద్ధి కోసం వేల తరబడి సేవలందిస్తున్న తాము జమ దోపిడికి గురవుతున్నామని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు 12వ రోజు ధర్నా కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీస వేతనం కూడా లేకుండా పనిచే సే తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగిస్తున్నారు. ఈనెల 10వ తేదీ నుండి సమయపాట పట్టారు రాష్ట్రవ్యాప్తంగా 1935 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకమైనప్పటికీ మెరిట్ రోస్టర్ రోల్ ఆఫ్ రిజర్వేషన్ విధానంలోనే నియమతులయ్యామని ఉద్యోగులు వాపోతున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వీరికి కేవలం రెగ్యులర్ ఉద్యోగుల వేతనంలో నాలుగో వంతు జీతం మాత్రమే ఇస్తున్నారు మెసెంజర్లకు రూపాయలు 11000 సిఆర్పి లకు రూపాయలు 19350 ఆంధ్రప్రదేశ్ లో మాత్రం రూపాయలు ఇరవై ఆరువేలు ఉన్నాయి. కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లకు మరీ తక్కువగా 7800 మాత్రమే చెల్లిస్తున్నారు సర్వ శిక్ష అభియాన్ లో ఇప్పటివరకు 119 మంది మరణిస్తే కనీసం బెనిఫిట్స్ ఇవ్వలేదని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ్ముడు రెగ్యులరైజ్ చేయాలని రూపాయల 10 లక్షల బీమా రూపాయలు ఐదు లక్షల ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని మహిళా ఉద్యోగులకు వేతనంలో కూడిన 180 ప్రసూతి సెలవులు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం చెల్లించాలని పేరు కోరుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు ఇవ్వాల్సిన కనీస వేతనాలు సైతం అమలు చేయడం లేదని సర్వ శిక్ష ఉద్యోగుల జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసులు ఆరోపిస్తున్నారు.

# బాన్సువాడ బస్టాండ్ కార్గో కౌంటర్ ప్రారంభం





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ బస్టాండ్ లో టీజిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో ) కౌంటర్ను బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి మరియు నిజామాబాద్ రీజియన్ కార్గో ఏ టీ ఏం కే.ఏ.పాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్గో ఏ టీ ఏం పాల్ మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్గో ఇన్చార్జి ఇర్ఫాన్ మరియు ఏజెంట్ బాలు పాల్గొన్నారు. కార్గో సంబంధించిన సమాచారం కొరకు క్రింద తెలుపబడిన నంబర్లకు సంప్రదించగలరు. బాన్సువాడ కౌంటర్ - 9390567055బాన్సువాడ డిఎంఈ - 9154298729

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 21(తెలంగాణ ప్రతినిధి)** రామంతపూర్ లోని అవే మరియా స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి మానవుడిలో ప్రేమ ,క్షమగుణం పెంపొందాలి అనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణనియం అని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పర్వదినాన్ని ఉప్పల్ ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే గారు



సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, స్కూల్ యాజమన్యం %దీ=వా% పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు

## మొరం మట్టిని తవ్వి అమ్ముకుంటున్న మాఫియా.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 21** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని ఉదండాపూర్ రిజర్వాయర్ లో నుండి మొరం మట్టిని అక్రమంగా కొందరు వ్యక్తులు వందల టిప్పర్లు రోజువారీగా మొరం మట్టిని తరలిస్తున్న ఎవరు అడిగే నాథుడు లేక ఇష్టారాజ్యంగా రాత్రి మరియు పగలు కూడా ఏదేర్చగా మొరమట్టి మరియు ఫిల్టర్ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. ఇదంతా చూద్దాం చూస్తున్న అధికారులు ఏం చేస్తున్నారనే మాటలు కిస్తారం ఉదండాపూర్ వల్లూరు పోలేపల్లి గ్రామంలో టిప్పర్లు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ము దులితో ఇంటిలోపల దుమ్ము పేరుకు పోతుందని వాపోతున్నారు. అధికారులు




గమనించి అక్రమంగా తరలిస్తున్న మురమ్మటిని ఇసుక టిప్పర్లను కట్టడి చేయాలని వాపోతున్నారు

# విద్యార్థులు యువత మత్తు పదార్థాలవైపు వెళ్లి జీవితం నాశనం చేసుకోవద్దు

- మత్తుకు అలవాటు పడిన వారి జీవితాలు నాశనమై చనిపోయినవారు చాలామంది ఉన్నారు
- గంజాయి ఇతర మత్తుపదార్థాలతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ
- సరదా కోసం నిండు జీవితాలు నాశనం చేసుకోవద్దు
- గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):** విద్యార్థులు యువత మత్తు పదార్థాల వైపు వెళ్లి జీవితం నాశనం తీసుకోవద్దని, మత్తుకు అలవాటు పడిన వారి జీవితాలు నాశనమై చనిపోయిన వారు చాలామంది ఉన్నారని, గంజాయి తదితర మత్తు పదార్థాలతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందని, సరదా కోసం నిండు జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా పేర్కొన్నారు. ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జోక్స్ తదితర మత్తు పదార్థాలపై శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశం ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ సిఐ సైదా, మోటివేషన్ స్పీకర్ నళిని, ముఖ్యఅతిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.. జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు వారి భవిష్యత్తుని వ్యసనాల పేరిట నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవడం కోసం తమ చదువులు కొనసాగించాలని, వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. మత్తు పదార్థాల పేరిట వ్యాపారాలు చేసే వారిపై, దాన్ని తీసుకున్న విద్యార్థులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని సిఐ సైదా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగ విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వినియోగంపై ప్రాథమిక నివారణ చాలా ముఖ్యమని, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, పదార్థ వినియోగాన్ని నిరోధించడంలో, పాఠశాల సిబ్బంది, సంఘాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరం చేయడానికి పాఠశాలలు, విద్యాసంస్థలు, పిల్లల సంరక్షణ సంస్థల పరిసర ప్రాంతాలలో సమయానుకూలమైన చర్యల ద్వారా మాదకద్రవ్యాల విక్రయాలను నివారించాలని అన్నారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు




ఇతర రకాల వస్తువులు విద్యా సంస్థల్లో చేరకుండా నిరోధించాలన్నారు. విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, మాదకద్రవ్యాల అమ్మకాలు నిషేధించబడటం, పాఠశాలలు, విద్యా సంస్థలలో డ్రగ్స్, మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి మరింత అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులను చైతన్యపరచాలని అన్నారు, డ్రగ్స్, మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క ముప్పును అరికట్టలన్నారు. మాదకద్రవ్యాలు, ఆల్కహాల్ వినియోగం సమస్యల నుండి విద్యార్థులను రక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, టీచర్స్, వైస్ ప్రెసిడెంట్ వినోద్, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, కోశాధికారి స్వామి, సెక్రెటరీ వెంకట్, విజయ్, నరేష్, సుధాకర్ సభ్యులు రవి, సాయిబాబా, లక్ష్మణ్, విజయ్ రాజు, కోటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ పార్టీ దీక్షకు మద్దతు పలికిన కొండ లలితా బాయ్









**తుంగతుర్తి : ప్రతినిధితెలంగాణ పత్రిక డిసెంబర్ 21** నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉచిత విద్య ఉచిత వైద్యం ప్రజలకు ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగాబీసీఎఫ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి సి ఎఫ్ మహిళా సంఘాలకు గౌరవ అధ్యక్షురాలు కొండ లలితా బాయి నిరాహార దీక్షలో పాల్గొనిధర్మ సమాజ్ పార్టీకి మద్దతు తెలపడం జరిగింది.

# గజ్వేల్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్

- శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్





**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):** భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన (ఆర్ఏఎఫ్) రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు, మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ విభాగం యొక్క ముఖ్య ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రంలో హకింపేట, సికింద్రాబాదులలో 99 బెటాలియన్ కలిగి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం శనివారం గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల సమస్య, మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం, ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ, మేమున్నాము అనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ నుండి ఇందిరాపార్క్ చౌరస్తా, కోట మైసమ్మ, పిడిచేడు రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఇన్స్పెక్టర్ సైదా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, ఆర్ఎఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది 84 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# మాథెమాటిక్స్ డే





**సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ తంగళ్ళపల్లి లో నేషనల్ మాథెమాటిక్స్ డే నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బర్త్ డే సందర్భంగా మా పాఠశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే జరిగింది, ఇతను 22 డిసెంబర్ 1887 సంవత్సరంలో జన్మించడం జరిగింది రేఖాగణితంలో తే ల్స్ సిద్ధాంతం పైథాగర సిద్ధాంతము త్రికోణమితికి సంబంధించిన సూత్రాలు చెప్పడం జరిగింది . మా పాఠశాల విద్యార్థులు 1 7 2 9 కి సంబంధించిన సూత్రాన్ని కూడా చెప్పడం జరిగింది అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు ఫార్ములాలు సంబంధించి ప్రాజెక్టు వర్క్ చేయడం జరిగింది విద్యార్థులు గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ , ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ సందీప్ గిరిజ సౌజన్య వాణి రమ్య వనిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలు ఆవిష్కరణ..

- జనవరి 5న సావిత్రి బాయి పూలే పురస్కారాలు...

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 21**బిసిటియు ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను జక్రం పల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, భారత దేశ చరిత్రలోనే స్త్రీ విద్యను ప్రవేశ పెట్టిన ఘనత ఆమెది అని అన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు సావిత్రి బాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని ఉత్తమ ఉద్యోగిని పురస్కారాలు 100 మందికి ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమంకు జిల్లా అధికారులు, ఎంఎల్ఎ లు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,



వర్కింగ్ ప్రెసిడెంట్ కంచరి రవికుమార్ ,బిసిటియు మండల అధ్యక్షులు మాణిక్యం గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, మహేందర్, రాష్ట్ర అసోసియేటడ్ అధ్యక్షులు మేడిదాల ప్రవీణ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నామాల శంకర్ , రఘు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్తపల్లి భానుచందర్, జీడిపల్లి బిక్షపతి, బిక్కనూరి పద్మ

**తొగుట, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):** ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ధ్యేయమని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్తపల్లి భానుచందర్, జీడిపల్లి బిక్షపతి, బిక్కనూరి పద్మలు అన్నారు. శనివారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు తీరని అన్యాయం చేసిందని వారు విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు బిక్కనూరి కనకయ్య యాదవ్



గ్రామస్తులు బిక్కనూరి బిక్షపతి, లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీ గా చేపట్టాలి

బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్

**బెల్లంపల్లి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల సర్వే కొనసాగుతుంది. అని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఇంటింటి సర్వే కొనసాగుతుంది.సర్వే ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తనిఖీ చేశారు. ఇండ్ల సర్వే తీరుపై వార్డ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శ్రద్ధగా, ఎలాంటి తప్పులు లేకుండా చిత్తశుద్ధిగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, వార్డ్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి పేదలకు వరం

- ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు కోల సద్గుణరవీందర్

**కుకునూరుపల్లి, డిసెంబర్21,(తెలంగాణ పత్రిక):** సిఎం సహాయనిధి పేదలకు వరమని ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కోల సద్గుణరవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని బొబ్బాయి పల్లి గ్రామంలో శనివారం ఇటీవల మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆమె అందించారు. లబ్ధిదారులైన ఎస్ శ్యామలకు రూ. 24000, వెంకటలక్ష్మికి 17500, మేకల వినీతకు రూ. 12000, జి రాంరెడ్డికి రూ. 20000 వారికి సంబందించిన చెక్కులను ఆమె పంపిణి చేశారు. అంతకుముందు ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఏదైనా ఇలాంటి పథకాల కొనసాగింపు పేదవాడి బాధలను తీర్చేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఎంతో మందికి నాటి మంత్రి హరీష్ రావు సహకారంతో అనారోగ్య



సమస్యలు ఎదుర్కొన్న వారికి ఎల్ ఓసిలు ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారినప్పటికి ప్రజలు తమ దృష్టికి సిఎంఆర్ఎఫ్ చెక్కులకు సంబందించి విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి సహకారంతో సిఎం సహాయనిదిని ఇప్పించే ప్రయత్నం కొనసాగుతుందని ఆమె తెలిపారు.

# కేంద్ర హెం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్





భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ను అవమానపర్చిన కేంద్ర హెం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక మండలం ఎల్లాపూర్ లో అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యాలను నిరసిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని,క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ ఈ దేశానికి దిక్సూచి హక్కుల సూర్యడని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని,ప్రజస్వామ్యాన్ని బిజెపి ఖూని చేస్తుందన్నారు. బిజెపి విద్వేషారాజకీయాలను ఓడించాలన్నారు.ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు రాజ య్య, దేవరాజు, అనిల్, గాలయ్య, మల్లేష్, లక్ష్మణ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం కానుకగా రైతు కూలీలకు సాయం

**కొండపాక, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):** భూమి లేని నిరుపేద రైతు కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభ వార్త చెప్పింది. పేద రైతు కూలీలకు రెండు విడతల్లో ఏడాదికి రూ. 12,000 ఇస్తామని హామీని ఈనెల 28 నుంచి అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్ మాదిగ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ రోజు నిరుపేద కూలీలకు మొదట విడత డబ్బులు ఆరువేల రూపాయలను, అన్నదాతలకు కూడా రైతు భరోసా డబ్బులు అందిస్తామని అన్నారు. కొండపాక మండలం దుద్దెడలో విలేకర్ల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని వివరించారు. తమ ప్రభుత్వం అదే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వ్యవసాయనికి రైతన్నలకు కోసం నేరుగా రూ. 50.953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేండ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కొమ్ము మల్లికార్జున్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడల్ స్కూల్ లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుక




**-ప్రాచీన భారతీయ గణితశాస్త్రజ్ఞులు, బ్రహ్మగుప్తుడు, ఆర్యభట్ట,వరాహమిహిరుడు, భాస్కరాచార్యుడు**
**-గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన అధ్యాపక బృందం**

**పెబ్బేరు డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)తెలంగాణ** మోడల్ స్కూల్ పెబ్బేర్ లో ముందస్తుగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. శనివారం రోజు మ్యాథ్స్ ల్యాబ్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ గణిత అధ్యాపకులయిన చిన్నయ్య డాక్టర్ బుచ్చయ్య రవికుమార్ లతో కలిసి ప్రారంభించారు.అదే విధంగా స్కూల్ విద్యార్థులకు లాజికల్ టెస్ట్ ను నిర్వహించారు,గణితంలో క్విజ్ టెస్టును ,ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,నిజ జీవితంలో గణిత ప్రాధాన్యతను వివరించారు..ప్రాచీన భారతీయ గణిత శాస్త్రజ్ఞులయిన బ్రహ్మగుప్తుడు ఆర్యభట్ట,వరాహమిహిరుడు,భాస్కరాచార్యుడు మొదలగు శాస్త్రవేత్తల గురించి వివరించారు...గణిత అధ్యాపకులయిన చిన్నయ్య,డా.బుచ్చయ్య,రవికుమార్ లు పిల్లలకు చక్కటి సందేశానిచ్చారు.విజయలక్ష్మి మేడం చక్కగా ఛలోక్తులతో చేసిన యాంకరింగ్ ఆద్యంతం అందరిని అలరించింది.ఈ కార్యక్రమంలో వెట్కస్ ప్రిన్సిపాల్ చిన్నగోపాల్ ,విజయలక్ష్మి,మంగమ్మ,అబ్దుల్ మోసిన్ .మంగమ్మ,ఫకీరయ్య,రమేశ్,డాక్టర్ నాగరాజు ,గంగాధర్,సుమిత్ర, నాగమణి,ఖదీర్ ,హేమలత, అంజనీదేవి,హాఫీజ్ ,సాహిత్య,మంజునాథ్ లు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నెం రాజశేఖర్ రెడ్డి, కార్తిక్ రెడ్డి**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):**ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ధ్యేయమని ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నెం రాజశేఖర్ రెడ్డి, కార్తిక్ రెడ్డిలు అన్నారు. శనివారం ఎర్రవల్లి ఆర్అండ్ఆర్ గ్రామంలో అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వం మల్లన్నసాగర్ ముంపు గ్రామాలకు తీరని అన్యాయం చేసిందని వారు విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి నీట మునిగి ఓ వ్యక్తి మృతి

**చిన్న శంకరంపేట ప్రతినిధి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక:**మండలంలోని చెన్నాయిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామస్తులు కుటుంబీకులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయిఇదే గ్రామానికి చెందిన గంగకోల్ల గురుపాదం అనే యువకుడు (30)రాత్రి చేపల వేటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో శనివారం ఉదయం భార్య రాధా గ్రామంలో చుట్టుముట్టు వెతకగా, కృష్ణ జింక కుంటలో గురుపాదం మృతదేహం లభ్యమయిందనీ గ్రామస్తులు తెలిపారు. మృతినికి ముగ్గురు కుమారులు ఉన్నారనీ తెలిపారు. గ్రామంలో విషాద ఛాయల నెలకొన్నాయి.భార్య రాధా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు విచారణ చేపట్టినట్లు తెలిపారు. తరచూ ఇలాంటి సంఘటనలు మండలంలో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):**అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చెప్పారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇండ్ల దరఖాస్తుదారుల ఫోటో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. గతంలో ఇండ్లు లేని వారికి రాష్ట్రములో పక్కా ఇళ్ళు కట్టించి అండగా నిలిచి ఒక ధైర్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టినప్పటికీ ఆన్ లైన్ లో పేర్లు రాని వారి పేర్లు తిరిగి చేర్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే వెబ్ సైట్ ఓపెన్ చేసి ఇదే దఫాలో ఫోటోలు తీసి ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి, దాసరి కిషన్,తుపాకుల లావణ్య, శ్రీనివాస్,దేవులపల్లి కనకవ్వ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, మల్లేశం, నర్సింగరావు, నరేష్, అశోక్, కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, అనరాజు నాగరాజు,రాగుల కృష్ణ,గౌరబోయిన సంపత్, జి.శివ గౌడ్, సాయి శ్యామ్ దేవులపల్లి చింటూ, దేవులపల్లి శ్రీకాంత్,నీల రాకేష్, నీల చందు, ఎడ్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్ నీ సందర్శించిన బీ ఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అలీ భాయ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లి, పట్టణంలోని లోటస్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ని బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలీ భాయ్ సందర్శించారు.వారు మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు పెట్టడం ఎంతో సంతోషకరమైన విషయం అని,వీటితో వాళ్లకి జనరల్ నాలెడ్జ్ తో,పాటు పలు విషయాలు తెలుస్తాయని,ఇలాంటి మంచి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు.వారి తో పాటు లోటస్ ప్రిన్సిపాల్ శేషు సార్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**నంగునూరు, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):**నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు టై , బెల్టులను గ్రామ యువకులు అందించారు. శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగభట్టు రామరాజు అధ్యక్షతన జరిగింది. కిచెన్ గార్డెన్, అందమైన చేతిరాత పుస్తకాలు, క్రీడా దుస్తులు, టై, బెల్ట్, గుర్తింపు కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడానికి గ్రామంలోని యువకులు, పూర్వ విద్యార్థుల, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల సహాయంతో అందిస్తున్నామని ఉపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాలకు సహాయాన్ని అందించి ఉదారతను చాటుకున్న వెంకటాపూర్ గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులను, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను, గ్రామ యువకులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా పాలమాకుల కెనరా బ్యాంక్ మేనేజర్ రాజు గ్రామంలోని యువకులు, ప్రజలు చేస్తున్న సేవలను అభినందించారు ప్రతి ఒక్కరు కూడా పొదుపును అలవాటు చేసుకోవాలని, అలా చేయని పక్షంలో జీవితంలో డబ్బుల విషయంలో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పొదుపు చేయడం విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, రాగుల రమేశ్, రజనీకాంత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

**తొగుట, డిసెంబర్21(తెలంగాణ పత్రిక):**తొగుట మండలం చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్రావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నహిమ కౌసర్, టిఎంఎఫ్ తొగుట మండల అధ్యక్షులు బాలరాజు గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం ను చూసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్, ఉపాధ్యాయులు రాంబాబు, నగేష్, రాజలింగం, అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.




# ధ్యానం ఆరోగ్యానికి ఎంతో మేలు

**- తోగుట సిఐ లతీఫ్**



**తొగుట, డిసెంబర్21(తెలంగాణ పత్రిక):**ధ్యానం ఆరోగ్యానికి ఎంతో మేలని తోగుట సిఐ లతీఫ్ పేర్కొన్నారు. ప్రథమ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం -2024 సందర్భంగా తొగుట వలయాధికారి లతీఫ్ ఆధ్వర్యంలో శనివారం తోగుట లో నిర్వహించారు. ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని తొగుట ఎస్ఐ రవికాంతరావు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట్ ఎస్ఐ మహిపాల్ రెడ్డి, సర్కిల్ సిబ్బంది తొగుట పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో యోగ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోజు యోగ చేయడం వల్ల ఎలాంటి గుండెజబ్బులు, ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు అందరూ యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోతంగల్ లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు




పోతంగల్(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21: పోతంగల్ మండలం లోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ముందస్తుగా శనివారం నిర్వహించారు. ముందుగా ఇండియన్ మ్యాథమెటికల్ జీనియస్ శ్రీనివాస రామానుజన్ జయంతినీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి.మండల విద్యాభివృద్ధి అధికారి ఎల్. శంకర్ ప్రదర్శనను తిలకించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు,పాఠశాల ఉపాధ్యాయ బృదం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా అక్కపెల్లి రవీందర్

**కొడిమ్యాల డిసెంబర్ 21. (తెలం గాణ పత్రిక )**కొడిమ్యాల మండల ంలోని చెప్యాల గ్రామానికి చెందిన అక్కపెల్లి రవీందర్ 2025 సంవ త్సరానికి జగిత్యాల జిల్లా ఆర్టిఐ (సమాచార హక్కు చట్టం) అధ్య క్షునిగా నియమించినట్లు ఆర్టిఐ జాతీయ అధ్యక్షుడు పట్టాభిరామ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భ ంగా అక్క పెల్లి రవీందర్ ను పలువురు అభినందించారు. ఈ పదవికి సహకరించిన ఆర్టిఐ జాతీయ జిల్లా పదాధికారులకు ధన్యవాదములు రవీందర్ తెలిపారు.



# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

**- ట్యాంక్ బండ్ అంబేద్కర్ వద్ద ధర్నా**




**సిద్దిపేట, డిసెంబర్21(తెలంగాణ పత్రిక):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ను అవమానపర్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఎస్సీ,ఎస్టీ,బిసి, ముస్లిం ఫ్రంట్ డిమాండ్ చేసింది.శనివారంహైదరాబాదు ట్యాంక్ బండ్ అంబేద్కర్ సర్కిల్ లో పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వాఖ్యాలను నిరసిస్తూ ఎస్సీ,ఎస్టీ,బిసి,ముస్లిం ఫ్రంట్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ మా దేవుడని.మా దిక్సూచి హక్కుల సూర్యడని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని,ప్రజస్వామ్యాన్ని బిజెపి ఖుని చెస్తుందన్నారు. బజెపి విద్వేషారాజకీయాలను ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సలావుల్లాఖాన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బెడబుడగ జంగం సంఘం నాయకులు రాంబాబు, అణగారిన కులాల హక్కుల సంఘం నాయకులు సి.ఎల్,యాదగిరి, నర్సింగరావు, ముస్లిం మైనారిటీ లు తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# సిద్దన్నపేటలో ఇందిరమ్మ ఇళ్లు సర్వే



నంగునూరు, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):
అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో నిర్వహించారు. ప్రజా పాలన గ్రామసభల సందర్భంగా గ్రామస్తుల నుంచి ఇంతకు ముందే తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రభాకరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల వివరాలను సేకరించారు. లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ పరకాల కనకా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పంగ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో మైనారిటీ బాలికల విభాగం విద్యార్థుల ఎంపిక..

**హుజురాబాద్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అథ్లెటిక్ లో జమ్మికుంట ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థినిలు జిల్లా లెవల్ కు ముగ్గురు విద్యార్థినిలు స్టేట్ లెవల్ కు ఎంపిక అయ్యారు, ఇందులో 1, ఆశా బేగం, 2,జోయ, 3,ప్రణవి ఎంపిక అయ్యారు, ఈ సందర్భంగా 12 మంది విద్యార్థినిలు మైనారిటీ బాలికల పాఠశాల నుండి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని, పి ఈ టి టీచర్ హఫ్స విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు..



# ఫ్రెండ్లీ పోలీస్ కేవలం ప్రజలతో మాత్రమే అంతేకానీ నేరస్తులతో కాదు

- సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి..
- ఇతర శాఖలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం అనేది గౌరవప్రదమైనది మరియు సవాళ్లతో కూడినది
- జిల్లా పోలీస్ సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పి డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 21:- శనివారం ప్రత్యేకంగా కొత్తగా పోలీస్ స్టేషన్ కి పంపిన వారి డ్యూటి ల గురించి జిల్లా పోలీస్ ఉన్నతాధికారి రివ్యూ నిర్వహించారు. మీరు ఎంచుకొన్న, చేస్తున్న ఉద్యోగంలో విధులు గర్వంగా నిర్వర్తించండి. ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మాన సికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. వారు జాయినింగ్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు నేర్చుకున్న విధుల గురించి వారితో మాట్లాడి ఎస్పీ జానకి షర్మిల తెలుసుకోవడం జరిగింది. వారు చేస్తున్న డ్యూటీ వివరాలు తెలుసుకోవటం జరిగింది. పోలీస్ స్టేషన్లో జరిగే ప్రతి పనిని చూస్తూ అబ్జర్వేషన్ చేయమని వారికి తెలియజేయడం జరిగింది. ఏదైనా పిటిషన్ వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్ హెచ్ ఓ లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలియజేసారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. డ్యూటీ లో ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు కొరకు అప్లికేషన్ పంపామని చెప్పారు. నూతన కానిస్టేబుల్ లు కనపరుస్తాన్న ప్రతిభని వారు నేర్చుకునే విధానాన్ని ఎస్పి కొనియాడారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాట లోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు. కొన్ని అంశాలను ఈ విధంగా జిల్లా పోలీసు వ్యవస్థలో చేరిన వారికి-ఆల్రెడీ ఉన్నవారిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు.... పోలీస్ అనగానే ఒక ఉద్యోగంలా భావించే రోజులు కావివి. ఒక బాధ్యత అని అందరికీ తెలిసిందే. జిల్లాలో లేదా రాష్ట్రస్థాయిలో ఎక్కడ ఉన్నా కూడా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ వ్యవస్థ ఎంత కీలకమైన అంశమో మన అందరికీ తెలుసు అని భావిస్తున్నాను. బయట ప్రపంచంలోకి పోలీసు ఉద్యోగిగా వచ్చాక బాధ్యతాయుతమైనటువంటి విధులను నిర్వర్తిస్తూ మీకోసం మేము ఉన్నాం అనే సందేశాన్ని ఇచ్చేలా ప్రతి ఒక్కరు తమ విధులు నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. ప్రజాక్షేత్రం లో ఉండి అనేక అంశాలను సమస్యలను చూసి అనుభవించి వచ్చినవారు కాబట్టి పోలీస్ అంటే ఏంటో పూర్తిగా తెలిసినవారుగా ప్రతి ఒక్కరు ఆలోచించుకునే అంశం ఇది. ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు బాధ్యతయుతమైనటువంటి ఉద్యోగంలో ఉండబోయేటటువంటి మీరు 100 కి 200 ల శాతం సామాన్య మనిషికి న్యాయం అందేలా పనిచేస్తారని అనుకుంటున్నాను. ప్రపంచంలో ఎన్ని రకాల ఉద్యోగాలు ఉన్నప్పటికీ రాత్రింబవళ్లు నిద్రపోని నిఘా నేత్రాల్లాగా పని చేస్తూ ప్రజల దన, మాన, ప్రాణాలను కాపాడుతూ వారిలో ఒకరిగా మసులుకునే ఒకే ఒక అవకాశం ఒక పోలీస్ వారికె దక్కుతుంది. నూతన చట్టాల అవగాహనతో పాటు చట్టాన్ని గౌరవిస్తూ మనల్నే నమ్ముకుని ఉన్న ప్రజలకి న్యాయం కల్పించే దిశగా మీ వద్దనుండే ముందడుగు పడాలి. ఫ్రెండ్లీ పోలీస్ కేవలం ప్రజలతో మాత్రమే అంతేకానీ నేరస్తులతో కాదు అనే అంశాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని మసలుకోవాలి. న్యాయంగా గౌరవప్రదమైనటువంటి ఉద్యోగంలో ఉంటూ సేవలు అందిస్తే తప్పకుండా ప్రతి ఒక్క పోలీస్ లక్షల మందికి రోల్ మోడల్ గా తయారవుతారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కష్టాన్ని నమ్ముకున్న వారికి ఫలితం ఎలా ఉంటుందో మీకు ఇదివరకే తెలిసిందని అనుకుంటున్నాను. ఉద్యోగ బాధ్యతలు కష్టంగా భావించకుండా ఇష్టంగా భావించినట్లయితే పోలీస్ వ్యవస్థలో ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను.



పోలీస్ వ్యవస్థలో బాధ్యతగా ఉంటూ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళకి గాని వ్యక్తిగత అంశాల్లో గాని పక్షపాతాన్ని చూపించకుండా ప్రజల్లో మనం ఒకరిగా ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తుంటే వృత్తి ధర్మానికి న్యాయం చేసిన వారు అవుతారని భావిస్తున్నాను. మనం రోల్ మోడల్ గా ఉండాలి అన్నా... ప్రజలు చట్టాలను సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ పాటించాలన్నా... ముందు మనం చట్టాల్ని పాటించాలి. మనం మిగతా వారందరికీ కూడా ఆదర్శప్రాయంగా ఉండాలి అప్పుడే ఈ పోలీసు వ్యవస్థ మరియు లా ఎన్ఫోర్స్మెంట్ లో ప్రజల యొక్క భాగస్వామ్యాన్ని ప్రజల యొక్క అనుమతిని వారి యొక్క అంగీకారాన్ని వారి అప్రూవల్ ని 100% మనం ఫుల్ ఫిల్ చేసిన వారవుతాం.. ప్రజల రక్షణకి పోలీసు వ్యవస్థ ఎంతల కృషి చేస్తుందో అలాంటి వ్యవస్థలో మనం ఉన్నాం కాబట్టి నియమ నిబద్ధతతో పనిచేస్తూ సేవలందిస్తే తప్పకుండా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకి పూర్తి నమ్మకం కలిగించిన వారమవుతామని నా వ్యక్తిగత అభిప్రాయం. ప్రజల సంరక్షణ వారికి న్యాయం అందించడంలో పోలీసు వారి పాత్ర ఎంత కీలకమో.. పోలీసులకి సైతం పోలీస్ యంత్రాంగం ప్రతి ఒక్క అంశాన్ని దృష్టిలో ఉంచుకొని మన పోలీసు కుటుంబాలకు సైతం వెన్నుదన్నుగా నిలిచేలా ప్రోత్సాహం అందించడంతోపాటు పోలీసుల సంక్షేమ నిధి ద్వారా కానివ్వచ్చు పోలీసు యంత్రాంగం తరపున కానీ వచ్చు మన రక్షణ కూడా అంతే అవసరమని భావించి తోడు ఉంటుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాన్నారు. చివరగా చట్టాలపై అవగాహనతో పాటు ఈ వ్యవస్థలో చుట్టాలు ఎవరు లేరు అనే భావనతో ఉంటూ ప్రతి ఒక్క సామాన్య ప్రజలకి న్యాయం కోసం పనిచేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను... ఇన్ని రోజులపాటు శిక్షణ పొంది ప్రజల్లోకి వెళ్లిన మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. మళ్లీ మళ్లీ చెబుతున్న అంశం ఒక్కటే “నిర్మల్ పోలీస్.. మీ పోలీస్” అని ఎందుకు అంటున్నామో తెలుసుకొని విధులు నిర్వర్తిస్తే అంతకు మించిన మరో గొప్ప విషయం లేదని మరో మారు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఉన్నతాధికారిగా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అన్నారు. ఈ సెట్ కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పి ఉపేందర్ రెడ్డి, ఏ ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, అందరూ ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఐటీ, డి.సీ.ఆర్.బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్ అందించిన దుర్గ భవాని ఫౌండేషన్



నూతనకల్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక ) నూతనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాళ్ల సింగారం గ్రామానికి చెందిన దుర్గ భవాని ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు జూలూరు వెంకటేష్ 25 వేల రూపాయల విలువగల మెటీరియల్ విద్యార్థులకు అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీత, మండల విద్యాధికారి రాముల నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షులు ఇరుగు సోమయ్య,చైర్మన్ వినోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు నాగరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠ శాలలో కలెక్టర్ ప్రవేశపెట్టిన జాలి పోనిక్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నాము ఇది విద్యార్థులకు ఆంగ్ల భాష అభివృద్ధికి దోహదపడుతుంది.ఈ మెటీరి యల్ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు

## అంతర్జాతీయా దివ్యంగుల దీనోత్సవం 23-12-2024 ములుగు మహిళ,శిశు వ్యాంగులమరియు వయోవృద్ధులు పాల్గొనాలి,జిల్లాసంక్షేమఅధికారి, కె. శిరీష

తెలంగాణ పత్రిక దిశంబర్ 21,(ములుగు జిల్లా ప్రతినిధి )అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని 23 -12-2024 ఉదయం 11:00 గంటలకు ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్, ములు గు నందు జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించబడుతుంది.కావున ములుగు లోని దివ్యంగులు అందరూ ఈ కార్యక్రమనికి పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె . శిరీష తెలిపారు,

## సెయింట్ జోన్స్ హై స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## విద్యార్థులకు విద్య తో పాటు ఆటపాటలు కూడా అంతే ముఖ్యం





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక) సెయింట్ జోన్స్ స్కూల్ లో ముందస్తు మేరి క్రిస్మస్ పండుగను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు క్రిస్మస్ పండగ పురస్కరించుకొని సాంప్రదాయ నృత్యాలతో పాఠశాలలో ఉపాధ్యాయులను మరియు తోటి విద్యార్థులను ఆలరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలలో ఆటపాటలలో రాణించేలా ప్రోత్సహించాలని అలా చేసినప్పుడే విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని చదువులలో రాణించగలరని మానసికంగా ఒత్తిడికి గురికాకుండా ఉండగలరని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు సెలవు రోజులలో ఎంపీ పరిసరాలలో ఉంటూ తల్లిదండ్రులు సూచించిన విధంగా మెలగాలని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అలాంటప్పుడే మీ ఏకాగ్రత చదువులపై ప్రభావం చూపుతోందని విద్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫాథర్ శ్రావణ్ కుమార్ రెడ్డి.ఫాథర్ వినయ్ కుమార్ రెడ్డి.విద్యార్థిని విద్యార్థులు.ఉపాధ్యాయుని ఉపాధ్యయులు పల్గొనడకరిగింది.

## మానవుని సాంకేతిక అభివృద్ధికి గణితం తోడ్పాటు

### - జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



కొండపాక, డిసెంబర్ 21.(తెలంగాణ పత్రిక):గణితములో జ్ఞానాన్ని సంపాదించడం ద్వారా మనిషి సాంకేతిక అభివృద్ధి మరింత మెరుగవుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన గణితమేళాను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణితంలో నైపుణ్యం సాధించడం ద్వారా మిగతా పాఠ్యాంశాలు సులభతనంగా అవగాహన చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. గణితం పై పట్టు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో సాంకేతిక అంశాలను సులభంగా నేర్చుకోగలుగుతారని తెలిపారు. గణిత మేళాలో విద్యార్థులు త్రికోణమితి, సాంఖిక శాస్త్రము, సంఖ్యా రేఖా చిత్రం వృత్తాలు, 3డి చిత్రాలు, మొదలగు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలను రూపొందించిన విద్యార్థులను డీఈఓ శ్రీనివాసరెడ్డి అభినందించారు. విద్యార్థులకు మెంటర్ గా వ్యవహరించిన గణిత ఉపాధ్యాయులు చిట్యాల విజయేందర్ రెడ్డికి ప్రశంసలు అందజేశారు. ఇది ఇలా ఉండగా విద్యార్థులందరికీ గణిత ఉపాధ్యాయుడు చిట్యాల విజయేందర్ రెడ్డి జామెట్రీ బాక్సులను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ పెద్ది విట్టల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు మమత, మాజీ ఎంపిటిసి యాదగిరి, ఉపాధ్యాయ బృందం పట్నం భూపాల్, దేవయ్య, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేసిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు..



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 20మండలం కేంద్రంలోనిఫిర్యాది అయిన కొర్రి రమేష్, తండ్రి ఆశయ్య, వయస్సు 48 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, అనునతడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా ఫిర్యాదికి మరియు అతని కులానికి చెందిన కొత్త అరుణ్ తండ్రి రాజం కు మధ్య భూమి విషయంలో గొడవలు జరుగుతున్నవని ఇట్టి విషయం కొత్త అరుణ్ వారి కుల పెద్ద మనుషులకు ఫిర్యాదు చేయగా వారు ఫిర్యాదిని,ఫిర్యాదు కుటుంబాన్ని పిలిచి పంచాయతీ చేయగా అతనికి న్యాయం చేసే విధంగా చేయలేదని దీంతో ఫిర్యాది వారు చెప్పినట్లు వినలేదు. అప్పటినుండి ఫిర్యాదుని కుల బహిష్కరణ చేసి ఎవరు మాట్లాడలేదు. ఇట్టి క్రమంలో తేదీ 20 12 2024 రోజున సాయంత్రం నాలుగు గంటలకు మాల సంఘం వద్ద చిట్టి నడుస్తుండగా ఫిర్యాది డబ్బులు కట్టడానికి వెళ్ళగా అక్కడే ఉన్న వారి కులస్తులైన గడ్డం జితేందర్, బుర్క ధర్మేందర్,లింగాల సందీప్, కొప్పరి రమేష్, లింగాల దాసు, రేసు శంకర్, మంగురపు అశోకు లు కలిసి పిర్యాదుని డబ్బులు కట్టవదని కుల బహిష్కరణ చేసినామని డబ్బులు తీసుకోమని చెప్పినారని ఫిర్యాది ధరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనదని ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపినారు

## ముగిసిన సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):స్థానిక ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో 21- 12- 2024 శనివారం రోజున సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని నెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రంజిత్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో బాలికల విభాగంలో, బాలురు విభాగంలో సు మారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం తొగుట మండలం, తృతీయ స్థానం దుబ్బాక, నాలుగవ స్థానం మిడిదొడ్డి. బాలుర విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం రాయపోల్ మండలం, తృతీయ స్థానం గజ్వేల్ అర్బన్, నాలుగవ స్థానం సిద్దిపేట రూరల్ విజేతలుగా నిలిచాయ. ఈ కార్యక్రమానికి గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, స్థానిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయరేఖ, ఎస్జిఎఫ్ మండల సెక్రెటరీ భవాని, పిడిలు శ్రీకాంత్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రశాంత్, కనకయ్య, నరేష్, భాను కుమార్ వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం ములుగు ములుగు మండలం బైలంపూర్ గ్రామానికి చెందిన దర్శనం సంపత్ (42) గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై మృతుని భార్య సరస్వతి ములుగు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ వెల్లడించారు. గత ఆరు సంవత్సరాల నుండి ఫిర్యాది భర్త అయిన దర్శనం సంపత్ మూర్ఛ వ్యాధితో బాధ పడుతున్నాడని, కరీంనగర్ ఆస్పత్రిలో చూపించిన గాని అతనికి ఆరోగ్యం కుదుటపడలేదని గత కొద్ది రోజులుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ అప్పుడప్పుడు మూర్ఛ వ్యాధితో కింద పడుతుండేవాడని తెలిపారు. గత కొద్ది రోజుల నుండి ఆస్పత్రిలో చూపించుకున్న మూర్ఛ వ్యాధి తగ్గలేదని ఇంట్లో వారికి చెబుతూ బాధపడుతుండేవాడని తెలిపారు. తేదీ 20. 12. 20 24 న ఉదయం 9 గంటలకు సరస్వతి రోజు మాదిరిగా కూలీ పనికి వెళ్ళిందని, ఆ సమయంలో ఆమె భర్త ఒక్కడే ఇంట్లో ఉన్నాడని, తిరిగి సాయంత్రం ఏడున్నర గంటలకు దర్శనం సరస్వతి ఇంటికి వచ్చి చూడగా ఇంటి డోర్ లోపటి నుండి గడియ పెట్టి ఉన్నదని వెంటనే చుట్టుపక్కల వారిని పిలిచి వారి సహాయంతో బలవంతంగా డోర్ తెరువగా ఇంట్లో తన భర్త సంపత్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని పిర్యాదులో ఆమె పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. అయితే సంపత్ గత కొద్ది కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఎన్ని ఆస్పత్రిలో చూపించిన తగ్గడం లేదని తీవ్ర మనస్థాపానికిగురై ఉరివేసుకొని చనిపోయాదని, వీరికి ఇద్దరు కొడుకులు, రామ్ చరణ్ (16), రంజిత్ (13), ఒక కూతురు అక్షయ (12) సంవత్సరాల సంతానం కలరని దర్శనం సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి పరిశోధన ప్రారంభించినట్లు ములుగు ఎస్సై సిహెచ్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మామ అల్లుళ్ల దుర్మరణం

## మల్లన్న సాగర్ లో మునిగి అనంత లోకాలకు

### - తిప్పారం సరిహద్దులో ఘటన- భౌతిక కాయాలను బయటకు తీయించిన కుకునూరుపల్లి పోలీసులు- ఒకే కుటుంబానికి చెందిన రెండు గ్రామాలలో విషాదం





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):చేపల వేటకు వెళ్లిన మామ అల్లుండ్లైన ఇద్దరూ మత్స్యకారులు నీట మునిగి తిరిగి రాని లోకాలకు వెళ్లిన హృదయ విదారక ఘటన కూకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పారం గ్రామ శివారులో మల్లన్న సాగర్ కట్ట వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహడ్ కు చెందిన అల్లుడు వరుసైన గుడేటి శివకుమార్ (28), తనకు మామ వరసైన గజ్వేల్ మండలం ఎలుకంటి గ్రామానికి చెందిన గద్దమైన కిష్టయ్య (55)తో కలిసి శుక్రవారం మధ్యాహ్నం చేపల వేటకని ఇంట్లో చెప్పి బయలుదేరారు. రాత్రి పొద్దుపోయే వరకు ఎదురుచూసినప్పటికి ఇద్దరూ ఎవరు ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. శనివారము ఉదయం మల్లన్న సాగర్ కట్టపై తిప్పారం శివారులో వెతుకుతుండగా, వారు తీసుకువెళ్లినటువంటి ద్విచక్ర వాహనం, వారి దుస్తులు, చెప్పులు అగుపించాయి. వెంటనే స్థానికులకు, కుకునూరుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన స్పందించిన స్థానిక ఎస్సై శ్రీనివాస్ పోలీస్ బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుల బంధువుల సహాయంతో గజ ఈతగాళ్ళతో మల్లన్న సాగర్ లో వెతికించగా ఇద్దరి శవాలు తారసపడ్డాయి. వెంటనే భౌతిక కాయాలను కట్టమీదికి చేర్చి శవపంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ప్రాంగణం బంధువుల రోదనలతో హృదయ విదారకంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో వారి స్వస్థలాలలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరిపారు ....ఈ కార్యక్రమంలో పరంకుశ రాజా గుడిమెట్ల రమేష్, చేపూరి బాస్కర్, మరకట్ల లాలు, వీరబోయిన నాగేశ్వరావు, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, జమలయ్య, వి చెన్నారావు, చల్లరంబాబి, షేక్ మస్తాన్, మందపాటి అయ్యప్ప రెడ్డి, లకవత్ కృష్ణ, శివాజీ, శివ, శ్రీను, నరసింహారావు, ప్రసాద్, భనవత్ భీముడు, అన్నపురెడ్డిపల్లి మండల జగన్ అన్న అభిమానులు మరియు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):–ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన టి జి ఎస్ ఆర్ టి సి ప్రైవేట్ బస్సు జాపాల్ 43 సర్వీస్ నెంబర్ గల బస్సును ఇంతకు ముందు ఉన్న పాత సమయాలలో యధావిధిగా నడపాలని జాపాల గ్రామ ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్ డిపో మేనేజర్ కి అందజేశారు. ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ వెంకట నర్సప్ప త్వరలోనే పాత సమయాలలోని ప్రజా అవసరాలకు అనుగుణంగా 43 సర్వీస్ నెంబర్ గల ఆర్టీసీ బస్సును నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో జాపాల మాజీ ఉపసర్పంచ్ నర్ల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

## - కాలం చెల్లిన నకిలీ సర్టిఫికెట్ తో ప్రభుత్వ రాయితీలు...?

# పైగా బదిలీలు ప్రమోషన్లు....?

- ఖమ్మం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఓ అవినీతి అధికారి...?
- వివరాలు అడిగితే... విలేకరులపై ఒంటి కాలు పై లేచిన ఓ అవినీతి డాక్టర్...?
- ఆరోపణలు నిజం కాదు... 2014 తర్వాత సీఎం కేసీఆర్ అంటూ రాయండి చూద్దాం... రాసుకొండి.. ఏం రాసుకుంటారు...?
- సూర్యాపేట వివరాలు గోప్యమట... కేవలం ఖమ్మం జిల్లా సమాచారం మాత్రమే అడగాలట...?
- విలేకరుల ఎడిటర్లు, సీఈవోల ఫోన్ నెంబర్లు అడ్రస్ ఇస్తే చూసుకుంటాడట...?
- ఖమ్మం కలెక్టరేట్లోని డిఎంహెచ్వో కార్యాలయంలో వీరంగం వేసిన ఓ అవినీతి డాక్టర్...?
- ఛాంబర్ లోని ఉద్యోగులను రెచ్చగొట్టి ఉసిగొల్పే ప్రయత్నం...?
- సూర్యాపేటలో కలెక్టర్కు సైతం ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త..?



GOVERNMENT OF ANDHRA PRADESH
Handicapped Welfare Department
MEDICAL CERTIFICATE FOR ORTHOPAEDICALLY HANDICAPPED CANDIDATE
Issued G.O. Ms. No. 109 WDCW Dept. dated : 15-6-1992

Certified that I Dr. I. KAMESHWAR
Registration No. 37032 have this 18 day of APRIL 2013 examined the candidate whose particulars are given below :

1. Name of the Candidate : DR PENDEM VENKAT RAMANA
2. Father's Name : PENDEM PANDU
3. R/o. : THUNGATHURTHY
4. Mandal : THUNGATHURTHY
5. Dist. : NALGONDA
6. Sex : MALE
7. Approximate Age :
8. Identification Marks : 1. A.B.M on right index finger 2. A.B.M on tip of nose.
9. a) Name of Disability (Tick relevant from following list) Post Polio Paralysis Hemipegia Quadraplegia Malunitie fracture nerve paralysis uppe extremity Lowe Extremity Limp painful shortening deformity congentall acqired above kneehip Hemipelvecte myayemes chesarts wri fingers below elbow above elbow shoulders fore quarter, unilateral bilateral.
b) Extent of Disability (Estimate in percentage) (MC Bride Scasle) :
On Anatomic Functional (Parents) Assesment Examiner's Assesment :
Economical basis mention as percentate :
c) Use of applicent (Tick relevant from following list) Caliperoruth above knee below knee prosthesiscance Unilateral bilateral above elbow below elbow Hemi pelvectomy shoulder disarticulation :
d) Any operation done or indicated (Photograph attested) :
e) To show the nature of Disability and any applicanace is used

25% (Family 9.7m)

DR. I. KAMESHWAR
MS (Ortho)
CIVIL SURGEON SPECIALIST (ORTHO)
Reg. No. 37032
Dist. Hospital, Nalgonda.

Signature of the Candidate

Dr. K. SURESH KUMAR
MS (GS)
Chairman

Signature of the Orthopaedic Surgeon

6/7

ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 21: ఖమ్మం జిల్లాలో పవిత్రమైన ఉద్యోగ ధర్మం నిర్వహించే ఓ ప్రభుత్వ డాక్టర్ వ్యవహరించిన తీరు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. కేవలం 25% అంగవైకల్యం ఉన్నట్లుగా సర్టిఫికెట్ సృష్టించి ఆ సర్టిఫికెట్ను రాజమార్గంగా ఎంచుకొని ప్రమోషన్లు రాయితీలు, బదిలీలు లాంటి వ్యవహారాలలో ఉపయోగించుకొని లబ్ధి పొందిన వైనంపై అనేక ఫిర్యాదులు విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు వైద్యుడు సూర్యాపేట జిల్లాలో డిప్యూటీ సివిల్ సర్జన్ గా వ్యవహరించే సమయంలో 25% అంగవైకల్యం కలిగిన మ్యానువల్ సర్టిఫికెట్తో లబ్ధి పొందుతున్నట్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు డాక్టర్ ఈ ధృవీకరణను అడ్డం పెట్టుకొని ప్రమోషన్లు బదిలీలు రాయితీలు పొందినట్లు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. మాన్యువల్ ధృవీకరణలో 25% వైకల్యం కలిగినట్లుగా సర్టిఫికెట్ను పొంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ రాయితీలు ఇతర లబ్ధిని పొందినట్లు ఓ సామాజిక కార్యకర్త జూన్ 10 2024లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యము ఉన్నదని తెలుస్తోంది. సదరు అవినీతి డాక్టర్ 2013 నుండి 2022 డిసెంబర్ వరకు 2000 రూపాయల అలవెన్స్ లు ఐటి రాయితీలు బదిలీలు పదోన్నతులు పొందుతున్నట్లు సూర్యాపేట జిల్లా సామాజిక కార్యకర్త సమగ్ర వివరాలతో కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. మాన్యువల్ సర్టిఫికెట్స్ వికలాంగుల వయోవృద్ధుల శాఖ జీవో ఎమ్ ఎస్ నెంబర్31 అనుసరించి డిసెంబర్ 1 2009న మ్యానువల్ సర్టిఫికెట్లు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కొత్తగా 2010 నుండి సదరం సర్టిఫికెట్లు పొంది 40% పైగా వైకల్యం ఉన్న వారికి మాత్రమే వర్తించే రాయితీలు పొందుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైగా 2013 సంవత్సరంలో పొందిన మ్యానువల్ సర్టిఫికెట్ను అడ్డం పెట్టుకొని తనకున్న అధికార బలంతో దర్జాగా రాయితీలు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఆ డాక్టర్ కు ఎటువంటి వైకల్యం లేనట్లు కొందరు ఆరోపిస్తున్నారు.– కాగా సదరు వైద్యుడు రిజిస్ట్రేషన్ నెంబర్ 37032 ప్రకారం ఏప్రియల్ 18 2013 సంవత్సరంలో 372 నెంబర్ ప్రకారం అక్రమంగా అడ్డగోలుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అంగవైకల్యం సర్టిఫికెట్ పొందినట్లు సమాచారం అందింది.

ది2014 తర్వాత సీఎం కేసీఆర్ ఇప్పుడు సీఎం కేసీఆర్ అని రాస్తావా..? ఏం రాసుకుంటావో రాసుకో..? చూసుకుంటా...?

అంటూ బ్లాక్మెయిల్ కు దిగిన ఆ డాక్టర్....? కాగా ఆ సర్టిఫికెట్ తో ప్రభుత్వ రాయితీలు ప్రమోషన్లు తోపాటు ఐటీ రాయితీలు పొందుతున్న ఆ వైద్యుడు ను వివరణ కోరేందుకు తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం కలెక్టరేట్లోని డిఎంహెచ్వో ఛాంబర్ లో విధులు నిర్వహిస్తున్న సదరు డాక్టర్ వద్దకు వెళ్లి అనుమతి తీసుకొని వివరణ అడుగుతుండగా సదరు డాక్టర్ ఆవేశంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అని రాస్తారా? ఆరోపణలు కాదు రుజువులు కావాలని అని తనతో అంటున్నా డాక్టరు ఆధారాలు ఉన్నాయి.? 25 శాతం వైకల్యం ఉన్నమాట వాస్తవం కాదా? రాయితీలు పొందటం లేదా? అంటూ ప్రశ్నించేసరికి సదరు డాక్టర్ ఒంటి కాలు పై లేచి మీ పత్రిక ఏది మీ ఎడిటర్ సీఈఓ ఎవరు? పేరు చెప్పండి నెంబర్లు ఇవ్వండి ?నేను చూసుకుంటాను? ఏం రాసుకుంటారో రాసుకోండి? కాగా మళ్లీ కలగజేసుకున్న ప్రతినిధి సూర్యాపేటలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు వ్యవహారం ప్రస్తావించగా మరింత కోపంతో ఊగిపోతూ సూర్యాపేట జిల్లా వివరాలు మీకు అవసరం లేదు.? సుమారు 5 నెలల క్రితం ఇక్కడికి వచ్చాను ఇక్కడ విషయాలు మాత్రమే అడగండి అసలు నేను చెప్పను ఏమి రాసుకుంటారో.. రాసుకోండి... చూసుకుంటాను అంటూ "వీరంగం" వేశారు. పైగా తన చాంబర్లోని ఉద్యోగులను సిబ్బందిని ఉసి గొల్పే చర్యలకు దిగటం విశేషం. కాగా సదరు డాక్టర్ వ్యవహరిస్తున్న వ్యవహారాన్ని తెలంగాణ పత్రిక ప్రతినిధి దృశ్యాలను రికార్డ్ చేశారు. కాగా ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిని వివరణ కోరగా వికలాంగుల సర్టిఫికెట్ తో రాయితీలు ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు పొందలేదని సర్టిఫికెట్ వ్యవహారం తన దృష్టికి రాలేదని ఆమె చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈ విషయం సంచలనంగా మారింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి అక్రమ మార్గంలో అడ్డగోలుగా నకిలీ ధృవీకరణలు పొంది చలామణి అవుతున్న సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రతి పండుగను ప్రజలందరు సమిష్టిగా జరుపుకోవడం సంతోషకరం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):–జిల్లాలో ప్రతి పండుగను ప్రజలందరు కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల హరిత ఫంక్షన్ హాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మంచిర్యాల మండల తహశీల్దార్ రఫతుల్లాతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కుల, మత బేధాలు లేకుండా ప్రతి పండుగను అందరు కలిసి వేడుకగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, దసరా, దీపావళి, సంక్రాంతి, మొహర్రం, రంజాన్, క్రిస్మస్ వంటి ప్రతి పండుగకు ప్రజలు ఆనందంగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అందరినీ సమానంగా చూస్తుందని, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు కూడా పండుగను జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమాజంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలందరు కలిసి పండుగలు జరుపుకోవడం మంచి విషయమని అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో ఇష్ట రాజ్యాంగ

# నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### - చందానగర్ ఇంద్రానగర్ లో ఆర్ పి అనిత అత్యుత్సాహం - లిస్ట్ లో ఉన్న సీరియల్ ప్రకారం వెళ్లకుండా ఇష్ట ప్రకారం సర్వే చేస్తున్న సీ ఓ లక్ష్మీ,ఆర్ పి అనిత



రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఇందిరమ్మ ఇళ్ల సర్వే విషయం లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ లోటుపాట్లు జరగకుండా సర్వే అధికారుల రికమండేషన్ ఆప్షన్ కూడా తీసివేసి సమగ్ర సర్వే చేసి అసలైన లబ్ధి దారులను ఎంపిక చెసి వారికి అందేలా చెయ్యాలనే సంకల్పంతో ముందుకు వెళు_న్నదని ఆలస్యం అయినా కూడా అసలైన లబ్దిదారులకు ఇళ్లు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్న మంత్రి పోంగులేటి సర్వే విషయం లో ఏ మాత్రం ప్రజలకి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించిన తప్పు చేసే అధికారులపై కఠిన చర్యలుంటాయని అన్నారు అయితే శేరిలింగంపల్లి లో అందుకు విరుద్ధంగానే సర్వే నిర్వహిస్తున్న. చందానగర్ సర్కిల్ 21 సీ ఓ అధికారినీ లక్ష్మి.ఆర్ పి అనిత .వాస్తవానికి సర్వే అధికారులు సర్వే చెయ్యడానికి ఏరియ ప్రకారంగా వారికి కేటాయించిన లిస్టుల్లోనీ సీరియల్ ప్రకారం వెళ్లాల్సి ఉంటుంది కానీ శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ ఇందిరానగర్ లో ఆర్ పి అనిత తన ఇష్టానుసారంగా సీ ఓ. అధికారిని లక్ష్మీనీ తనకు అనుకూలంగా ఉన్నవారి వద్దకు ముందుగా తీసుకెళ్లి. ఆప్ లో ఎంట్రీ చేస్తూ మిగతా ప్రజలకి ఇబ్బంది కలిగేలా సర్వే నిర్వహిస్తుందని పని తొందరగా అవ్వాలనే ఉద్దేశంతో ఆమెకు అనుకూలంగా ఉన్నవారికే ముందు సర్వే రికార్డు అప్ లో నమోదు చేయిస్తుండడం తో ఇదేమని ప్రశించేవారినీ మీ సీరియల్ ఇంకా రాలేదు మీ నంబర్ వచ్చినప్పుడు మీ ఇంటికి వస్తాం మీరువెళ్లి మీ ఇళ్ల కాడా ఉండండి ఇక్కడుంటే నేను మీ రికార్డ్ ఎంటర్ చెయ్యను అని దురుసుగా సమాధానం చెపుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అయితే ఈ విషయం పై చార్మినార్ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి. సర్వే నిర్వహిస్తున్న సీ ఓ అధికారిణి లక్ష్మిని వివరణ కోరగా సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తుంది మీరు సర్వే చేసే విధానం ఇదేనా అని అడిగితే ఈ ఇందిరానగర్ లో ఇంటి నంబర్లు నాకు తెలియవు అనిత ఉంటేనే నేను సర్వే నిర్వహిస్తాను అని అంటుంది విషయం అదికాదు మీరు సర్వే చేసే విధానం మీకిచ్చిన లిస్టుల్లోనీ సీరియల్ ప్రకారం ఇళ్లవద్దకు వెళ్లి చేస్తారా లేక మీ ఇష్టం ఉన్నట్లు మీ వద్దకే పిలిపించుకొని చేస్తారా అని అడిగితే సరైన సమాదానం చెప్పకుండా మేము సిరియాల్ ప్రకారం వస్తాములే అని దురుసుగా సమధానం చెబుతూ సి ఓ లక్ష్మి . ఆర్ పీ అనిత అక్కడనుండి వెళ్లిపోవటం జరిగింది

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్నికి పాలాభిషేకం

### - అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక:ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో కలిసి టేక్మాల్ మండల కేంద్రములో బస్టాండ్ ఆవరణలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్నికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తంచేశారు. ఓవైపు ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటుంటే అంతటి మహా మేధావిని నిండు పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను అవమానించడం చూస్తే కేంద్రమంత్రి అవగాహన రాహిత్యంగా మాట్లాడారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ.. నవ భారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్ షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని వారు పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్‌గా బీజేపీ పార్టీయో అన్నారు. పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా , భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారతదేశ ప్రజలను అవమానించడమేనని. కేంద్ర హెూం మంత్రి మాటల్లో అహంకార పూరిత నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగం ధ్వనిస్తుందన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా వెంటనే భేషరతుగా డాక్టర్ అంబేద్కర్ కు యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షా కొనసాగే అర్హత కోల్పోయారని. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకొని వెంటనే మంత్రి పదవి నుంచి ఆయనను బర్తరపు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు, పాపయ్య, నాయికోటీ భాస్కర్ , చింతా రవి,యంపి సలీం, గోవింద చారి, అవినాష్ కుమార్ సాయిబాబా, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, యువజన సంఘం నాయకులు దుర్గష్ అనిల్ నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారులు సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



చెన్నూర్/డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక):మందమర్రి మండలంలోనీ అందుగులపేట,మందమర్రి,వెంకటాపూర్, తిమ్మాపూర్ రెవిన్యూ గ్రామాలకు చెందిన 28 మంది రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ 2024–25 సంవత్సరానికి యాసంగి పంట కాలానికి అనువైన జె.జీ.ఎల్ 24423(జగిత్యాల రైస్ 1) అను వరి రకాన్ని యాభై శాతం సబ్సిడీపై అందుగులపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారులు చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ,

ఈ జె.జీ.ఎల్ 24423(జగిత్యాల రైస్ 1) రకం ధృవీకృత వరి విత్తనం 125 రోజుల పంట కాలాన్ని కలిగి ఉండి సుడిదోమ,ఉల్లికోడు వంటి రోగాలను తట్టుకుంటుంది.

అని అదే విధంగా పడి పోయే గుణం లేకుండా వుండి ఒక ఎకరానికి దాదాపు 30 క్వింటాలు దిగుబడినిస్తుందని తెలిపారు. తదనంతరం వరి కొయ్యకాళ్లు కాల్చడం వలన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు ఏనుగు హనుమంత రెడ్డి,దుర్గం శ్రీను,ఆశిరెడ్డి,రాజేష్,శంకర్,తిరుపతి, జక్కుల ఆగయ్య, దక్షిణామూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-సిఎం కప్ -2024 పోటీలు జిల్లా స్థాయిలో ముగిసినందున ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానంలో నిలువాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సిఎం కప్-2024 పోటీలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో చేపట్టిన జిల్లా స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్పర్సన్ కొట్నాక తిరుపతి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు, ఎస్సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ -2024 పోటీలలో జిల్లాలో గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. సిఎం కప్-2024లో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ స్థాయి, 10 నుండి 12వ తేదీ వరకు మండల, మున్సిపల్ స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ క్రీడా అంశాలకు సంబంధించి కార్యచరణ ప్రకారం పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, ఎంజెపి, మోడల్, కస్తూరిభా గాంధీ విద్యాలయాలలోని ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో పోటీల విజయవంతం చేయడంలో జిల్లా అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో శిక్షకులతో కలిపి దాదాపు 450 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఒలంపిక్స్ లో పాల్గొనేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో సాగాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ధృవపత్రాలు అందజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జూమ్ వీడియో కాల్ ద్వారా క్రీడాకారులు, శిక్షకులు, ప్రజలతో మాట్లాడుతూ, జిల్లాలో క్రీడా రంగ అభివృద్ధికి అధికార యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని, ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్చడం, ఇతర క్రీడాభివృద్ధి చర్యలకు ఎంపి నిధుల నుండి సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వం గ్రామ స్థాయి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సిఎం కప్ – 2024 పోటీలు నిర్వహిస్తుందని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ సంఘం కార్యదర్శి రఘునాథరెడ్డి, కోశాధికారి కనపర్తి రమేష్, సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కాస్ ఎస్ఎస్కే క్రికెట్ క్లబ్ సేవలు అభినందనీయం

## - సరస్వతి విద్యానిలయం కరస్పాండెంట్ యానాల వెంకటరెడ్డి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక ): జిల్లా కేంద్రంలో సరస్వతి విద్యా నిలయంలో ఏర్పాటుచేసిన ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సరస్వతి విద్యా నిలయం కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత పెడమార్గంలో వెళ్లకుండా, యాంటీ సోషల్ మెంట్ గా తయారు కాకుండా,చెడు వ్యసనాలకు డ్రగ్స్ మాధక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వారి ధ్యాస ఆటలువైపు మళ్లిస్తూ సన్మార్గం వైపు నడిపించాలని వారు అన్నారు.సరస్వతీ విద్యా నిలయం పునస్ ప్రారంభిస్తున్నామని తెలియజేస్తూ పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యని అందిస్తామని అన్నారు.ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఈ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు కులమత బేధాల తారతమ్యం లేకుండా క్రికెట్,స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ నేర్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి నిరుపేద విద్యార్థి ఉపయోగించుకోవాలని తెలిపారు. క్లబ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై పచ్చదనాన్ని ముందు భవిష్యత్ తరాలకు అందిస్తామని వారు ప్రతిజ్ఞ చేయటం అభినందనీయమని అన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. దండ మురళిదర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ షఫీ ఉల్లా, ఆర్కాస్ ఎస్ ఎస్ కె ప్రెసిడెంట్ కొల్లు బాల కృష్ణ, ఆర్కాస్ ఎస్ ఎస్ కె వైస్ ప్రెసిడెంట్ కొణతం రాజేష్, ఆర్కాస్ ఎస్ ఎస్ కె జర్నల్ సెక్రెటరీ తాడోజు వెంకటరమణ, వెంకటేష్,శ్యాంప్రసాద్, సాయి,అలీ, శ్రీకాంత్,మల్లి,ప్రవీణ్, శీను, రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులు తల్లిదండ్రులు

## ప్రభుత్వ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి లావణ్య





కొడిమ్యాల డిసెంబర్ 21.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ బి లావణ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆహారోత్సవమ్ లో బాగంగా తల్లిదండ్రులు విద్యార్థులు పుష్టికరమైన ఆహార పదార్థాలను తీసుకురావడం జరిగింది.విద్యార్థులు ప్రదర్శించిన ఈ పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శనలో ఒక్కొక్క రకమైన ఆహార పదార్థం లోని పోషక విలువల గురించి విద్యార్థులు వివరించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత,భాగ్య లక్ష్మి,పద్మప్రియ, రోహిణి,వెంకటరమణ,మల్లేశం,విజయ్ కుమార్,మహేందర్, అంజలి,సౌజన్య, అలేఖ్య, సత్యానందం. స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కమిటీని సత్కరించిన

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 21:మండలంలోనిరాచర్ల గొల్లపల్లి గ్రామంలోగౌడసంఘ నూతన కమిటీ ఏర్పాటు కాగా కమిటీ అధ్యక్షులు కొండస్వామి గౌడ్,ఉపాధ్యక్షుడు,కొండ పెద్దనర్సగౌడ్, ప్రధాన కార్యదర్శి పందిల్లరవికాంత్ గౌడ్,కోశాధికారి ఆకుల నాగభూషణం గౌడ్, సలహాదారులు,పాముల లక్ష్మణ్ గౌడ్, పందిల్లగణపతిగౌడ్,తీగల దశరథంగౌడ్, కొండ చిన్న నరసయ్య గౌడ్, తీగల చిన్న అంజాగౌడ్ లను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధి చేసే క్రమంలో నూతన కమిటీకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని తెలిపారు.గౌడ సంఘ సభ్యులు తీగల ప్రకాష్ గౌడ్,కొండ దాసుగౌడ్, పాముల నాగరాజుగౌడ్,కొండనారాయణ గౌడ్,ఆకుల రమేష్ గౌడ్, పందిల్లశ్రీనివాస్ గౌడ్,రంగు నాగరాజుగౌడ్,కొండ వంశిగౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల

# నిబంధనలు యధాతథం..!!




హైదరాబాద్-తెలంగాణ పత్రిక బ్యూరో -21:- ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది.పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసన సభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచా యతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందుకు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ..చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణం తో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

# నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్, బిట్స్ నిర్వహించాలి

## విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందికి ప్రశంశ , ప్రోత్సాహకాలు..



సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్., ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు .అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని,దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహ రించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రానైట్ తీసుకువెళుతున్న లారీ తృటిలో తప్పిన ప్రమాదం





కొడిమ్యాల డిసెంబర్ 21.(తెలంగాణ పత్రిక).కొడిమ్యాల మండలము చెప్యాల గ్రామము శివారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శనివారము తేది 21/12/2024 రోజున మధ్యానం 12.30 సమయం లో వేములవాడ వైపు నుండి కొండగట్టు వైపు వెళ్తున్న లారీ బి.నెంబరు ఏ పి 15 టీబీ 3456 అను గ్రానైట్ తో వెళ్తున్న వాహనమును నడుపుతున్న వినోద్ కుమార్ పటేల్ అను వ్యక్తి తన వాహనాన్ని అతివేగంగా, నిర్లక్షంగా , ఆజాగ్రతగా నడుపుతూ చెప్యాల గ్రామ శివారు లోని డబుల్ బెడ్ రూంనందు రోడ్డు పక్కన గల ట్రాన్స్ఫార్మర్ను డీ కొట్టగా విద్యుత్ రెండు ట్రాన్స్ఫార్మర్లు, ముడు విద్యుత్ స్థంభాలు విరిగినాయి, అందువలన సుమారు 07 లక్షల రూపాయలు నష్టం జరిగింది. ఈ ప్రమాదం పైనా మల్యాల .ఏఈ డి.రంగు మహేంధర్ కొడిమ్యాల పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా కొడిమ్యాలఎస్ ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ ఆదా అవుతుంది

## విద్యుత్ డిఈఈ విజయ్



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక) వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలోవ్యవసాయ భూముల్లో శనివారం విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ ఆధ్వర్యంలో పొలంబాట, విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించి. కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆటో మెటిక్ స్టార్టారు వాడడం వలన విద్యుత్ నియంత్రన పాడయ్యే ప్రమాదం ఉందని తెలియ చేశారు.విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన తీగలు వాడడం, ఇంట్లో, బావుల దగ్గర ఎర్థింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసీ పైప్స్ నీ వాడాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, రావుల మురళి మరియు రైతులు, విద్యుత్ శాఖ నుండి కేసముద్రం ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను, లైన్మెన్ ఆవుల శ్రీనివాస్, లైన్మన్ యశ్వంత్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్టాఫ్ నర్స్ పోస్టులు భర్తీ-అర్హులైన అభ్యర్థులు

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 21:నల్గొండ జిల్లా ,పీఏ పల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న (2) స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న పీఏ పల్లి మండలం లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.అలాగే అభ్యర్థులు జనరల్ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు ఇందుకు అర్హులని,పోస్టుల భర్తీ లో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,మండల ప్రత్యేక అధికారి ,ఆర్డిఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, ఎంపికైన అభ్యర్థులు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నెలకు 19500/- రూపాయల



వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని , పి ఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్వార్టర్స్ లోనే నివాసం ఉండాల్సి ఉంటుందని తెలిపారు. పై నిబంధనలకు కట్టుబడి పని చేసేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు పై 2 స్టాఫ్ నర్స్ పోస్టులకు ఈ నెల 31 లోగా పి ఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పర్యవేక్షించిన ఎలిగేడు ఎంపీడీవో - భాస్కర్ రావు



ఎలిగేడు, డిసెంబర్21, (తెలంగాణ పత్రిక)– ప్రజా పాలన ఇంటింటి సమాచారంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు అన్నారు. శనివారం రోజున ఎలిగేడు మండల్ బురహాన్ మియాపేట గ్రామంలో ఎంపీడీవో భాస్కరరావు కార్యదర్శి మహేష్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు సంతింటి కల నిజం చేయాలని ఉద్దేశంతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ప్రారంభించినారు అని అన్నారు.

## మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ





సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి గారి తండ్రి రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా... బాధిత కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, రుద్రంగి మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, సీనియర్ నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, అంబటి రాములు, దయ్యాల పెద్దులు, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, వేములవాడ పట్టణ కౌన్సిలర్ నిమ్మశేట్టి విజయ్ తదితరులు ఉన్నారు.

## జననేత వైఎస్ జగన్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 21మఠంపల్లి మండల కేంద్రంలో శుభోదయం యువజన సంఘం అధ్యక్షులు జయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలు వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి 52 వ జన్మ దిన కార్యక్రమాలు జరుపబడును. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి అబిమానులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మోడల్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల డిసెంబర్ 21. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ మరియు కళాశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్త ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బి లావణ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీనివాస రామానుజన్ మేధస్సును సమస్యలు పరిష్కరించడంలో వేగాన్ని విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థినిలు గణిత సమస్యలతో కూడిన రంగవల్లి లు వేయడం అందరిని అలరించింది. విద్యార్థులు గణిత సమస్యలు పరిష్కరములతో కూడిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.రామానుజన్ సంఖ్య 1729 ఆకృతిలో విద్యార్థులు కూర్చుని ఉండటం ఆకట్టుకున్నది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ లావణ్య ఉపాధ్యాయులు శరణ్య, ప్రమోద, నిషాని మహేందర్, రాజేశం, అనూప్ రెడ్డి , అంజలి విద్యార్థులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ

### - ఫైనాన్షియల్ హబ్ లాగా మారిన మిర్యాలగూడ-నేరాల కట్టడికి పకడ్బందీ చర్యలు- శిథిలావస్థలో ఉన్న పోలీస్ స్టేషన్ ను - మోడల్ పోలీస్ స్టేషన్ మారుస్తాం:ఐజి సత్యనారాయణ

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 21:మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఐజి వి.సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికిన నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అనంతరం ట్రైనింగ్ లో ఇచ్చిన సామాగ్రి పరిశీలించారు.వ్యవస్థీకృత నేరాల కట్టడికి వివిధ శాఖల సమన్వయంతో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ రూరల్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆయన మాట్లాడారు. గంజాయి సరఫరా, గాంబ్లింగ్, పీడీ ఎస్ బియ్యం, ఇసుక దందా ల పై ఉక్కు పాదం మోపుతున్నట్లు పేర్కొన్నారు. అక్రమ పిడిఎస్ దందాను పూర్తిగా అరికట్టేందుకు పలువురిపై పిడి యాక్ట్ నమోదు చేశామని, త్వరలోనే సూత్రధారుల భరతం పడతాం అని ఐజీ హెచ్చరించారు. అక్రమ దందాలకు సహకరించే పోలీస్ లపైన నిఘా ఉంటుందన్నారు. రూ. 500 రూపాయల ప్రభుత్వ బోనస్ కోసం దళారులు కొంతమంది మిల్లర్లు కుమ్మక్కయి ఇతర రాష్ట్రాల నుండి సన్న బియ్యం అక్రమ తరలిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు హెచ్చరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ నల్లగొండ జిల్లాలలో ఇప్పటికే 24 చెక్ పోస్టుల



ఏర్పాటు. చేసమని, 90 శాతం మేర గంజాయి రవాణా ను కట్టడి చేసినట్లు తెలిపారు. ఆంధ్ర బార్డర్లో ఉన్న మిర్యాలగూడలో దొంగతనాల రేటు పెరిగిందని, మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధునికరణకు నిధులు మంజూరు చేసి ఎస్ హెచ్ ఓ అప్గ్రేడ్ చేస్తామన్నారు. నేరాల రేటు పెరిగినందున సిబ్బంది ని పెంచి వ్యవస్థీకృత నేరాలను అరికట్టే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఐజీ పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐ లు వీరబాబు కర్ణాకర్, ఎస్సై లు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళఆత్మహత్య ప్రయత్నం



ఎల్లారెడ్డిపేట, (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 21:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన గడ్డం సాయి కుమార్ తండ్రి బాబు వయసు 24 సంవత్సరాలు కులం ఎస్సీ మాల అను అతను పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చిన విషయం ఏమనగా వారికి రాజన్నపేట గ్రామంలో 3-10 నెంబర్ పై రెండు గంటల స్థలంలో ఒక పాత ఇల్లు కలదని అది పాతబడి కూలిపోగా అదే స్థలంలో గ్రామపంచాయతీ పర్మిషన్తో కొత్త ఇల్లు కట్టుకుంటుండగా వారి ఇంటి దగ్గర వ్యక్తి అయినా రెడ్డి మల్ల సత్యనారాయణ అను అతను వారు ఇల్లు కట్టుకున్న స్థలం వారికి చెందుతుందని తరచూ ఇబ్బందుల గురిచేస్తూ ఫిర్యాదు తల్లి అయినా గడ్డం పద్మను తరచూ ఇబ్బందులకు గురి చేస్తుండగా వారు సిరిసిల్ల కోర్టును ఆశ్రయించగా కోర్టులో జడ్జిమెంట్ ఫిర్యా దుకు అనుకూలంగా రావడం జరిగిందని అయినా కానీ రెడ్డి మాల సత్యం తరచు ఇబ్బంది గురిచేస్తూ ఈరోజు ఉదయం 10 గంటలకు ఫిర్యాది తన తల్లి పద్మ కలిసి ఇంటి నిర్మాణ పని చేసుకుంటుండగా అక్కడికి రెడ్డి మల్ల సత్యనారాయణ ,అతని తండ్రి ప్రకాష్ ,తల్లి సత్తవ్వలు కలిసి వచ్చి చెప్పరాదు విధంగా తిడుతూ, ఫిర్యాది తల్లిని చస్తే అట్టి భూమి వారికే అవుతుందని నువ్వు ఏదన్న పుల్ల మందు తాగి చావమని బెదిరించగా , ఫిర్యాది తల్లి అయినా గడ్డం పద్మ తన ఇంటిలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా వెంటనే ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ తరలించి చికిత్స చేయిస్తున్నామని తెలుపగా దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలపడం జరిగింది.

## డబ్బాల చిరు వ్యాపారులకు బిజెపి అండ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):తొర్రూరు పట్టణంలో స్థానిక మేన్ రోడ్డు లో గత 40 సంవత్సరాలనుండి ప్రధాన రహదారి ప్రక్కన గుమ్చిలు డబ్బాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను ఖాళీ చేయించేందుకు కొంత మంది వ్యక్తులు కుట్రలు పన్నుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సంబంధిత డబ్బా వ్యాపారాలకు మద్దతుగా బిజెపి ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు రోడ్డు వెడల్పులో సగం పైగా స్థలం కోల్పోయిన డబ్బాల వ్యాపారసముదాయాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు. గత నలభై సంవత్సరాలనుండి వ్యాపారం చేసుకుంటున్న చిన్న వ్యాపారస్తులు వీధిన పడే దుస్థితి నెలకొందని అన్నారు. సుమారు 22 డబ్బాలు తొలగించే ప్రయత్నం ఎవరైనా చేస్తే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.గత నలభై ఏళ్లుగా రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు డబ్బాలను నమ్ముకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు అని,ఈ డబ్బాలను తొలగిస్తే వారు సర్వం కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డన పడి వారి జీవితాలు ఛిద్రం అయ్యే దుస్థితి నెలకొంటుంది అని, ఎమ్మెల్యే ,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేసి ఆదుకోవాలని లేని యెడల బీజేపీ నేతృత్వంలో



ఉద్యమానికి స్వీకారం చుట్టి వారికి మద్దతుగా పోరాడుతామని, చిరు వ్యాపారులను బెదిరింపు లకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు నడిగడ్డ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అథ్లెటిక్ కోచ్ సూర్యనారాయణ దేశానికే స్ఫూర్తి

### ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మెంబర్ డా ఉదారి చంద్రమోహన్ గౌడ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-క్రీడల్లో అథ్లెటిక్ కోచ్ వల్లభాపురపు సూర్యనారాయణ దేశానికే స్ఫూర్తి అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ మెంబర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా ఉదారి చంద్రమోహన్ గౌడ్ అన్నారు. వల్లభాపురపు. సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా సమిష్టి వెల్ఫేర్ సోసైటీ, టాలెంట్ నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ కళాశాలలో చంద్రమోహన్ గౌడ్ తో కలిసి కార్యక్రమ నిర్వాహకులు సునార్కర్ రాంబాబు నేతకాని, మోహన్ కృష్ణ, ముడారపు శేఖర్ లు సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారతదేశానికి ఎన్నో పతకాలు తేవడంలో విశేషంగా కృషి చేశారన్నారు. ప్రతిభ ఉన్న పేద క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించే వారని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా పేదవారికి బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగిందిని తెలిపారు.

## సన్న బియ్యం నేరుగా రైతు నుండి వినియోగదారుడికి

సారంగాపూర్ మండలంలో(డిసెంబర్21)సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలోని ఆరే గంగారాం అనే రైతు అతని సన్నవడ్లు దళారులకు అమ్మకుండా వాటిని మిల్లింగ్ చేయించి బియ్యం ద్వారా లాభాలు పొందనని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ దళారుల దగ్గర కంటే రైతుల దగ్గర బియ్యం కొంటే అటు రైతు ఇటు వినియోగదారుడు ఇద్దరు లాబపడుతారు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆరే గంగారాం, చుక్క మహేష్,గోళ్లపెల్లి రాజు,చుక్క గణేష్,అబ్దుల్ కరీం,రమణ రాయిల మరియు ఇతర రైతు సన్నబియ్యం అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు.

## పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలు...





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 21జిల్లా కోర్టులో ఇటీవల నిర్వహించిన లోక్అదాలత్‌ను విజయవంతం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రశంసించారు. శనివారం కోర్టులో ఏసీపీ రాజా వెంకట్రాం రెడ్డి, ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి, రెండో టౌన్ ఎస్సై యాసిర్ ఆరాఫత్, వన్ టౌన్ సీడీవోలు రవి, గోవర్ధన్ గౌడ్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## మహిళలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి



తెలంగాణ పత్రిక దిశంబర్ 21,(ములుగు జిల్లా ప్రతినిధి )మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గిరిజన భవన్ లో సీఎం కప్ -2024 క్రీడల్లో భాగంగా కరాటే పోటీలను కరాటే క్రీడల కన్వీనర్ అజ్మీరా రాజు నాయక్ తో కలిసి ప్రారంభించారు. ములుగు జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఇందులో పాల్గొంటున్నారని, పురుషుల విభాగంలో 14-15 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 16-17 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18 సంవత్సరాలు, విద్యార్థినిలు, మహిళలు క్యాడేట్ కేటగిరీలో 14-15 సంవత్సరాలలోపు మరియు జూనియర్స్ 16-17 సంవత్సరాలు లోపు విభాగంలో అలాగే సీనియర్ 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో విజేతలుగా నిలిచిన 21 మందిని జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు.

## మున్సిపాలిటీగా మారిన కేసముద్రం

### అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు..



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక) కేసముద్రం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి, మహబూ బాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. శనివారం అసెంబ్లీ సమావేశంలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా కేసముద్రం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల అల్లం నాగేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి అత్యధిక నిధులతో కేసముద్రం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తారు అని అన్నారు.

## టీజీవో రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:21టీజీవో రాష్ట్ర కార్యదర్శిగా పూర్వ జిల్లా కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్‌రెడ్డి(ఆర్టీఓ, కామారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాంపల్లిలోని టీజీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అలుక కిషన్, డా.దేవేందర్, అమృత్ కుమార్, సాయిరెడ్డి ఆయన్ను సన్మానించారు.



# ఓమన్ లో కిష్టంపేట మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి



తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.డిసెంబర్ 21. చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మాజీ సర్పంచ్ బాణాల గంగా రెడ్డి రెండు రోజుల క్రితం ఓమన్ "మస్కట్ " దేశం వెళ్లాడు . అక్కడ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల ప్రవాస భారతీయులను మర్యాద పూర్వకంగా కలిసాడు .అనంతరం వారి బాగోగులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాణాల గంగారెడ్డి మాట్లాడుతూ, ఉపాధి కోసం ఎడారి దేశమైన మస్కట్ వలస వచ్చిన చందుర్తి మండల వాసులను ఆత్మీయంగా పలకరించడం జరిగిందని . ఎడారి దేశంలో మనవాళ్లను కలుసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమం లో సుఖినే తిరుపతి, భువనేశ్వర్, రాజి రెడ్డి,శ్రీను, వెంకటేష్, రాజేశం,పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

## - ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.



సుల్తానాబాద్, డిసెంబర్–21 (తెలంగాణ పత్రిక): టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్, అండర్– 11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకరావాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సి.ఏం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఏం. కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 16 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించడం జరిగాయని, 8000 మంది క్రీడాకారులు గ్రామ స్థాయిల్లో 13 ఈవెంట్లలో పాల్గొన్నారని, ఒకవేయి మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు.

# రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక ) కోరుట్ల పట్టణంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు. రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగరం నుండి ఈ నెల 17వ తారీఖున ప్రారంభమైంది ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నారా సందర్భంలో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్ర ను ముందుకు కొనసాగించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి

# నేషనల్ మ్యాథమెటిక్స్ డే ఎగ్జిబిషన్...



కోరుట్ల డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక ) జగిత్యాల జిల్లామేట్ పల్లి లో బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు మరియు బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు...

# గాయత్రి విద్యానికేతన్ లోమ్యాథ్స్ ఎక్స్ పో

## - చైర్మన్ అల్లంకి శ్రీనివాస్.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–21 (తెలంగాణ పత్రిక): ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరెస్పాండెంట్ రజనీ దేవి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్, ఆటలు ఆడి పిల్లలను ఆనందపరిచారు. ఈ ఎగ్జిబిషన్ లో ట్రిగొనమెట్రీ పార్క్, జామెట్రీ పార్క్, కాసినో గేమ్, పైథాగరస్ సిద్ధాంతం నమూనా, పలు జ్యామితీయ, ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణం అనీ, ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని, ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి, వాటిని వివరించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఈ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాజ్ కుమార్, నవ్య, సుష్మలత లను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

## - మూడో డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్



కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 21: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం 6 గ్రామాల విలీనం చేయుటకు తీర్మానం ప్రవేశపెట్టినదని అందుకని భవిష్యత్ ఆలోచించి ఎఫ్ఎం రేడియో హౌస్ దగ్గర నూతనంగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయుటకు ఈ కౌన్సిల్ ద్వారా నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగినది...కిసాన్ నగర్ గర్రకుంట వరకు నూతనంగా ఇండ్లు నిర్మిస్తున్నందున అక్కడి వరకు వాటర్ పైప్ లైన్ వేసి వారికి వాటర్ అందించడం చాలా కష్టతరంగా ఉందని ఒకవేళ వారికి వాటర్ పైప్లైన్ కలిపితే ఇంతకుముందు ఉన్న ఇండ్లకు వచ్చే అవకాశం తగ్గిపోతుందని ... భవిష్యత్తులో ఎఫ్ఎం రేడియో హౌస్ దగ్గర వాటర్ ట్యాంక్ నిర్మించినట్లయితే అక్కడినుండి సిటిజన్ కాలనీ మీదుగా కిసాన్ నగర్ ప్రజలకు సరిపోయే వాటర్ ను అందించే అవకాశం ఉందని తెలిపారు.కిసాన్ నగర్ కు ప్రతిరోజు వాటర్ రావడం లేదనిరోజు విడిచి రోజు వాటర్ వస్తుందని ఇందులో కూడా రెండు ఏరియాలలో పర్మినెంట్ గా వాటర్ లీకేజ్ కావడం వలన కొన్నిసార్లు వాటర్ సప్లై ఆపాల్సి వస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగినది ఇందిరమ్మ ఇండ్ల కొరకు జరుగుతున్న యాప్ ద్వారా సర్వేలో కేవలం ఒక్క బిల్ కలెక్టర్ మాత్రమే సర్వే చేయడం వలన రోజుకు కేవలం 20 ఇళ్లు మాత్రమే సర్వే చేయగలుగుతున్నారనిమూడో డివిజన్ పరిధిలో దాదాపు వేయి పేర్లు ఆప్ లో ఉన్నాయని అవి పూర్తి కావాలంటే ఇంకో నెల పట్టే అవకాశం ఉన్నదని అందుకని మూడో డివిజన్లో సర్వే కొరకు ఇంకొకరికి కూడా అవకాశం ఇవ్వాలని కోరడం జరిగినది బీట్ మార్కెట్ వద్ద ప్రారంభించిన స్మశాన స్థానాల గదుల వద్ద ఎవరు ఇన్చార్జి లేకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే మున్సిపల్ నుండి ఒక మనిషిని కేటాయించాలని కోరడం జరిగింది.టౌన్ ప్లానింగ్ అధికారులలో అలసత్వం బాగా పేరుకుపోయినదని ఏ పని చెప్పిన నెలల తరబడి జాప్యం చేయడం ... ఫోన్ చేసిన స్పందించకపోవడం పట్ల కమిషనర్ గారు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందిఎజెండా మూడో అంశము కళాభారతి అద్దె గురించి కళాకారులకు 5000 మిగతా వారికి 10000 ఎజెండాలో వస్తే ఆ అంశంపై చర్చిస్తూ కళాకారులకు 3000 రూపాయలు ఇతరులకు 5000 అదే ఉండాలని సూచన చేయగా... ఇదే విషయంపై మాజీ మేయర్ రవీందర్ సింగ్ గారు మాట్లాడుతూ కళాకారులకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు దీనిపై స్పందించిన మేయర్ గారు మెజార్టీ కార్పొరేటర్ల అభిప్రాయం అడిగి "కంసాల శ్రీనివాస్ గారు సూచించిన విధంగా కళాకారులకు 3000 రూపాయలు"అద్దె ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవడం అలాగే అనారోగ్యంతో ఉన్న వారి స్థానంలో కుటుంబ సభ్యులను తీసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఇలా చేయడం వలన అవుట్సోర్సింగ్ కుటుంబాలు జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగినది అంశాల పట్ల మేయర్ గారు మరియు కమిషనర్ సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకు ఇంకొకరిని కూడా అదనంగా నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది వాటర్ పైప్ లైన్ విషయంలో కూడా వెంటనే కమిషనర్ గారి అధికారంతో మరమ్మత్తులు చేస్తామని తెలిపారు స్మశానాల వద్ద కూడా మనిషిని ఏర్పాటు చేస్తామని తెలిపారు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జాప్యాన్ని నివారించడం కొరకు సంబంధిత అధికారులతో మాట్లాడతామని తెలిపారు

# చీకుర్తి లో ఘనంగా గణిత దినోత్సవం



తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 న్యాల్ కల్. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో ఘనంగా గణిత దినోత్సవం జరుపుకోవడం జరిగిందని హెచ్ఎం రేష్మ యాస్మిన్ తెలిపారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు గణిత దినోత్సవం కి సంబంధించిన యాక్టివిటీస్ చేయడం జరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం పాఠశాలలో గణిత దినోత్సవం జరుపుకున్నామని హెచ్ఎం రేష్మ తెలిపారు. అనంతరం విద్యార్థులకు గణిత దినోత్సవం కు సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి ఇమ్మానియేల్ గ్రూప్, రెండవ బహుమతి మీరా జాస్మిన్ గ్రూప్ గెలుచుకున్నారు. అనంతరం శ్రీనివాసన్ రామానుజన్ గురించి మాట్లాడడం జరిగింది. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని హెచ్ఎం రేష్మ యాస్మిన్ అన్నారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస, రాజేశ్వరి, నీలకంఠయ్య స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి

## - విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమంలో దుష్యంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి 21 మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసమై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి అన్నారు. శనివారం నవాబుపేట మండలంలోని పలు గ్రామాలలో పాఠశాలలకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి బూట్లతోపాటు వచ్చే సంవత్సరం నుండి స్కూల్ బ్యాగుతోపాటు వాటర్ బాటిల్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. మొదటగా రుక్కంపల్లి నుండి తూక్యతాండ, లోకి రేవు లింగంపల్లి రేకుల చౌడపూర్ కాకరజాల రంగంపల్లి చౌదూరు ముగిసిన అనంతరం దేపల్లిలో బోట్ల పంపిణీ కార్యక్రమం అనంతరం, దేపల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విశ్వనాథ్ గౌడ్ దేపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.భోజనానంతరం జంగమయ్యపల్లి అమ్మాపూర్ గురుకుంట ధర్పల్లి పల్లె గడ్డతో బూట్ల కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. నవాబుపేట మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి విద్యార్థికి బూట్ల అందినట్లు కార్యక్రమంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసు, మండల అధ్యక్షులు రామచంద్రయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హరి లింగం తులసి రామ్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ నీలకంఠం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరు కాజా రాజశేఖర్ హమీద్ మహేక్ మరియు చౌదూరు నాయకులు గ్రామ అధ్యక్షులు వేణుగోపాల్, అమ్రేష్ సత్యం కొత్త గొల్ల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ లోకిరేవు నరేష్,బంక వెంకటయ్య బంక అంజని యాదవ్ సత్యం నర్సింలు కాకర్జాల సంతోష్ శీను, అంబదాస్ కూచూరు, సురేష్, నేతికోపుల ఆశన్నపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 21) జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచెర్యాగడి లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు వివిధ రకాలైన మ్యాస్ సంబంధించిన మోడల్స్ ను ప్రదర్శించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సురేష్ గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో గణితం మీద ఆసక్తి కలుగుతుందని గణితన్ని సులువుగా అర్థం చేసుకుంటారని తెలియజేసినారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ రామనుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అని అందులో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసిన భిన్నాలు, పూర్ణ సంఖ్యల సంకలనం వ్యవకలనం, చతుర్భుజాల్లో రకాలు 3%ణ% షేపులతో తయారుచేసిన రోబోట్ ను చాలా చక్కగా ప్రదర్శించడం జరిగింది విద్యార్థులు అక్షయ, తాహెర్ పాషా, రోహిత్, ఝాన్సీ మెరి మరియు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు దీనివలన పిల్లలలో గణితం పట్ల ఆసక్తి కలుగుతుంది.గణితం బోధించే ఉపాధ్యాయులకు కూడా బోధన సులతరమవుతుందిని గణితం బోధించే ఉపాధ్యాయుడు శ్రీ వలి సార్ గారు అన్నారు . ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ గురులింగ య్య, శ్రీమతి ఎల్ సి, శ్రీ పద్మయ, శ్రీమతి స్వాతి, శ్రీ శరణప్ప, కుమారి హెబ్సిబా పాల్గొన్నారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఘనంగా పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసిన కౌశిక్ అభిమానులు





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 21) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌశిక్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశం, పుల్ల శ్రీనివాస్ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మౌటం మురళీకృష్ణ, మాట్ల శ్రీధర్ యం డి దుర్వేష, మాట్ల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి నూతన చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ జిల్లా సారథి కళాకారుల బృందం...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 21తెలంగాణా సాంస్కృతిక సారథి నూతన చైర్మన్ ప్రజా యుద్ధ నౌక కి: శే ,గద్దర్ కుమార్తె డాక్టర్: వెన్నెల హైదరాబాద్ మాదాపూర్ హెడ్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసారు.. ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలపైన పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని చైర్మన్ సూచించారని కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా తెలంగాణా సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు...

# ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర టౌన్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) :నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి చౌరస్తాకు వచ్చినవాళ్లు ట్రాఫిక్ వల్ల ఇబ్బంది పడుతున్నారని ట్రాఫిక్ ఇబ్బందులను గురించి పలు పత్రికల్లో కథనాలు ప్రచురన కాగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సిపి అభిషేక్ మహంతితో ఫోనులో మాట్లాడారు. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పోలీస్ కానిస్టేబుల్ను ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఇచ్చిన మాట ప్రకారం గత నాలుగు రోజులుగా గంగాధర చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రిస్తున్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసి చౌరస్తాలో రోడ్డు పక్కన ఆక్రమనలను తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసక్తి గల రైతులు మట్టి నమూనాలు అందించాలి



మునగాల - ప్రతినిధి, డిసెంబర్ 21, ( తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు మునగాల మండలానికి ఈ యాసంగి సీజన్ కి 677 మట్టి నమూనాల సేకరణ లక్ష్యం కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. అందులో భాగంగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మట్టి నమూనాలని వారి క్లస్టర్ పరిధిలోని గ్రామాల నుండి సేకరిస్తున్నారు. రైతులు ఎవరైనా మట్టి నమూనాలు ఇవ్వదలుచుకుంటే మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం ఇవ్వగలరు. శనివారం రేపాల, మునగాల, నేలమర్రి, బరాకతుగూడెం గ్రామాల నుంచి ప్రస్తుతం కొన్ని నమూనాలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు,రేష్మ, రమ్య, భవాని, రైతులు పాల్గొన్నారు.

# చెరువులో బట్టలుతుకుతూ జారిపడి తల్లి ఇద్దరు పిల్లలు మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి 21 మహబూబ్నగర్ జిల్లా. చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్ళిన తల్లి ఇద్దరు పిల్లలతో సహా బట్టలుతుకుతూ ప్రమాదవశాత్తు చెరువులో జారి పడి పిల్లలతో సహా తల్లి కూడా మృతి చెందిన ఘటన నవాబుపేట మండల పరిధిలోని పోమాల గ్రామ పెద్ద చెరువులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోమాల్ గ్రామానికి చెందిన కుక్కింద సరోజమ్మ వయసు 26 భర్త మల్లేష్ లకు నలుగురు సంతానం. శనివారం ఉదయం బట్టలు ఉతకడానికని పెద్ద చెరువుకు చిన్న కుమారుడు అక్షయ్ శివ రెండవ కూతురు దివ్య పెద్ద కూతురు తేజశ్రీ తో కలిసి బట్టలు ఉతకడానికి వెళుతున్నానని భర్త మల్లేష్ కు చెప్పి చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి బట్టలు ఉతుకుతూ ప్రమాదవశాత్తు చిన్న కుమారుడు రెండవ కూతురు దివ్య పడటంతో తను పిల్లలను కాపాడబోయి ఆమె కూడా చెరువులో పడి కొట్టుమిట్టాడుతున్న తల్లిని చూసి తేజశ్రీ జై అందించగా తను కూడా చెరువులో పడి గిలగిలా కొట్టుకోవడంతో చిన్న కుమారుడు అటు నుంచి పరుగులు తీస్తుండడంతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయదారులు గమనించి పెద్ద పాప కొట్టుమిట్టాడుతున్న సమయంలో తేజశ్రీని కాపాడారు. ప్రమాదవశాత్తు పిల్లలు జారి పడటంతో ఈత రాక మృతి చెందినట్లు భర్త మల్లేష్ తెలియజేశాడు. సంఘటన స్థలానికి చేరుకున్న నవాబుపేట ఎస్సై విక్రం పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ కి తరలించారు. అనంతరం ఎస్ఐ విక్రమ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బీసీ సంక్షేమ సంఘం వేములవాడ అర్బన్ ఇన్ ఛార్జిగా పార్వతి మధు..



వేములవాడ, డిసెంబర్ 21 తెలంగాణ దినపత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం వేములవాడ అర్బన్ మండల ఇన్చార్జిగా పార్వతి మధు గౌడ్ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మేకల పరుశురాం తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని శనివారం మధుకు అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత



ఆమనగల్లు డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జంగయ్య శనివారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ ద్వారా మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది. జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ... తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ముకురాల అశోక్ గౌడ్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మోకురాల ఆంజనేయ గౌడ్,శరత్ చంద్ర,కావాలి కృష్ణ,ఎదుల అనిల్, చంద్ర శేఖర్, మండల రాజు, మాజీ వార్డ్ నెంబర్ లక్ష్మమ్మ, రాములమ్మ,మాల ముత్యాల్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### -కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలి
### -మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



యాచారం డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలను మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్క పల్లిస్వరూప శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఈ దేశంలో ని కోట్ల మంది దళితులు అణగారిన వర్గాల ప్రజల ప్రతీక ఆరాధ్య దైవమైనట్టి అంబెద్కర్ పేరును ప్రస్తావించడాన్ని గౌరవంగా భావిస్తారని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆయన వ్యాఖ్యలు భాజాపా యొక్క అంబెద్కర్ వ్యతిరేక వైఖరిని,మనుధర్మ విధానాన్ని తెలియజేశాయని,ఆ పార్టీ పూర్వ రూపాలైన జన సంఘ్,ఆరెసెస్ రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో కూడా అంబెద్కర్ ని వ్యతిరేకించాయని గుర్తు చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగమే లేకుంటే వారికి కేంద్ర మంత్రి పదవులు ఎక్కడివని తక్షణమే తన వ్యాఖ్యలను పార్లమెంట్ సాక్షిగా ఉపసంహరించుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. కేవలం రాజకీయాల కోసం మాత్రమే అంబెద్కర్ పేరు ని వాడుకునే పార్టీలు అంబెద్కర్ లేకపోతే మీకు మనుగడ ఎక్కడ అని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సిరిసిల్లలో ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలు..



సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ముందస్తుగా గణిత దినోత్సవ రామానుజన్ జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరిగింది రామానుజన్ నెంబర్1729 మరియు వృత్తము, త్రిభుజము, చతురస్త్రము, దీర్ఘ చతురస్రం ఆకృతిలో కూర్చుని వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారదా మేడం మరియు గణిత ఉపాధ్యాయులు రాధా రాణి, స్వప్న, రజిని, శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# యువతి వివాహానికి టేకు మంచాలు అందజేత



ఇల్లంతకుంట - డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం చుక్క కొమురయ్య - అంజవ్వ కూతురు రజిత - ప్రశాంత్ వివాహానికి తన వంతు సహాయంగా బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి 10 వేల రూపాయల విలువ గల టేకు మంచాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బోయిని రంజిత్, పిట్టల అశ్విని, మాధురి, ముత్తక్క, లక్ష్మణ్, రవి, అరుణ్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్టిల నిరవధిక సమ్మె కు టిఎస్ -టిడబ్ల్యూటియు గిరిజన సంక్షేమ పిజీ -ఎజ్ఎంల సంఘం 10,000రూపాయలు ఆర్థిక సహాయం



కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 21,తెలంగాణ పత్రిక గత ఐదు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ మినిమమ్ టైమ్ స్కేల్, ఉద్యోగ భద్రత గురించి ఉట్నూర్ ఐటిడిఏ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె కు మద్దత్తు గా రెండవ రోజు కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టిఎస్ -టిడబ్ల్యూటియు సంఘం ఆధ్వర్యంలో సిఆర్టి సోదరులకు సంఘీభావం తెలపడానికి ఉట్నూర్ కు వెళ్లి అక్కడ చెప్పిన విధంగా సిఆర్టి సోదరులకు తప్పకుండ అండదండంగా ఉంటుందని అందులో భాగంగా సోదరులకు భోజనాలు కోసం బర్ల. చంద్రయ్య ఎస్ జీ టి ఉపాధ్యాయులు టిఎస్ -టిడబ్ల్యూటియు ఆసిఫాబాద్ మండల్ కార్యదర్శి గిరిజన పీజీ హెడ్ మాస్టర్ సంఘం తరుపున 10,000/- రూపాయలు అందిచడం జరిగింది. సమ్మె జరుగుతున్న ఆరవ రోజుకే రెండు సార్లు సమ్మె శిభిరాని సందర్శించి రెండు సార్లుఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇంతే కాకుండా భవిష్యత్ లో ఇంకా సోదరులకు అన్ని విధాలా సహాయ సహకారం తప్పకుండ ఉంటుందనీ అన్నారు,టిఎస్ -టిడబ్ల్యూటియు రాష్ట్ర నాయకత్వం, సిఆర్టి సోదరుల న్యాయమైన డిమాండ్ సాధ్యమైనంత తొందరగా సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టిఎస్ -టిడబ్ల్యూటియు నాయకులు ప్రతి రోజు సిఆర్టి సోదరుల నిర్వహిస్తున్న సమ్మె శిబిరం నకు వెళ్లి సంఘీ భావం తెలిపి కొంత ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర నాయకులు, సోదరుల న్యాయ మైన డిమాండ్ సాధనకై రాష్ట్ర రాజధాని లో కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమం లో టిఎస్ -టిడబ్ల్యూటియు జిల్లా అధ్యక్షకార్యదర్శులు రాథోడ్ రవీందర్ మడావి గోపాల్ పీజీ హెడమాస్టర్ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి. నైతం కృష్ణరావ్,గౌరవ కోశాధికారి కూడమేత అనంత్. సంయుక్త కార్యదర్శి. కుంరం మాధవరావ్ తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - రైతులకు 500 రూపాయల బోనస్ రైతు ఖాతాలో జమ

నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకురైతులకు 500 రూపాయల బోనస్ నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నారక్క పేట గ్రామ రైతుకు రెండు ఎకరాల 20 గుంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వరి ధాన్యం బోనస్ 23.800 రూపాయలు రైతు కుసుంబ రఘుపతి అకౌంట్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినది. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ వరి ధాన్యానికి క్వింటాన్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన విధంగా ఇచ్చిన మాట తప్పకుండా రైతుల అకౌంట్లో జమ చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం.

# అధికారుల సమన్వయంతో ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి...





### -సిఎస్ శాంతి కుమారి.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21: తెలంగాణ పత్రిక: ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి గౌరవ ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంత%శీ% చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులకు తెలిపారు. శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి సిఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ. మెదక్ జిల్లాలో ఉపరాష్ట్రపతి పర్యటన లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలో ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పోలీసు,వైద్య ఆర్ అండ్ బి,ఇతర శాఖల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తుఏర్పాటుచేస్తున్నామని,డయాస్నుఅలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ రాహుల్ రాజ్, సిఎస్ శాంతి కుమారి కి వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా వృద్ధ అనాధ ఆశ్రమం సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్ శ్రీవాణి

మునగాల – సూర్యాపేట, డిసెంబర్ 21, ( తెలంగాణ పత్రిక) మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిర వృద్ధ అనాధాశ్రమాన్ని సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్ శ్రీవాణి శనివారం ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పరామర్శించి వారి యోగక్షమాలను అడిగి తెలుసుకుని ఆశ్రమంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల సంతృప్తిని వ్యక్తపరిచి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు తగు రీతిన ఆహారాన్ని ఇవ్వడం పట్ల అభినందించారు. తదుపరి వృద్ధులకు బ్రెడ్లు, గ్లాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయమని అలాగే భవిష్యత్తులో ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అక్కడ ఉన్న వారిలో కొంతమందికి కనీసం ఆధార్ కార్డులు మరియు ప్రభుత్వం నుంచి పొందే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకొని ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ ఇప్పించేలాగా అర్హులైన వారికి ప్రభుత్వం అందించే పెన్షన్లు అందేలా



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి న్యాయవాదులు చింతకుంట్ల రామిరెడ్డి, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మురళి, వీరభద్రరావు, లక్ష్మీకాంత్, సత్యనారాయణ, వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా టిజిఓ రాష్ట్ర కమిటీ 28 సభ్యుల ఎంపిక

### -సెంట్రల్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులకు ఘనంగా సన్మానం
### -సిరిసిల్ల జిల్లా టిజిఓ అధ్యక్షుడు దేవానంద సమరసన్

సిరిసిల్ల, డిసెంబర్21,(తెలంగాణ పత్రిక):హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంటర్ల కమిటీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతనంగా రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఇతర 28 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జిల్లాల అధ్యక్షులు పాల్గొని సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన బాడి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అధ్యక్షులు దేవానంద్



సమరసేన, రాష్ట్ర సెంట్రల్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పోరం అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు

# ఎం.ఎం.ఆర్ లబ్ధిదారులకు దరఖాస్తుల ఆహ్వానం

బోయినిపల్లి, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నాలుగు గ్రామాలు నీలోజిపల్లి, కొదురుపాక, వరదవెల్లి, మానువాడ గ్రామాల నుండి దరఖాస్తులు ఇవ్వమని కోరింది. వాస్తవ లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం.ఇది అఫీషియల్ ప్రోగ్రాం కాదు ఇచ్చిన దరఖాస్తులు నేరుగా ఎమ్మెల్యే సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సీఎంఓ ఆఫీస్ కు ఇవ్వడం జరుగుతుంది. తద్వారా జిల్లా యంత్రాంగానికి ఉత్తర్వులు ఇప్పించే కార్యక్రమం జరుగుతుంది. మండలంలోని 4 గ్రామాలల్లో ఎం.ఎం.ఆర్ లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకువటం జరుగుచున్నది. వాస్తవంగా 2008 లోపు ఇచ్చిన పాత రేషన్ కార్డు, ఇంటి ఎస్టిమేషన్, ఇతర ఎవిడెన్స్ ప్రూఫ్స్ తో ఉన్న లబ్ధిదారులు ఉన్నారనేది శాంపిల్ గా ప్రభుత్వానికి తెలపడానికి దరఖాస్తులు తీసుకోవడం జరిగినది.ఇందులో ఎలాంటి సందేహాలు అవసరం లేదు. మంచి ఉద్దేశంతో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా సి.ఎం.ఓ ఆఫీస్ నుండి సంబంధిత అధికారులకు ఉత్తర్వులు ఇప్పించేందుకు ఈ ప్రక్రియ చేయటం జరుగుతుంది. అన్ని రకాల ప్రూఫ్స్ ఉన్న టెక్నికల్గా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వాటిని అధికమించేందుకు కొన్ని శాంపిల్స్ తీసుకోవడం జరిగినది. ఏది ఏమైనా ఎం.ఎం.ఆర్ లబ్ధిదారులకు మేలు చేయటం కొరకు ఈ ప్రయత్నం. దయచేసి అందరు సహకరించవలసిందిగా కోరుతున్నాము. గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వమని కోరనైనది.

# కోటగిరిలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం...

కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21.కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షుడు మీర్జాపూర్ చిన్న సాయన్న మాట్లాడుతూ.... పార్లమెంట్ లో గత మూడు రోజుల క్రితం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పార్లమెంటులో మాట్లాడడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. నేడు పార్లమెంటులో పదవి అనుభవిస్తున్నావంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీద పదవిని అనుభవిస్తున్నావని అన్నారు.. ప్రపంచ దేశాలలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను దేవుడితో సమానంగా భావిస్తున్నారని గుర్తు చేశారు... పార్లమెంటులో అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే మాట్లాడుతూ ఎద్దేవ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లాల వారీగా డివిజన్లో వారీగా రాస్తారోకోలు ధర్నాలు విధృతం



చేసి మంత్రి పదవిని తొలంగించే వరకు ఉద్యమాన్ని సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షులు పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బ్యాగరి రాములు మాజీ ఎంపీటీసీ సోన్ కాంబ్లీ సాయిలు గోపాలకృష్ణ శివ శంకర్ పాల గంగారం జంగం సాయిలు లాలు తుకారం వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ వేధిస్తున్నారంటూ విద్యార్థుల ఆందోళన పై కలెక్టర్ స్పదించారు

### -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలతో విద్యార్థులతో చర్చలు జరుపుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

అందోల్ తెలంగాణ పత్రిక డిసెంబర్. 21అందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ తమను వేధిస్తున్నారంటూ పాఠశాల విద్యార్థుల ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వెంటనే పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో చర్చలు జరిపారు. కలెక్టర్ ద్రుష్టి కి తీసుకెళ్లి విద్యార్థుల



సమస్య పరిష్కారం అయ్యేలా చూడనున్నట్లు వారు విద్యార్థులకు హామీ ఇచ్చారు.వెంట అందోల్ ఆర్డిఓ పాండు, టౌన్ సీఐ అనిల్ కుమార్, తహసీల్దార్ విష్ణు సాగర్ లు వున్నారు.

# శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం, ముఖ్యఅతిథి మందుముల పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) ఎన్.జి ఆర్ ఐ హబ్సిగూడ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసి దేవాలయ కమిటీ (ధర్మకర్తలకు ) శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలుగా బిక్కుమళ్ల అంజయ్య గుప్తా గారు,ఈగ అంగనేయులు, తుమ్మల దేవి రెడ్డి ,గడ్డం లక్ష్మ రెడ్డి ,అమరేశ్వరి ,గరిక రాజేశ్వరి గారు ,భూసం రఘునాథ్ రెడ్డి ,మధన్ గౌడ్ ,ఎడ్ల అంజయ్య ,ధర్మేందర్ నాయక్ ,ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ వెంకన్న ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి నారాయణ ,వెంకట్ రెడ్డి ,నాగయ్య ,నర్సిములు ,అంజయ్య ,దేవాలయ అర్చకులు రవి శర్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,సల్ల రాజీ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,రఘుపతి రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,శామీర్పేట్ రాకేష్ రఫీక్ ,లూకాస్ ,గరిక సుధాకర్ ,ఆగం రెడ్డి ,పేట మురళి ముదిరాజ్ ,విపిన్ అగర్వాల్ ,రాజేష్ ముదిరాజ్ , బాకారం లక్ష్మణ్ ,పెద్ది శ్రీనివాస్ గుప్తా ,విట్టల్ నాయక్ ,కిట్టు



,పాశికంటి నాగరాజ్ ,విజయ్ ,శివరాజ్ మాదిగ ,సోమ్ జంగయ్య ,భాస్కర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,మంద మురళీకృష్ణ రెడ్డి ,చింతల బాబు ,రాజేందర్ రెడ్డి ,అమర్ ,సత్యం ,మహంకాళి రాజు ,అలుగుల అనిల్ ,రమేష్ నాయక్ ,జనగాం రామకృష్ణ ,వేముల నర్సింహా రెడ్డి ,హనుమంత్ ,రాజన్న ,రాఘవేందర్ ,కిషోర్ ,బోడిగా మల్లేష్ గౌడ్ ,పాలడుగు సంపత్ ,సంతోష్ గుప్తా ,సుశీల గారు ,గీత ,నర్సింహా రెడ్డి ,సిడి వెంకట్ ,పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానమే..

### -జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్..

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21: కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమనీ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం ఏర్పాటు చేసినందుకు జిల్లా వ్యవసాయ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్ ను అభినందించడం జరిగింది. చిట్యాల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తూ 26 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రెడ్డిగారి అశోక్ రెడ్డిని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న,సమన్వయకర్త డాక్టర్ బాలు లు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని అందజేసిన ఘనత కామారెడ్డి జిల్లాకు ఉన్నదనీ దీనిని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా గుర్తించడం జరిగిందని,జిల్లాలో స్వచ్ఛందంగా చాలామంది రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావడం తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి



జిల్లాను ఆదర్శంగా ఉంచారని కలెక్టర్ తెలియజేయడం జరిగింది.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలను అభినందించడం జరిగింది. 26 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ నరసింహము,బ్లడ్ బ్యాంక్సిబ్బందిప్రమోద్,అమర్,అరుణ్,పోషెట్టి, జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది.

# నిజామాబాద్ ముభారక్ నగరులో బైకు దొంగల హల్చల్..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్:21 నిజామాబాద్ నగర శివారులోని ముబారక్నగర్ లో బైకు దొంగలు హల్చల్ చేశారు.శనివారం తెల్లవారుజామున మూడుగంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు బైకును అపహరించుకుని వెళ్లారు.అయితే స్థానికంగా నివాసం ఉండే కృష్ణ అనే వ్యక్తి తన ఇంటి ముందు బైకు పార్కింగ్ చేసి ఉండగా,ఓ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు పార్కింగ్ చేసిన బైకును చోరీ చేశారు.ఉదయం లేచి చూసేసరికి బైకు లేకపోవడంతో స్థానికంగా ఉన్న సిసి కెమెరాలు పరిశీలించగా చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది.దీంతో బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.చేశాడు.కేసు నమోదు చేసిన ఎస్ఐ,సిసి కెమెరాలు ఆధారంగా దర్యాప్తుచేపట్టారు.గతంలో తమ కాలనీలో బైకులు చోరీ అయ్యాయని,కంప్లైంట్ ఇచ్చిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని బాదితులు తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజలు బైకు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.రాత్రి వేళ అనుమానిత వ్యక్తులెవరైన సంచరిస్తూ పోలీసులకు ఉన్నట్లయితే సమాచారం



అందించాలని,అలాగే డయల్ యువర్ 100 కాల్ చేసి పిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు.అలాగే ఆర్టీసీ కాలనీలో సైతం పార్కింగ్ చేసిన బైకును దుండగులు తస్కరించారు.

# భారతి విద్యాలయం లోగణిత శాస్త్రం ఘనంగా దినోత్సవం వేడుకలు

### - ప్రధానోపాధ్యాయులు బి. కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో

సిరిసిల్ల డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)స్థానిక సిరిసిల్ల పట్టణంలో భారతి విద్యా నిలయం పాఠశాలలో శనివారం నాడు గణిత శాస్త్రం దినోత్సవం వేడుకలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల మెడల్స్ ను ఎంతో సృజనాత్మకంగా తయారు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను తోటి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల గణితశాస్త్రం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బి కిషోర్ రెడ్డి ,బాలకృష్ణ అందరు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేటి జీవితంలో గణితం యొక్క ముఖ్యంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల



# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన





మఠంపల్లి, డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్ ఐ పి. బాబు మండల కేంద్రంలోనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ ఐ పి బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఞా% లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనాతెలిస్తేతప్పకుండాపోలీస్వారికిసమాచారంఇవ్వాలనితెలియ జేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి గారు, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ నరసింహారావు, మహమ్మద్ కళాబృందం సిబ్బంది గోపయ్య, గురులింగం,చారి, నాగార్జున పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం,నిరసన కార్యక్రమం..



నిజామాబాద్( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్: 21 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్:బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని,కేంద్ర హెూంమంత్రిని తన మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని,మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని పూలంగ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం నిరసన కార్యక్రమంనిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రి పదవి నుండి తప్పియ్యాలి అని దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్:బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వ మానవుడని పేర్కొన్నారు. డాక్టర్: బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పౌరులందరూ సమాన హక్కులతో ఉండాలని బాబాసాహెబ్ అంబేద్కర్ సంవిధానాన్ని రచిస్తే అది తెలియని కేంద్ర హెూం మంత్రి అంబేద్కర్ పట్ల అనుచితంగా కించపరిచే విధంగా మాట్లాడాడని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సక్కి ప్రభంజన్, ఎంపీజే స్టేట్ ప్రెసిడెంట్అబ్దుల్ అజీజ్,జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్,జహీర్ భాయ్, సాజిద్, మా సిద్దిక్ మౌయిజ్,లక్ష్మణ్ కోర్ట్, దండు అనిల్, శ్రవణ్, సుంకరి విజయ్, కిషోర్, తలారి బాబు సిర్పూర్ రమేష్, ఠాగూర్, నవీన్, సుభాష్, సాయి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# అసత్యపు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) హసన్ పర్తి స్మార్ట్ సిటీ కింద 66 వ డివిజన్ కు విడుదలైన నిధులు వెనక్కి వెళ్లిన నిధుల ను మళ్లీ వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రత్యేక చొరవ చూపి వాటిని తీసుకొచ్చారని బిజెపి మేమే నిధులు తెచ్చామని అసత్యపు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ మాజీ జడ్పిటిసి సభ్యుడు వెంకటేశ్వర్లు అన్నారు. హసన్ పర్తి అమిత్ గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూగత మూడేళ్ల క్రితమే స్మార్ట్ సిటీ నిధులు విడుదలైనట్లు చెప్పారు. పనులు చేపట్టకపోవడం వల్ల అవి వెనక్కి వెళ్లాయని చెప్పారు. అయితే బిజెపి నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి డివిజన్ కు నిధులు కేటాయించినట్లు పేర్కొనడం సిగ్గుచేటన్నారు. 66 డివిజన్ లో ఎమ్మెల్యే నాగరాజు వారం రోజుల క్రితం ఈ నిధులకు సంబంధించిన పనులు ప్రారంబించినట్లు తెలిపారు. నాలుగేళ్ల కాలంలో కార్పొరేటర్ చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో దేవస్థాన డైరెక్టర్ ఆరెల్లి వెంకట్ స్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ లు జె. రవి, బస్కూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పుల్ల రవి, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, సాయిని రామరాజు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరె కిరణ్, మండల సోషల్ మీడియా కో..ఆర్డినేటర్ బిగుల్ల సురేష్, డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు, సాంబయ్య, పెద్దమ్మ నరసింహారావు, పెద్దమ్మ సురేష్, కోడెల మురళి, సంపత్, గౌరె రమేష్, సంతోష్, వీసం సురేందర్ రెడ్డి, శశి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 150 గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారు. వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు మరియు పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును, మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి, గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి అయిన విధానం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ , ఇంచార్జ్ రాధా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ ,బిక్షపతి, లతా, జ్యోతి, సమత, ఆరిఫా మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనుభవం ఉన్న వారిని రాతప్రక్ష రాయమనడం సిగ్గుచేటు

## -కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:23 సంవత్సరాల అనుభవమున్న కాంటాక్ట్ ఏఎన్ఎం లను ప్రస్తుతం పరీక్ష రాసిన తర్వాతనే రెగ్యులర్ చేస్తామని చెప్పడం సిగ్గుచేటని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండా తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని కాంటాక్ట్ ఏఎన్ఎంలు మున్సిపల్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈ ఉద్యోగంలో చేరే సమయంలోనే పరీక్షలు రాసే ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము ఎన్నోసార్లు తమను రెగ్యులర్ చేయాలని కోరిన ఆ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము రెగ్యులర్ అవుతామని ఎన్నో కలలకు కన్నామని ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరిగానే వ్యవరిస్తుందన్నారు. ఏ పనిలోనైనా అనుభవం ముఖ్యమన్నారు. కామకు ప్రాక్టికల్ నాలెడ్జి ఉందని దాని ఆధారంగానే తమను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏదో కారణం చెప్పి తమను ఈ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందని, తమను రెగ్యులరైజ్ చేసే వరకు తాము ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నరసింహులు, ఆశా వర్కర్లు దీవెన, కవిత, అర్సియా, సంధ్యారాణి, స్వరూప, రేణుక, జోష్ణ దేవి, మౌనిక, విజయ, గంగమని, ఫ్లారెన్స్, బాలబాయి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను త్వరగా అందజేయాలి



ఇల్లంతకుంట - డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు త్వరగా అందజేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో గత మూడు నెలలుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు అందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా లక్ష రూపాయలు, తులం బంగారం హామీని నెరవేర్చకపోగా, కనీసం బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఇచ్చిన మాదిరిగా అయినా లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క హామీ కూడా వంద శాతం అమలు చేయడం లేదని అన్నారు. ఇకనైనా ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు, తులం బంగారం అందజేయాలని డిమాండ్ చేశారు.

# జిఎస్పీ రిలే నిరాహార దీక్షలు తాసిల్దార్ పూర్తి హామీతో దీక్షలు విరమణ...



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21 గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలుసర్వే నెంబరు 27 లో 30సంవత్సరాలు గా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండి వెంకటాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలుచేపట్టటం జరిగింది. శనివారం వెంకటాపురం తాసిల్దారు ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసికొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2/1/2025నా పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తాసిల్దారు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు .వెంకటాపురం మండల తాసిల్దారు హామీతో దీక్షలను విరమిస్తున్నమని లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. ఆదివాసీల కోసం అమర్ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు. వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బవులంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు. అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు, 145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు. రిలే నిరాహార దీక్షలు విరమణ కుమద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జిఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమ రంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

# నవార"వరి సాగు-ఆరోగ్యానికి బహు బాగు

## -పెండెం వెంకన్న పటేల్ క్షేత్రంలో వేసంగి సాగు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 21: మానవ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే నవారా వరి సాగు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో సేంద్రియ రైతు పెండెం వెంకన్న పటేల్ వేసంగి పంట కోసం సాగు చేస్తున్నారు. కేవలం 20 రోజుల నవారా వరి నారును తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం కూలీల ద్వారా నాటు వేయించాడు. ఈ బియ్యం ఆహారం ధనికులు తినేవారని పేరు ఉండేది. భారత దేశంలో ఎక్కువగా కేరళలో నవార వరిసాగు కు పాల్పడతారు. మలయాళీ సంప్రదాయ వంటకాలు చేస్తారు. అయ్యప్ప స్వామి ప్రసాదంలో వాడుతారు. పురాతన ఆయుర్వేద గ్రంథాలైన అష్టాంగ హృదయ,సుశ్రుత సంహిత లలో ఈ ఎర్ర బియ్యం గురించి ఉంది. మంచి ఆరోగ్యమైన జీవితానికి ఉపయోగపడే ఈ నవార మన ప్రాంతంలో ఇప్పుడిప్పుడే అందుబాటులోకి రావడానికి మన రాష్ట్రంలో అక్కడక్కడ కొందరు రైతులు సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే అయ్యగారిపల్లిలో వెంకన్న పటేల్ తొలిసారిగా సాగు చేస్తున్నాడు. ఆరోగ్య ప్రదాయిని నవార రైస్..నవార వరి సాగు సేంద్రియ పద్ధతిలో చేస్తున్నట్లు రైతు పెండెం వెంకన్న పటేల్ తెలిపారు. సేంద్రీయ సాగు చేయనప్పటికీ రసాయన ఎరువుల వాడకం చాలా తక్కువని, అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటుందన్నారు 120–130 రోజుల లో కోతకు వస్తుంని, బియ్యం కిలో రూ.150 ధర పలుకుతోందని,ఎగుమతి వ్యాపారంలో మంచి లాభాలను ఘటించవచ్చని చెప్పారు. నవార బియ్యం లో ఫైబర్,మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఈజీగా జీర్ణమవుతుంది. అన్ని వయసుల వారు వీటితో తయారుచేసిన ఆహారపదార్థాలను తినవచ్చు. ఆయుర్వేదం ప్రకారం రుమటాయిడ్ ఆర్థరైటిస్, డయాబెటిస్, ఒలిగోస్పెర్మియా, హేమోరాయిడ్స్, క్షయ, నిర్మూలనా లక్షణాలు నవార బియ్యం కలిగి ఉన్నాయి. నిజానికి నవార బియ్యం పూర్వనామం నివారణ్ సర్వరోగ నివారిణి అందుకే ఆ పేరు వచ్చిందని వెంకన్న పటేల్ చెప్పారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన సర్వాపురం 5వ వార్డులో నిన్న శుక్రవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కటింగ్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, 5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఫకీర్ బాబా



డిసెంబర్ 21 (తెలంగాణా పత్రిక) జగిత్యాల పట్టణం:తాయెత్తు కడుతాను అని ఒక మహిళ ఇంట్లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించిన ఫకీర్ బాబా. ఈ ఘటన జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఫకీర్ మహిళా ఇంట్లోకి ప్రవేశించి మంచినీళ్ళు అడిగి నీకు ఎవరో మంత్రాలు చేశారు అని నేను బాగు చేస్తాను అని నమ్మబలికి ఇంటి లోపలికి ప్రవేశించాడు. తర్వాత మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. మహిళ కేకలు వేయడంతో ఇరుగు పొరుగువారు గమనించి బాబాను పోలీసులకి అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు ఫకీర్ బాబా కు సంబందించిన బ్యాగ్ లో తాయెత్తులతో పాటు కొన్ని పౌడర్ ప్యాకెట్ లు కూడా లభించినట్లు సమాచారం.

# కలెక్టర్ చేతుల మీదుగా సీ.ఎం కప్ అందుకున్న సుధా విద్యార్థులు

### -విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రిన్సిపాల్



పాలకుర్తి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్లో పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా విద్యార్థులు అన్ని పోటీలలో పాల్గొని సీఎం కప్ ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటు ఆటలకు కూడా సరైన ప్రాముఖ్యతను ఇస్తున్నామని,ఆటలు విద్యార్థులలో మానసిక చైతన్యానికి దోహదపడతా యని అన్నారు. సీఎం కప్ టోర్నమెంటులో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. సీఎం కప్ గెలుపొందడం పట్ల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఇటి శరత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు

# అమ్మిన భూమిని అమ్మలేదని చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దుంద్రపల్లి గ్రామానికి చెందిన గుర్రం స్వామి, తండ్రి పేరు పోచయ్య,ఎస్సీ మాల అను అతడు 1997 సంవత్సరంలో తన తల్లి గుర్రం నరసమ్మ పేరు మీద ఉన్న భూమి మరియు తన పేరు మీద ఉన్న భూమిని ఇదే దుంద్రపల్లి గ్రామానికి చెందిన గుంటి కొమరమ్మ భర్త పేరు పోచమల్లు, కులం కురుమ అను ఆమెకు మరియు ఆమె భర్త గుంటి పోచమల్లు కు భూమిని అమ్మినారు, అప్పటి భూమి ధర ప్రకారం సదరు వ్యక్తులు డబ్బులు చెల్లించినారు కొన్ని రోజుల తర్వాత గుర్రం స్వామి, అను అతడు తన అమ్మిన భూమి అమ్మ లేదంటూ సదరు గుంటి కొమరమ్మ, గుంటి పోచమల్లు,ను గత కొన్ని రోజుల నుండి ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తూ డబ్బులు ఇస్తేనే మిమ్మల్ని భూమి దున్ను కొనిస్తానని వారిని బెదిరిస్తూ వారిని భూమి దున్ను కొనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ రెవెన్యూ అధికారులకు తప్పుడు దరఖాస్తులు చేస్తూ వారి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించి దౌర్జన్యం చేస్తున్నాడని తెలిసినది ఇట్టి విషయాన్ని పరిశీలించి గుర్రం స్వామి, గ్రామం దుంద్రపల్లి అనే వ్యక్తి పై కేసు నమోదు చేయమని ఆదేశాలు ఇవ్వగా సదరు గుర్రం స్వామి, పై ఎస్ఐ కేసు నమోదు చేయనైనది.

# దైవభక్తిలో దేశభక్తిని చాటుకున్న మహా పడిపూజ. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 21 ఇందూర్ నగరంలోని వినాయక్ నగర్ రిలయన్స్ మాల్ ఎదురుగా కిసాన్ హైట్స్ లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అయ్యప్ప బిక్ష. అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.. ఎమ్మెల్యే కుమారుడు ధన్పాల్ వినయ్ కుమార్ స్వామి చేతుల మీదుగా బ్రహ్మశ్రీ బాల్యపల్లి సుబ్బారావు గురుస్వామి అంగరంగ వైభవంగా మహా పడిపూజ, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనపాల్ మాట్లాడుతూ హిందూ ధర్మం లో భాగంగా వ్యక్తి యొక్క నడవడిక మానవ జీవన విధానం భక్తి మార్గంలో నడవడానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందని అన్నారు... ప్రతి మనిషి తన జీవితంలో అయ్యప్ప దీక్ష తీసుకోవడంతో మానవజన్మ పరిపూర్ణం అవుతుందని అన్నారు, తమ కుటుంబం నుండి గత 20 ఏళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అది తాము చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు దీక్ష తీసుకున్న నాటి నుండి కఠినమైన నియమా నిష్ఠలతో దైవ ఆరాధనలో ఎలాగైతే ఉంటారో దీక్షను అందరం కూడా హిందూ ధర్మం రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు భక్తిలో కూడా దేశభక్తిని చాటే చెప్పే విధంగా మనకంటూ త్రివర్ణ పథకం రంగులతో అభిషేకం నిర్వహించడం అందరు భక్తులను ఆకట్టుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ అఖిలభారత ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థల సమాఖ్య



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ (అఖిలభారత ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థల సమాఖ్య) జాతీయ మహాసభలు ఈనెల 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు కలకత్తాలో జరగనున్నాయని జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు సిలువేరి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్యారం లక్ష్మీనారాయణ, పత్రిక ప్రకటనలు వెల్లడించారు. భారతదేశంలోని జ్ఞాన విజ్ఞానవేదికలాంటి 36ప్రజాసైన్స్ఉద్యమసంస్థలప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారని వారు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కుమార్, ప్యారమ్ లక్ష్మీనారాయణ, పాండురంగం, ప్రతినిధులు పాల్గొననున్నారని వారు తెలిపారు ఇట్లు ప్యారం లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి జనవిజ్ఞానదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మిర్యాల సందీప్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రెడ్డి సంఘం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మిర్యాల సందీప్ రెడ్డి,కి సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చిన సందర్భంగా సందీప్ రెడ్డి, ని వారి తల్లిదండ్రులను రెడ్డిసంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మిరియాల సాకేత్ రెడ్డి, క్యాషియర్ గోదాల మనోహర్ రెడ్డి,ఆధ్వర్యంలో రెడ్డి సంఘం లో ఘనంగా సన్మానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో పి,ఎ,సిఎస్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, ఆముదాల రాజిరెడ్డి, గోగురి తిరుపతిరెడ్డి, వంచ కనకా రెడ్డి, ఆముదాల రాఘవరెడ్డి, వంచ వీరారెడ్డి,గోగురి దామోదర్ రెడ్డి, సారబుడ్ల కాంతారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, గుడి వెంకట కృష్ణారెడ్డి, మిరియాల ప్రదీప్ రెడ్డి,గుడి మనోజ్ రెడ్డి, మిరియాల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగినది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలి..

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి

### - రాజూరాలో బూత్ స్థాయి అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక

### - రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై దిశా నిర్దేశం



నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి అన్నారు. పార్టీ సూచనల మేరకు లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో ప్రాథమిక సభ్యత్వం పూర్తి చేసుకున్న మూడు పోలింగ్ బూతుల్లో శనివారం ఆయన ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోలింగ్ బూత్ నంబర్188- అధ్యక్షుడిగా గుండోల్ల నవీన్,కార్యదర్శిగా గోనె హరీష్, పోలింగ్ బూత్ నంబర్ 189-అధ్యక్షుడిగా జడల రమేష్,కార్యదర్శిగా తోకల నవీన్ ను మరియు బూత్ నంబర్190- అధ్యక్షుడిగా ఐటి సాయన్న కార్యదర్శిగా కమ్మరాశి దేవన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించారు. ఎన్నుకోబడిన బూతు అధ్యక్ష, కార్యదర్శులు రాబోయే మూడు సంవత్సరాల వరకు గ్రామంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తూ నరేంద్ర మోడీ మార్గదర్శకంలో గ్రామంలో ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను మరియు ఎమ్మెల్యే రామారావు పటేల్ యొక్క అభివృద్ధి,సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి పార్టీని పటిష్టం చేయాలని ఆయన సూచించారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత నియమాలకు కట్టుబడి ఉండి నియమింపబడిన అధ్యక్ష, కార్యదర్శులు పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ తెలియజేయడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధ్యక్షులు,కార్యదర్శులు,బూత్ కమిటీ సభ్యులు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా పనిచేయాలని మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు కోరడం జరిగింది. క్రియాశీల సభ్యత్వాలు మండలం యొక్క రిపోర్టును సంస్థాగత ఎన్నికల అర్హతను జిల్లా కార్యదర్శి క్రియాశీల సభ్యత్వ ఇంచార్జి నల్ల రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థాగత మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి వడ్నాల మురళి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరస్వతి,రాజుర మాజీ ఎంపీటీసీ పోతన్న, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్, కుంట రాజు మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో పేద ప్రజలకు దుప్పట్లను పంపిణీ





పాలకుర్తి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో ఈరోజు లయాన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సహకారంతో ఎర్రబెల్లి రాఘవరావు ఆధ్వర్యంలో సుమారు 55 దుప్పట్లను పేద ప్రజలకు, మరియు పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు 20 ఆల్ ఇన్ వన్ గైడ్లను అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, కార్యదర్శి చిదిరాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్, చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, జెడ్ .సి బజ్జూరి వేణుగోపాల్,పి.జెడ్.సి నంగునూరు రవీందర్, లయన్స్ మెంబర్ కృపాకర్, మరియు స్కూల్స్ ప్రిన్సిపాల్ దేవేందర్ తదితరులు అందజేశారు

# టు.కే రన్ లో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక):హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కె. రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించి యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని,అవి ా సమాజానికికూడాపెనుముప్పుగామారతాయని,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని,డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని,పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని,ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని,డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం సమాజంలోని ని బాధ్యతఅనిచెప్పారు. ఈకార్యక్రమంలోవిద్యార్థులు,యువకులు,నిరాహకులు,ప్రముఖులు, తదితరులు,పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ ఉత్సవాలు



నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ పాకాల రోడ్ పాఠశాలలోశ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష, గణిత క్విజ్, గణిత ముగ్గుల పోటీ, గణితమేల, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. వీరిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది, గణితమేళాను ప్రధానోపాధ్యాయురాలు ఏం శాంతా కుమారి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి మాలధార చేసి ప్రారంభించడం జరిగింది.ఈ యొక్క గణితమేళాలో మొత్తము 58 మంది విద్యార్థిని విద్యార్థులలో వారి యొక్క ప్రతిభను కనబడుచుకోవడానికి మోడల్స్ వర్కింగ్ మోడల్స్ తీసుకురావడం జరిగింది వీటన్ని వీటిని తిలకించి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు గణితమేళాను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు చేసినటువంటి కార్యక్రమాలు ఎన్నో సృజనాత్మకతను మరియు కొత్త విషయాలను అదేవిధంగా ఆలోచన శక్తిని పెంపొందించేదిలా ఉన్నది ఉంది అని ఎంతోమంది శ్రీనివాస రామానుజం లో మా పాఠశాలలో ఉన్నారని పిల్లలను ప్రశంసించడం జరిగింది. తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వజ్రం, నందగోపాల్, కుమారస్వామి, మురళి, వీరేందర్ ,సుజాత,రవి సృజన, శ్యాంప్రసాద్ ,గణపతి మౌనిక, శోభన్ బాబు, వీరేందర్ ,రాములు, వేణుగోపాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం..!



సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది.పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందుకు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ..చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

# 38వ మహా అన్నదాన ప్రసాద వితరణ





ానర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణము యందు శనివారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు ఫ్రాన్స్ పూజ నిర్వహణలో 38వ మహా అన్న ప్రసాదం వితరణ దాతలుపెద్ది కళ్యాణి వంశీధర్ దంపతుల కూతురు వరహి, శీలం నాగలక్ష్మి రమా కిషోర్ రెడ్డి దంపతుల కూతురు శ్రేష్ట జన్మదిన స్వాతి సుఖేష్ కుమార్ పాకాల భవాని చక్రపాణి రక్షపేట వరంగల్ మదనపల్లి అనితాదేవి ఉపేందర్ దంపతుల కుమారుడు శ్రావణ్ కుమార్ రమ్య దంపతుల కూతురు రితన్య మొదటి జన్మదిన వేడుక సాద్విక ఐదవ జన్మదినం పెద్ది మాధవి శ్రీధర్ వరంగల్ వాస్తవ్యులు గుణిశెట్టి శ్రావణి శ్రీధర్ లు పాల్గొనగా నూతన వస్త్రాలు స్వీకరించి దాతల నామ గోత్రాలతో పూజలు అభిషేకలు నిర్వహించగా నైవేద్యం శిరస్సుపై ధరించి పదిని తాంబడి జ్యోతులు వెలిగిస్తూ మాలదర స్వాములకు భక్తులకి మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది 22 డిసెంబర్ ఆదివారం ఉదయం 9:30 కి ఆలయంలో దివ్య పడిపూజ పుష్పాభిషేక మహోత్సవంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి పరివార సైన్యం పాల్గొనగా స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహిస్తూ మహా అన్నదానం నిర్వహించగా మాలదరస్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ కార్తీక్ నాతో పాటు ఆలయ కమిటీ బృందం గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము శ్రీధర్ మర్రి రాజు సాయి పటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# భారత ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణలుచెప్పాలి:సిపిఎం



పాలకుర్తి,డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక):జమిలి ఎన్నికల పేరుతో మరోసారి కుట్రలు లేపి భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారులిశనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారులి. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్య ప్రదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని.అంబానీ అదానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగల్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వృధా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కేంద్ర హోం శాఖ మంత్రి అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది అన్నగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, భూమా వెంకన్న, వేల్పుల కొమురయ్య, శివరాత్రి సోమయ్య, సిఐటియు నాయకులు ఎల్లయ్య, గడ్డం పరశురాములు, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న 22వ డివిజన్ కౌన్సిలర్

## -వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా పరిష్కరించడానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన 22వ డివిజన్ కౌన్సిలర్, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్. ఏ ఈ విజయభాస్కర్. లైన్మెన్ రాజు. పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయి పటేల్. ఎన్ ఎస్ యు ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



పాలకుర్తి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేరీ క్రిస్మస్ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేసింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆ యేసు క్రీస్తు ఆశీస్సులు మన అందరిపై వుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాలలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు, 6 మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ గా పబ్బ శేఖర్ నియామకం.



పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21.నిజామాబాద్ జిల్లాపోతంగల్ మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులోని మున్నూరు కాపు సంఘం బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి గా పబ్బ శేఖర్ నియమిస్తూ లిమున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి దొంగ్లీ శ్రీనివాస్ ఉమేష్ అంకుష్ రాజు కిరణ్ పాల్గొన్నారు, పబ్బ శేఖర్ మాట్లాడుతూ..... బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ గా నియమించడానికి సహకరించిన యువత రాష్ట్ర కార్యదర్శి దొంగ్లీ శ్రీనివాస్ ,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ కుమార్, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర వైస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కేలిక పవన్ పటేల్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పబ్బ శేఖర్ పేర్కొన్నారు.

# డీఎం అండ్ హెచ్ఓగా రజిత

## -బాధ్యతల స్వీకరణ



సిరిసిల్ల, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ ఏ సీ గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజితఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి.

## -దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.
## -మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి అహంకారపూరితంగా మాట్లాడటానికి అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు. అమిత్ షా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా పార్లమెంట్లో కూర్చున్నారని మంత్రి పదవి అనుభవిస్తున్నారని అది మర్చిపోయి ఇలా మాట్లాడడం సిగ్గుచేటు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అతని పేరు స్మరించుకుంటారు దానికి బదులు ఏదో ఒక హిందూ దేవుని స్మరించుకుంటే నీకు ఏడు జన్మల స్వర్గం దక్కుతుంది అనటం సిగ్గుచేటని అలాగే మాటిమాటికి వీళ్ళకి అంబేద్కర్ పేరు ఎత్తడం ఫ్యాషన్ అయిపోయిందని ఎగతాళిగామాట్లాడటంప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. బిజెపి మనువాద మతోన్మాద సిద్ధాంతానికి ఈ వాక్యాలు నిలువెత్తు నిదర్శనం అని ప్రజల భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మళ్ళీ మాట్లాడితే పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తారని ఈ సందర్భంగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరి అంబేద్కర్ వాదులు బొడ్డు రాజలింగం, పెగ్గర్లమహేందర్, అల్వాల అంజయ్య, పోచమల్లు, కొండయ్య, అంజి పాల్గొన్నారు.

# మృతి చెందిన చేనేత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రణవ్



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 21)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చెనుమల్ల మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఒడితల ప్రణవ్ బాబు ఐదు వేల రూపాయలు, మరియు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ స్వర్గం రవి ఐదు వేల రూపాయలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం జాన్సీ రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ మాజీ సర్పంచి మాట్ల రవి విష్ణు దాసు వంశీధర్ రావు పోడేటి బిక్షపతి ఆన్ కార్ అశోక్ జి మెందు రమేష్ ఆడేపు శ్రీకాంత్ గూడెపు మొగిలయ్య చందాసాని లక్ష్మీనారాయణ ఆకునూరి సాంబయ్య మౌటం చిరంజీవి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 21)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చెనుమల్ల మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఒడితల ప్రణవ్ బాబు ఐదు వేల రూపాయలు, మరియు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ స్వర్గం రవి ఐదు వేల రూపాయలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం జాన్సీ రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ మాజీ సర్పంచి మాట్ల రవి విష్ణు దాసు వంశీధర్ రావు పోడేటి బిక్షపతి ఆన్ కార్ అశోక్ జి మెందు రమేష్ ఆడేపు శ్రీకాంత్ గూడెపు మొగిలయ్య చందాసాని లక్ష్మీనారాయణ ఆకునూరి సాంబయ్య మౌటం చిరంజీవి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా బూత్ స్థాయిలో ఎన్నికలు...



పాలకుర్తి డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోవిస్నూర్గ్రామంలోబూతునెంబర్58,59పోలాసవెం కటేష్,నార్లపురం నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో మండల రిటర్నింగ్ అధికారి,జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు దుంపల సంపత్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ రావు(రాము),మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్,మండల సీనియర్ నాయకులు బాలగని మహేష్ గౌడ్,బీజేవైఎం మండల నాయకులు రాజు,తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట – డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలోని వాణికేతన్ హై స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణితదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు 1729 ఆకృతిలో, గణిత చిహ్నాల ఆకృతిలో ఉండడం ఆకట్టుకుంది, అనంతరం విద్యార్థులకు గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గణితం విడదీయరాని బంధం ఏర్పరచుకుందన్నారని, విద్యార్థులు గణితంలోని మెలకువలను నేర్చుకోవడం ద్వారా సులభంగా గణితం అవగతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూంకుంట శ్రీనిధి,



గణిత ఉపాధ్యాయులు రాజు, రమేష్, రాజు, సుమంగళి, ఉష, స్వాతి, షమీమా, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ధ్యాన దినోత్సవ సందర్బంగా కిట్స్ వాకర్స్ చేస్తున్న ధ్యానం

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 21(తెలంగాణ పత్రికహన్మకొండ జిల్లా హసన్ పర్తి కిట్స్ వాకర్స్ సభ్యులు ఇంటర్నేషనల్ ధ్యాన దినోత్సవం సందర్భంగా కిట్స్ కాలేజి గ్రౌండ్ లో ద్యానం చేశారు. వీరిలో అధ్యక్షులు పుల్ల దుర్గా రామ్, గౌరవ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, కోశాధికారి గూడూరు లక్ష్మి నారాయణ, కాలే యుదగిరి, బోడ యుగంధర్, గుండమీది విజయ్ మోహన్, వల్లాల శ్రీకాంత్, వేల్పుల తిరుపతి, ఉపాధ్యాయులు గణేష్, గంగినేని రవి కుమార్, మసున కుమార స్వామి, గుండమీది భాస్కర్, జైవీర్ రావు, నాగారాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాత దాంరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

మల్లాపూర్: డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి గ్రామంలో గల ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో వివిధ రకాల వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ దే కార్యక్రమాల వల్ల విద్యార్థులలో సహకార భావం, సృజనాత్మకత పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, అరుణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సి యం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మఠంపల్లి, డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన జి వెంకటేశ్వర్లు తండ్రి రామచంద్రయ్య కు శనివారం 18,500 రూపాయల చెక్కును హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు అందజేయడం జరిగినది.



# గంభీరావుపేట పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం..

150 ఆహార పదార్థాలను ప్రదర్శించిన విద్యార్థులు..గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ గాంధీ వద్ద గల పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో భాగంగా శనివారం రోజున ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సుమారు 150 రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు తీసుకువచ్చి ప్రదర్శించారు తల్లిదండ్రులు విద్యార్థులను ఇంట్లో తయారు చేసే పదార్థాలను వండి పెట్టాలని ఆయా కాలాల్లో స్థానికంగా దొరికే పండ్లు కూరగాయలు విద్యార్థులకు ఇవ్వాలన్నారు విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బి చంద్రకళ ఉపాధ్యాయులు ఎస్ రామచంద్రం జి దేవరాజుఎస్ అంబేద్కర్ ఏ



# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 21: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి మండలంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.పిల్లలచే చార్ట్ ల పై పలు ఫార్ములాలను వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ.. గణితం పై భయం పోయి ఆసక్తి పెరగడానికి చార్టుల ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయినిలు శిరీష సైనజ్, అప్సర,నవ్య పాల్గొన్నారు.



# మఠంపల్లి వైస్ జగన్ జన్మదిన వేడుకలు

మఠంపల్లి, డిసెంబర్ 21,(తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రమైన మఠంపల్లి లోని దివంగత వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ యువజన సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆధురి కిషోర్ రెడ్డి,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ దైదా రాయేల్తోపాటు పలువురు పాల్గొన్నారు.



# మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వైరస యాదవుల చేతగానితనమే అభివృద్ధి శూన్యం,బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ నేతలు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ల అసమర్ధత,అవాకులు చవాకులపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కెసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఫైరింగ్కామెంట్స్.ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం వేగవంతం మరియు పరిహారం కొరకు రిలే నిరాహారదీక్షలను విరమింపజేసి,ఇళ్లను ఇష్టానుసారంగా కూల్చి వేస్తున్న ఘటనపై ఆయన ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ– మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు సుధీర్ రెడ్డి 5 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఎటువంటి చొరవ తీసుకోకుండా నేడు బిజెపి పార్టీపై మాట్లాడడం ఆయన హాస్యాస్పదం...– కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పించడం కోసం కమిషన్ల కక్రుతి పడి పనులను ఇంకా జాప్యం చేస్తున్న నేతలు...– 2013 లోనే ప్రభుత్వాలు చేసే భూసేకరణలో మార్కెట్ ధరలకు మూడు రెట్ల పరిహారం చెల్లించే చట్టాన్ని చేసామని ఒకవైపు జబ్బలు చరచుకొనే కాంగ్రెస్ పార్టీ నేడు నష్టపరిహారం విషయంలో ఎటువంటి న్యాయం చేయలేక పోతుంది...– మార్కెట్ ధరలు గజానికి 45 వేల వరకు




ఉంటే అంతకన్నా తక్కువగా 35,000 వారు పరిహారంగా కోరుతున్నారు..– కాంగ్రెస్ పార్టీకి అనుకోకుండా లభించిన అధికారాన్ని చూసి వార్డు మెంబర్లుగా కూడా గెలవని నేతలు విర్రవీగుతున్నారు...– అధికారమే పరమావధిగా కుమ్మకు రాజకీయాలు చేసే నాయకులే కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు..–ప్రజాసమస్యలపై నిటారుగా నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి.– తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ బిజెపి పార్టీపై అవాకులు చవాకులు వెళ్లడం మంచిది కాదు అని హెచ్చరించారు.

# మండలంలోని లింగన్నపేట కొత్తపల్లి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ బిమ్లా నాయక్..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 శనివారం రోజున జిల్లా అధనపు కలెక్టర్ ఎన్. భీమ్లా నాయక్ యాసంగి (రబీ ) 2022–23 సీజన్ కి చెందిన వేలం వేసిన ధాన్యం ను గంభీరావుపేట మండలంలో గల శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్ లింగన్నపేట లక్ష్మి నారాయణ ఇండస్ట్రీస్ లింగన్నపేట మరియు వాయుపుత్ర రైస్ మిల్ కొత్తపల్లి మిల్లులను తనిఖీ చేశారు ఈ విషయంపై అదనపు కలెక్టర్ భీమ్లా నాయక్ మిల్లర్లకు వారి వద్ద ఉన్న యాసంగి ధాన్యం గుత్తేదారులకు ఈ నెల31వ తేదీ లోగా అందచేయాలని లేని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోన బడతాయని అని ఆదేశాలు జారీ చేశారు వీరి వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. వసంత లక్ష్మి డిప్యూటీ తహసిల్దర్ (సివిల్ సప్లయ్) శ్రీ నవీన్ కుమార్ మండల తహాసిల్దర్ భూపతి ఉన్నారు.



# రెంజల్ మండల కేంద్రానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక..

**-బోధన్ నియోజకవర్గం ప్రతినిధి**

డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )బోధన్ నియోజకవర్గం లోని రెంజల్ మండల కేంద్రం లోని నూతంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రని ప్రారంభించడానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పాల్గొంటారని రెంజల్ మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్ తెలిపారు.



# ఒత్తిడి మానసిక రుగ్మతలతో బాధపడుతున్నామనే దానికి చక్కటి పరిష్కారం యోగ మరియు ధ్యానము

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతా రామ్ కర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరైనారు. హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి డిసెంబర్ 21 – 2024 ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా గుర్తించడం మన దేశానికి గర్వ కారణమని, సమకాలీన జీవనశైలిని మెరుగు పరచడానికి ధ్యానం ద్వారానే సాధ్యమని ఇది మన దేశంలో పురాతనమైన విధానమని భావోద్వేగా సమతుల్యతను సాధించి న్యూరో ప్లాస్టిసిటీని ప్రభావితం చేసే విధంగా ఉంటుందని, నేటి వేగవంతమైన జీవితంలో తరచుగా ఒత్తిడి మానసిక రుగ్మతలతో బాధపడుతున్నామని దానికి చక్కటి పరిష్కారం యోగ మరియు ధ్యానము అని విద్యార్థులు అందరూ కూడా ప్రతిరోజు ధ్యానం చేయాలని తద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడి చదువుపై శ్రద్ధ పెంపొందుతుందని తెలిపినారు . ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తికి ఈ ధ్యానం అంతర్గత శాంతిని ప్రోత్సహించి బాహ్య పరిస్థితులపై ఆధార పడకుండా లోపల నుండి వచ్చే ఆనందం మరియు పరి పూర్ణతకు దారి తీస్తుందని ఆధ్యాత్మిక జీవన విధానానికి ఎదుగుదలకు తోడ్పడి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని రోగ నిరోధక వ్యవస్థ యొక్క పని తీరును మెరుగు పరిచి హృదయ ఆరోగ్యం పై సానుకూల ప్రభావాన్ని చూపి రక్తపోటు షుగర్ వ్యాధులను నియంత్రిస్తుందని తెలిపినారు విద్యార్థులుగా మీరు ఇప్పటి నుండే మన భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన యోగా మరియు ధ్యానాన్ని అలవాటు చేసుకుని ఉన్నత చదువులు చదివి భావి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని ఉద్బోధించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ మొదటిసారిగా ఐక్య రాజ్యసమితి మన భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన ధ్యానమును ప్రపంచ ధ్యాన దినోత్సవం గా నిర్వహించడం మనకు లభించిన గొప్ప గుర్తింపుని ఈ సంవత్సరము అంశము అంతర్గత శాంతి ప్రపంచ సామరస్యం అనే దానిపై సంపూర్ణత శాంతి మరియు ఆరోగ్యాన్ని పెంపొందించడం పై దృష్టి సారించడం ద్వారా ప్రపంచ వ్యక్తులను ఒత్తిడిని తట్టుకోవడానికి మానసిక స్పష్టతను పెంపొందించడానికి మరియు కమ్యూనిటీల మధ్య అనుబంధాన్ని సృష్టించడానికి సావధానంగా ధ్యానాన్ని అభ్యాసం చేయాలని ఈ ధ్యానం ద్వారా ఒత్తిడి తగ్గింపు శాంతి మరియు శ్రేయస్సు ఆధ్యాత్మిక ఎదుగుదల నిద్రను మెరుగు పరచడం రోగ నిరోధక వ్యవస్థను పెంచడం గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు వేల సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక రూపంలో



ధ్యానం చేయబడుతున్నదని మనదేశంలో ఋషులు, మహర్షులు పూర్వకాలం నుండి ధ్యానం చేస్తున్నారని ఇది మానవుల యొక్క అంతర్గత శక్తిని మానసిక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని తెలిపినారు. ఈ ధ్యానం భావోద్వేగ అవగాహన దయా, కరుణ, సానుభూతితో కూడిన ఆనందం మరియు మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని వసుదైక కుటుంబ భావనను పెంపొందిస్తుందని తెలిపినారు. ఇటువంటి ధ్యానమును మన పాఠశాలలో ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులుగా మీరు ప్రతిరోజు



ధ్యానమును చేసి మానసిక దృఢత్వాన్ని సాధించి భావిభారత పౌరులుగా చక్కటి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తోడ్పాటు అందించాలని ఉద్బోధించారు. అనంతరము ఉపాధ్యాయులు విద్యార్థులు ధ్యానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఈ వెంకట్ అచ్యుత్ రెడ్డి పి వెంకటేశ్వర్లు ఈ ప్రవీణ్ వై అరుణ సిహెచ్ సంధ్య సిహెచ్ సుచిత్ర టి గీత ప్రవళిక రాధా కుమారి సబిహా సరిత దేవిక లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన కత్తి కార్తీక



దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్21(తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు చేపూరి శేఖర్ గౌడ్ తండ్రి బాలాగౌడ్ అనారోగ్యంతో ఇటివలె మరణించిన విషయం తెలుసుకొని శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ దశదిన కర్మకు హాజరై నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు.సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, కొత్త దేవిరెడ్డి, బీ ఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంన్చార్జి పాపాన్ని సురేష్ గౌడ్, రాయపోల్ మండల యువ నాయకులు ప్రసాద్ గౌడ్, మంతూర్ గ్రామ అధ్యక్షులు సంతు, రవి గౌడ్, సత్యం, వెన్నల రవి, ప్రభాకర్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాంను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల ఈవిఎం గోదాంను శనివారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాం చుట్టూ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. ప్రతి 3నెలలకు ఒకసారి రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి లోపల అన్నింటిని చెక్ చేసి మళ్ళీ సీల్ వెయ్యాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఏఓ అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



పెబ్బేరు డిసెంబర్21 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో శనివారం రోజు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా,ఎస్వీఎస్ హాస్పిటల్ సహకారంతో, మెగా రక్త శిబిరం, మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని తోమాలపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ తోక నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, యువకులు,విజయవంతంగా చేయడానికి కృషి చేశారని నిర్వాహకుడు బోయ ఆనంద్ తెలియజేశారు.ఎస్వీఎస్ ఆసుపత్రి వైద్యులకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు నరేందర్ రెడ్డి భార్య హారిక వైద్యులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో తోమాలపల్లి గ్రామానికి చెందిన 26 మంది యువకులు రక్తదానం చేశారు.మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మరియు గ్రామ యువకులు ధర్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి ,మధు, మొగులన్న,గుడిసె వసంత్, రంగన్న, ప్రకాష్ ,భరత్, రాముల యాదవ్, కృపాకర్ రెడ్డి ,బీచుపల్లి,మహేష్, కేశవర్ధన్ రెడ్డి,లాలు,సురేష్,దులేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేత

కొండపాక, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):మండలంలోని లకుడారం గ్రామంలో క్రీడాసక్తి కలిగిన యువకులకు వాలీబాల్ లో మెరుగైన ప్రదర్శన చేయడానికి క్రీడా సామాగ్రిని స్థానిక కాంగ్రెస్ నాయకుడు, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య శనివారం అందజేశారు. వాలీబాల్, నెట్ తదితర సామాగ్రిని యువకులకు ఇచ్చారు. సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మరింత మెరుగైన శిక్షణ పొందాలని కోరారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన యువకులను అభినందించారు. భవిష్యత్తులో గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కందూరి ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు.



# కాసులిస్తే.. ఇంటి నెంబర్లు!



భూపాలపల్లి : భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలో ఇంటి నెంబర్ల కేటాయింపులో అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి నిర్మాణ అనుమతి ఉంటేనే ఇంటి నెంబర్ కేటాయిస్తారు. కానీ, ఇక్కడ ఇల్లు లేకున్నా కేటాయించడం పరిపాటిగా మారింది.. ఆరేడేళ్లుగా ఈ దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతోంది. మున్సిపాలిటీ రికార్డుల ప్రకారం మొత్తం 14,186 ఇళ్లు ఉన్నాయి. కొందరు ప్రభుత్వ భూములు, వివాదాస్పదమైన, కోర్టు కేసుల్లో ఉన్న భూముల్లో నిర్మించుకుంటున్న ఇళ్లకు కూడా దర్జాగా నెంబర్లు కేటాయిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసి, బదిలీపై వెళ్లిన ఓ అధికారి అసలు ఇల్లు లేకున్నా నెంబర్లు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది.. కొందరు దళారులు ఈ వ్యవహారంలో రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. కొందరు ప్రజాప్రతినిధుల ఒత్తిడి కారణంగా అధికారులు, సిబ్బంది మామూళ్లు పుచ్చుకుని నెంబర్లు కేటాయిస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి. భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు కేసుల్లో లేకుండా ఉన్న స్థలాల్లో ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయిస్తారు.. సదరు ఇంట్లో నివాసం ఉంటేనే విద్యుత్తు మీటరు, తాగునీటి నల్లా కనెక్షన్ పొందవచ్చు.. విస్తీర్ణం ఎంత..? ఖాళీ స్థలం ఎంత ఉంది.. కిటికీలు, దర్వాజలు ఎన్ని..? రేకులా షెడ్ ఉందా..? భవనమా.. అనేది తెలుసుకున్న తర్వాతే నెంబరు కేటాయించి, ఆస్తి పన్ను విధించాల్సి ఉంటుంది. పట్టణంలోని కృష్ణాకాలనీలో సింగరేణి కార్మిక కుటుంబాలకు గతంలో పంపిణీ చేసిన నివాస స్థలాలు 30 వరకు ఖాళీగానే ఉన్నాయి. కొద్ది నెలల క్రితం ఇలాంటి స్థలాలకు ఇంటి నెంబర్లు పొంది, వాటిని ఇతరులకు విక్రయించినట్లు తెలిసింది. మంజూరునగర్ ప్రాంతంలో ఓ రియల్టర్ కొనుగోలు చేసుకున్న భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేసి, విక్రయాలు చేపట్టారు. దాదాపు 12 ఎకరాలకు పైగానే ప్లాట్లుగా విభజించి అమ్మకాలు కొనసాగించగా, కొందరు ఉద్యోగులు, కార్మికులు ఆ నివాస స్థలాలను కొనుగోలు చేసుకున్నారు. అప్పటి ఆర్థిక పరిస్థితుల కారణంగా కొందరు రిజిస్ట్రేషన్లు చేసుకోలేదు. వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన రియల్టర్ ఆ భూములను తన పేరుమీదకు రెవెన్యూ రికార్డులో మార్చుకోలేకపోవడంతో గతంలో ఏ రైతు పేరుతో పట్టా ఉందో సదరు పట్టాదారుడు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి మరికొందరికి ఆ భూములు రిజిస్ట్రేషన్ చేశారు. ఇరువర్గాలు పోలీసుస్టేషన్, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఇదే ప్రాంతంలో అసలు ఇళ్లు లేకున్నా దాదాపు వందల సంఖ్యలో మున్సిపాలిటీ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించారు. బొగ్గు తవ్వకాల కోసం సింగరేణి యాజమాన్యం రిక్వేషన్ పెట్టుకున్న భూముల్లోనూ ఎలాంటి ఇంటి నిర్మాణాలకు అనుమతి ఉండదు. కానీ, ఇక్కడ సింగరేణి సంస్థ నుంచి నష్టపరిహారం పొందడానికి వందల సంఖ్యలో అయిదేళ్ల క్రితం కొత్త ఇళ్లు నిర్మించారు.

## స్వామి దర్శనానికి దారి తిప్పలు బురదమయంగా మారిన దారి



కమాన్‌పూర్: కోరిన కోర్కెలు తీర్చే దేవునిగా పేరు గాంచిన కమాన్‌పూర్ లోనిఆదివరాహస్వామిని రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి భక్తులు దర్శించుకుంటారు. అయితే స్వామివారి ఆలయానికి వెళ్లేరోడ్డు బురదమయంగా మారడంతో భక్తులకు దారి కష్టాలు తప్పడం లేదు. ఈ నెల 16 నుంచి మూడు రోజుల పాటు స్వామివారి జయం త్యుత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో రహదారి అధ్వానంగా మారడం సమస్యగా మారింది. ప్రధాన దారి నుంచి ఆలయానికి వెళ్లడానికి సీసీ రోడ్డు నిర్మించాలని నిర్ణయించి.. సింగరేణి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.43 లక్షలతో 2022 నవంబర్ 25న పనులు ప్రారంభిం చారు. పాత దారిని తొలగించి చదును చేసి మట్టి పోయించారు. అప్పటి నుంచి పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ విషయంపై ఆలయ ఈవో కాంతారెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు చదును చేయించడానికే నిధులు అయిపోయాయని సీసీ నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.

# ఖిల్లాకు ఇక పర్యాటక కళ!

భువనగిరి : భువనగిరి ఖిల్లా అభివృద్ధిపై ఏళ్ల తరబడి పెట్టుకున్న స్థానికుల, పర్యాటకుల ఆశలు త్వరలో సాకారం కానున్నాయి. స్వదేశీ దర్శన పథకానికి ఎంపికైన చారిత్రాత్మక భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులు పురోగతి సాధిస్తున్నా యి. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ఖిల్లా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీటికి సంబంధించి వారం, 10 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పట్టాలు ఎక్కనుంది. ఎల్అండ్‌టీ ఇంజనీరింగ్ సంస్థ డీపీఆర్‌ను పూర్తి చేయగా రాష్ట్రంలో పర్యాటక స్థలాల అభివృద్ధికి రాష్ట్ర టూరిజం శాఖా నూతనంగా ఏర్పాటుచేసిన టూరిజం ఎక్స్‌పీరియన్స్, డెవల్‌పమెంట్ ఏజెన్సీ(టీఈడీఎంఏ) పర్యవేక్షణలో టెండర్లను పిలవనున్నారు. నిర్మాణంతో పాటు మూడేళ్ల పాటు నిర్వహణ బాధ్యతల నిబంధనతో పిలుస్తున్న టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే యుద్ధప్రతిపాదికన పనులు మొదలుకానున్నాయి అయితే మొదటి దఫాలో రూ.56కోట్లతో, రెండో దఫాలో రూ.32కోట్లతో పనులు చేపడతారు. మొదటి దఫా పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే రెండో దఫా పనుల డీపీఆర్ రూపకల్పనను మరోమారు ఎల్అండ్‌టీకి అప్పగించనున్నారు. భువనగిరి ఖిల్లా అభివృద్ధికి ద్విముఖ విధానం పాటిస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ రోడ్డు వెంట ఉన్న ఖిల్లా ప్రధాన ద్వారం, మెట్ల మార్గాన్ని ఆధునికీకరి స్తూ, బైపాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటుచేసే రోప్‌వే బేస్‌క్యాంపు పరిసరాలను అభివృద్ధి చేయనున్నారు. అలాగే ఖిల్లా పైభాగంలో, దిగువలో షాపింగ్ మాల్స్, ఫుడ్ కోర్ట్, ఎంటర్‌టైన్మెంట్ జోన్స్ అభివృద్ధి చేయనున్నారు. ఈ మేరకు మొదటి దఫాలో రోప్‌వే, బేస్ క్యాంప్ సమీపంలో ఫుడ్ కోర్ట్స్, తదితర వసతులు కల్పిస్తారు. బేస్ క్యాంపు నుంచి ఖిల్లా వరకు వెళ్లే రోప్‌వే తీగల దిగువ భాగంలో రోడ్డును నిర్మిస్తారు. నల్లగొండ రోడ్డులోని ఖిల్లా ముఖద్వారం నుంచి అమ్మకుంట వర కు సుమారు 680 మీటర్ల పొడవున నాలుగు లేన్సగా 100ఫీట్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. దీంతో ఖిల్లా



వెంట నల్లగొండ రోడ్డు, బైపాస్ రోడ్డు మధ్య లింక్ రోడ్డు అందుబాటులోకి రానుంది. రోడ్డుకు ఇరువైపులా ఒక్కో లేనకు పార్కింగ్‌కు కేటాయిస్తారు. 100 ఫీట్ల రహదారి మధ్యలో ఇరువైపులా తెరచుకొనేలా స్టాల్స్ ను నిర్మిస్తారు. రహదారి ప్రారంభంలో ఖిల్లా చారిత్రక వైభవాన్ని చాటేలా ఆర్చి నిర్మించనున్నారు. ప్రస్తుత టికెట్ కౌంటర్‌ను ఆధునీకరించి వెనకాల వృథాగా ఉన్న భవనం స్థానంలో నూతన డిజైనతో మరో భవనం నిర్మిస్తారు. మొదటి మెట్టు నుంచి చివరి మెట్టు వరకు నూతన టెక్నాలజీతో అభివృద్ధి చేసి పర్యాటకుల భద్రతకు రేలింగ్ ఏర్పాటుచేస్తారు. ఖిల్లాపైన ఉన్న చారిత్రక కట్టడాల ఆనవాళ్లకు భంగం కలుగకుండా ఫుడ్ కోర్ట్స్, ఎంటర్‌టైనమెంట్ జోన్స్, మ్యూజియం, ఏర్పాటుచేయనున్నారు. చారిత్రక ప్రాం తాల్లో వివాహాలు, జన్మదిన తదితర శుభకార్యాలను జరుపుకునే ఒరవడి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో ఖిల్లాపైన భారీ నీటి కొలను వద్ద 50 సీట్ల కెపాసిటీ గల పార్టీ జోనను అభివృద్ధి చేస్తారు. పార్టీ జోనలో కృత్రిమ జలపాతం తదితర ఆకర్షణీయ ఏర్పాట్లు ఉండనున్నాయి. అంతేకాక రాత్రిపూట ఖిల్లా శోభను చాటేలా లైటింగ్, పర్యాటకుల భద్రత లక్ష్యంగా సీసీ కెమెరాలు, తాగునీరు, మూత్రశాలలు తదితర మౌళిక వసతులు కల్పించనున్నారు.

## నిధులొచ్చే వరకు నిరీక్షించాల్సిందే..



అనంతారం:అశ్వారావుపేట మండలంలో గత నెలలో భారీ వర్షానికి పలు గ్రామాల మధ్య ఉన్న రోడ్లకు దెబ్బతిన్నాయి. నారాయణపురం–ఆసుపాక రహదారిలో ఓ మలుపు వద్దనున్న కల్వర్టు ప్రాంతంలో పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. అనంతారం రెండు పడక గదుల ఇళ్ల సమీపంలో రోడ్డు వరద కారణంగా ఒక పక్క కోతకు గురైంది. ఆయాచోట్ల రాత్రివేళల్లో వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కనీసం హెచ్చరికలైనా ఏర్పాటే చేయించాలి.
ఈ పరిస్థితిపై ర.భ.శాఖ డీఈ శ్రీనివాస్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా దెబ్బతిన్న రహదారుల తాత్కాలిక మరమ్మతులకోసం రూ.3.10కోట్లకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. నిధులు కేటాయించిన వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు.

## 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



కూసుమంచి: కూసుమంచి మండలంలోని బోడియ తండాలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కూసుమంచి పోలీసులు పట్టుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి శంకర్, కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధావత్ అశోక్, మెట్ట శ్రీను, బోడ అనిల్ , బోడ లాలు బోడ శ్రీనులపై కేసు నమోదు చేశారు, బియ్యంతో పాటు అక్రమ రవాణాకు వినియోగిస్తున్న వ్యానును స్వాధీనపరుచుకున్నారు.

# కార్మికులకు వేతనాలు చెల్లించాలి



కాగజ్‌నగర్, : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు కనీసం వేతనాలు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ఇకనైనా చొరవ తీసుకొని వారి సమస్యకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కాగజ్‌నగర్‌లో 19 రోజులుగా కార్మికులు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కూడా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు, ప్రకటనల ఖర్చులు తగ్గించుకుంటే వేలాది మంది కార్మికుల సమస్య పరిష్కరించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కన్వీనర్ లెండుగూరే శ్యాంరావు, నాయకులు మనోహర్, ఓదెలు పాల్గొన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్యను కోరారు. కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమస్యలపై విచారణకు వచ్చిన ఆర్డీ షాహిద్ మసూద్‌ను ఆయన మున్సిపల్ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఆర్డీతో పాటు మున్సిపల్ కమిషనర్‌లు మాట్లాడుతూ మున్సిపాలిటీకి ప్రతి నెలా కేవలం రూ.10 లక్షల ఆదాయమే వస్తుందని, కార్మికులకు ప్రతి నెలా వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులు కలిపి రూ.41 లక్షలు అవసరముందన్నారు. మున్సిపాలిటీకి ఆదా యం లేనప్పుడు ఇంత మంది కార్మికులకు ఎందుకు నియమించారని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.

## జిల్లాలో మరో 10 కొత్త పంచాయతీలు!

కరీంనగర్ కలెక్టరేట్: కరీంనగర్ జిల్లాకు మరో పది నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 313 ఉన్నాయి. ప్రజలకు మెరుగైన వసతులు, పాలనా సౌలభ్యం చేరువ కావడానికి రాష్ట్ర సర్కార్ కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయనుంది. కిలోమీటరు వరకు విస్తరించి, జనాభా 500కు పైబడి ఉంటే ఆ పంచాయతీలోని విలీన గ్రామాలను విభజించి కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గతంలోనే సూచించింది.
ఆ నిబంధనల మేరకు జిల్లాలో పది చోట్ల అవకాశముందని ఇటీవల గెజిట్‌ను విడుదల చేసింది. జిల్లాలో ఇప్పటి వరకు 313 ఉండగా కొత్తగా పది ఏర్పాటుతో వాటి సంఖ్య 323 కానుంది. నాలుగు మండలాల్లో కొత్తవి ఏర్పాటు కానున్నాయి. హుజూరాబాద్‌లో 19 పంచాయతీలు ఉండగా 20కి, వి.సైదాపూర్ మండలంలో 26 ఉండగా, 29కి మానకొండూర్‌లో 27 ఉండగా 30కి, శంకరపట్నంలో 24 ఉండగా, 27కి చేరనున్నాయి. ప్రభుత్వ గెజిట్ ప్రకటన నేపథ్యంలో మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో అధికార ఉత్తర్వులు వెలువడనున్నట్లు జిల్లా అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇక వైద్యం చేయొద్దు

కౌటాల, : ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇక వైద్యం చేయడం ఆపేయాలని జిల్లా వైద్యాధికారి తుకారాం భట్ ఆదేశించారు. గుండాయిపేట గ్రామంలో డీపీవో భిక్షపతి గౌడ్, ఆర్డీవో సురేశ్‌బాబుతో కలిసి పర్యటించారు. ఆర్ఎంపీ, పీఎంపీల పనితీరుపై మండి పడ్డారు. స్థాయిని మరచి ఇష్టారీతిన ట్రీట్‌మెంట్ చేయడం, ఇంజెక్షన్‌లు, స్లైన్‌లు, పెయిన్‌కిల్లర్‌లు ఇవ్వడం మానుకోవాలన్నారు. ఇంతటి ట్రీట్‌మెంట్ చేయాలంటే చదువు, పరిజ్ఞానం ఉండాలని, అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గుండాయిపేట గ్రామంలో క్లినిక్‌లు, ట్రీట్‌మెంట్‌లు ఆపేయాలని, తిరిగి చెప్పే దాకా ట్రీట్‌మెంట్ చేయడానికి వీల్లేదని ఆదేశించారు. మెడికల్ షాప్‌లను తనిఖీ చేశారు. రూరల్‌లో ఉండాల్సిన వాటికన్న స్టెరాయిడ్, హెవీ పెయిన్ కిల్లర్లు ఉన్నట్లు గుర్తించారు. ఆర్ఎంపీలు అందిస్తున్న చికిత్సను పరిశీలించారు. జీడీ ఆర్ఎంపీ క్లినిక్‌లో నాలుగు నెలల క్రితం కాలం చెల్లిన సిరప్‌లను గుర్తించారు. ఆయుర్వేద, హోమియోపతి మందులను గుర్తించారు. వీటిని ఎవరిస్తారని అడిగితే.. అన్ని మందులు తానే ఇస్తానని ఆర్ఎంపీ చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రెండు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందిన జాడే పూజ, బోయర్ కాళీ దాస్ కుటుంబాలను పరామర్శించి, కుటుంబీకుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయం లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, జ్వరం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి రక్తపు నమూనాలను సేకరించారు.వైద్యాధికారులు, సిబ్బంది మెరుగైన వై ద్యం అందిస్తారని, ఆర్ఎంపీల వద్దకు పోయి ప్రా ణాల మీదకు తెచ్చుకోవద్దని గ్రామస్తులకు సూచించారు. పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని డీపీవో సూచించారు. వైద్య, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# సెల్లార్లలో నిబంధనలకు చెల్లు!

సత్తుపల్లి,: పట్టణాల్లో బహుళ అంతస్తులు, వాణిజ్య సముదాయాల్లో వాహనాల పార్కింగ్‌కు వినియోగించాల్సిన సెల్లార్లను కొందరు యజమానులు అద్దె వనరులుగా మార్చుకుంటున్నారు. నిబంధనలు తోసిరాజంటూ అక్రమార్జనకు తెగబడుతున్నారు. కొందరు సెల్లార్లలో ఇష్టానుసారంగా గదులు నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. అయినా పట్టణ ప్రణాళిక విభాగం చోద్యం చూస్తోంది. అధికారులు నోటీసులు జారీచేసి చేతులు దులిపేసుకుంటున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో పటిష్ఠ చర్యలను అమలు చేస్తున్నా.. ఇతర మున్సిపాలిటీల్లో మాత్రం కంటితుడుపు చర్యలతో చేతులెత్తేస్తున్నారు. ప్రధానంగా ఆసుపత్రులు, వ్యాపార వాణిజ్య సముదాయాలు, పలు అపార్టుమెంట్లను పరిశీలిస్తే సెల్లార్‌లలో గదులు ప్రత్యక్షమవుతున్నాయి. ఆసుపత్రుల్లో రోగుల బంధువుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు వేస్తూ, రోగులకు పడక గదులు నిర్మిస్తూ, ల్యాబ్‌లనూ నిర్వహిస్తూ దర్జాగా సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో దుకాణాలు, స్టోర్ రూంల కోసం నిర్మాణలు చేపడుతున్నారు. సెల్లార్లను చూపించి అనుమతులు తీసుకోవడం.. ఆ తర్వాత ఉల్లంఘనలకు పాల్పడడం మామూలైంది.